
శ్రీగిరిజా
కళ్యాణము

శ్రీ గిరిజా కళ్యాణము

[మంజరీ ద్విపద గీతములు]

కవికులగురువు

మహాకవి కాళిదాస కృతియైన

కుమార సంభవము

ననుసరించి

వ్రాయబడిన మంజరీ ద్విపద గీతములు

కూర్పు :

పి. దుర్గారావు, యం.ఓ.యల్.

అక్షయనామ సంవత్సరము
వసంతము - వైశాఖము.

1986 - మే.

ప్రథమ ముద్రణము - 500

మూల్యము : రు. 10-00

ముఖచిత్రం : పాతూరి కృష్ణారావు, (B.Sc.) నల్లగొండ.

ముద్రణము : "వెంకటరత్నా" విజయవాడ.

ప్రతులకు :—

పి. దుర్గారావు, యం.ఓ.యల్.
చెరుకుపల్లి పోస్టు,
కేతేపల్లి మండలము (వయా నక్రేకల్)
నల్లగొండ జిల్లా.

వినయ వాక్యము

కవికుల గురువైన కాళిదాస కవి
రచియించి నట్టి యీ రమణీయమైన!
నవరస భక్తి "కుమారసంభవ" మనెడి
కడు రమ్య కావ్యంబు కమనీయమైన!
మల్లినాథుని వ్యాఖ్య మహిమాన్వితంబు
నొప్పె మహోన్నతి నొసగగా నాకు!
పలుకుల భావాల బరగ గూర్చుచును
సప్త సర్గంబులు సరిగమల్ రీతి
పాటగా బాడితి బంగారు బాట!

అజ్ఞానుడను నేను నత్యంత జడుడ
మాటలు రానట్టి మ్రానట్టి వాడ!
సంస్కృతాంధ్రంబులు చక్కగా రాని
సంస్కార రహితుడ సాధు మార్గముల!
భువికీర్తి నొందెడి పూర్ణమైనట్టి
కాళిదాసుని మహా కల్పంబు నను!
స్పృశియింప దలచితి చిత్రంబు గాద!
వ్రాయగా దలచితి వన్నెలను జిందె!
అతి సాహసంబున కలిగిన నన్ను
క్షమియింపగా మిమ్ము సన్నుతి జేతు!
కవుల బండితులను కరములు మోడ్చి
అంజలి ఘటియింతు నలరు మల్లియల!
తప్పొప్పులున్నవి తగ బహుళముగ
మన్నింప వేడెద మహిమాన్వితులను

దోసముల్ జూచుచు దూషింపవలదు
పాండిత్యమును జూప బహునేర్పు కూర్పు!
జూపగా వ్రాసిన చోద్యంబు గాదు!
జిలిబిలి బల్కుల జిన్నారి నుడుల!
భక్తిభావముతోడ భవ్యాంబర వేశు!
ఆలోక కళ్యాణి యా శివరాణి!
ప్రేమ గాథను వ్రాయ ప్రీతి గొల్పగను!
వ్రాసితి నీ రీతి వన్నెలు జిందు!

ఆ పరంజ్యోతికి యంజలులతోడ
నతని గాథను నిదె! యర్పితంబనుచు!
నర్పించుచున్నాడ యాశలు లేక
మంగళంబులతోడు మాధవ యనుచు!

కవికుల గురువైన కాళిదాసకవి
స్మరియించుచున్నాడ సన్నుతి మీర!
నన్నయాది కవుల నవకవి వరుల
భక్తిం బూజింతు భావనజేసి!

ఏ మహనీయులు నీ కథ వ్రాసి
తరియించినారో యా ధన్యు లందరిని!
సదయుల మతితోడ సాష్టాంగములను!
నర్పింతు! బూజింతు! సంధాల పూల!

శ్రీ గిరిజా కళ్యాణము

ప్రథమాశ్వాసము

(పార్వతీదేవి జన్మవృత్తాంతము)

అన్నపూర్ణను నద్ది యఖిల సస్యముల
పలరు బంగరుభూమి యీ భారతమున!
ఉత్తరంబున యున్నతంబయిన
యుత్తమాపథముల కునికి పట్టయిన!
హిమ పర్వతంబన యిలను పేరొంది
యున్మహీధరముల కింద్రుడై వెలసె!
పూర్వ పశ్చిమముల పొంగు సంద్రముల
లోలుపుగా జొచ్చుక బొడిచిన రీతి!
మహిని గొల్చెడి యట్టి మానదండముగ
మహిమాన్వితుండుగా మన్నన వడసె!

కొండలు హిమవంతు గూర్మితో నపుడు
గోరూప ధరణికి గూర్చి వత్సముగ!
మేలు పర్వతములు మేపు గొల్లనిగ
మేలిమి రత్నాలు మేటి యోషధులు!
పృథువు చెప్పినరీతి పిదికించి రపుడు!
పొగడగా నశమె యీ పొలుపొందు గిరిని!

సకల సద్గుణముల నాకరంతునకు
వాక్కు దోసంబున్న లెక్కవెట్టుదురె?
పదునాలు గళలను జెలగు జంద్రునికి
గలిగిన మచ్చను గాంచి యెన్నుదురె?
రత్నాకరము కోడ రాజిల్లు గిరికి
మంచొక దోసమా మహిమాన్వితునకు?

హిమగిరి శిఖరాన యింపుల నొలుకు
సిందూర ద్రవ్యముల్ చిందె యాకసము!
సంధ్యల కాలంబు జయ్యన జూచు
ప్రియ సమాగమువేళ ప్రీతి నాయెనని!
కిన్నెర కాంతలు కిన్నెరల సారి
ద్రొటుబాటున నగల్ దొడిగి మార్చుచును!
ఆరాటముం జెంది యరుదు రేఘడు
కీర్తింపగం మె యా గిరిరాజు కీర్తి?

ఉన్నతుండైన యా యద్రీశ్వరుని
మన్నగా దారాడు మహిత మేఘములు!
చల్లని చరియల జలదాల క్రింద
సింహాలు నివసింత్రు సింహ తలంబులను!
శ్వరముల్ నడురాగ నడలి యా చరియ
లేటిణ కాంతులం గం యంబరీధి!
గిరి శృంగముల జేరి కీర్తింత్రు హరుని
జపముల దపముల జరియింతు రిచట!

గజములు సింహముల్ గలవు నా కొండ
నానామృగంబుల నాభి గా గిరులు!
గజముల కుంభాలు గడ వేర్చి జీరి
హరుల గోళ్లను రాలు నంరు ముత్యములు!
దారుల బోదురు దండింప హరుల
వేటాడు బోయలు విరివిగా గలరు!

విద్యాధరులు కది వేడుకొ భూమి
దివిజ కాంతలు దాని దివిగ భావింత్రు!

పొలుపారు నెత్తావి భూర్జ పత్రముల
సింధూర ద్రవ్యాల జిత్రాక్షరముల!
విద్యాధరాంగనల్ వేడ్క మీర
ప్రియులకు పంపింత్రు ప్రేమ లేఖలను?
వర్ణింప గలుగునా వాగీశ్వరుఁడు?
కీర్తింప దరమె యా గిరిరాజు మహిమ?

ఎత్తయిన యా గిరి నింపొందు గుహలు
మధుర గీతములచే మార్మ్రోగుచుండు!
కిన్నర సతులట కిన్నరల్ మీటి
గాంధార రాగముల్ కలిసి పాడుదురు!
కీచక రంధ్రముల్ వీచు గాలులను
సరిగమ పదనిస సవ్వడుల్ రాగ
హిమవంతుడును గూడ నమల కంఠమున
శ్రుతిగల్పినట్లుండు సుందర ధ్వనుల!

చెక్కిళ్ళ గండూతి చెదరి పోవుటకు
దేవదారుల చెంత ద్విపములు జేరి!
రాపిడి సలుపగా రయమున జెట్ల
కొమ్మల రెమ్మలు, జిమ్మినా పాలు!
మధుర సువాసన మాధుర్యములను
దరియులన్నియు నిండి విరియుచు నుండు!

సుందరంబయిన యా సురుచిరంబైన
ఎత్తయిన యా కొండ నింపొందు గుహల!
వనముల జరియింత్రు వన కిరాతినులు
పక్షులతో గ్రీడింత్రు సాంద్ర సౌఖ్యముల!

ఓషధుల కాంతులే యొసగ దీపములు
సురత సౌఖ్యములను దేలుచున్నారు!
తృణజ్యోతి కాంతులే తేజస్సులగును
గజదంత కాంతుల ప్రకాశించు చుండు

గడ్డకట్టినమంచు గతిని మార్గముల
నడుచు వెట్టగరాని యతి వల్లజనము!
కాలి వ్రేళులు మడమ గలచిన మంచు
బాధ సహింపంగ వలతురు గాని!
ఉరు స్తనాధరములు, మున్నత శ్రోణి
బరువు భారములను భరియింప లేరు!
కిన్నర సతులట సన్నంపు జిలుక
మందగమనము వీడ మదినోర్వ లేరు!

పగటికి భయపడి పరుగున వచ్చి
శరణన్న జీకటిని జయ్యన బ్రోచి!
గుహాలందు నివసింప గూర్మి తోడ తను
నాశ్రయం బిచ్చిన యచల భావకుడు!
ఉన్నతులైనవా రుర్విలో జూడ
క్షుద్రులైనను వేడ నార్ద్రచిత్తమున!
సద్గుణులకు బోలె సంరక్ష జేసి
కరుణ బ్రోతురుగదా! కమనీయ గతుల!

చమరీ మృగంబు లట నయ్యాట లాడు!
నటునిటు గదిలించి యల్లార్చుకొనుచు!
చంద్రకాంతుల బోలు సందాలు జిందు
వాలముల్ వింజామరలు వట్టు దోచు!

గిరిరాజు శబ్దంబు సార్థకము సేయ
వింజామరలు నట్లు విసరుచున్నవా కో!

ఆకాశమును నంటు నా పర్వతమున
కింపురుషాదులు క్రీడింతు రచట!
గిరిగహ్వరందున క్రీడించు సఖులు
సఖియుల జీరెదం జయ్యన లాగ!
కింపురుషాంగనల్ కినుకను జూప
లజ్జ చూపగా లాలిత్యములర!
గుహాద్వారములయందు గాఢంబుగాగ
దెరలుగా మేఘాలు దేలుచునుండు!

ఆ మహా నగమున యా కిరాతకులు
వేటాడ మృగముల వెదకుచు నలసి!
తూగి గంగానదీ తుంపురు లంది
సరళ వృక్షంబుల సామీప్య మొంది!
బర్హి పింఛంబుల బడి ఘూర్ణమాగు
మంద మందములైన మధుర వాయువుల
సేవించుచుందురు చింతలం బాయు
శ్రమ దీర్చుకొందురు సఖియుల గూడి!

ఆ పర్వతాగ్రమం దా సరస్సులను
దామరల్ వికసించు దరుగని కాంతి!
సప్తర్షి గణము దా స్వయముగా ద్రుంచి
పూజకై గొందురు బొలుపు దామరల!
క్రిందుగా జరియించు జందురు నన్న!
మిగులు పుష్పంబుల మిలమిల జూచు!

ఊర్ధ్వ కాంతులచేత నోరజూపులను
వికసింప జేయుగా వేల దామరల !

ఆ హిమగిరియందు నసమానమైన
సోయగ తావులు విమలౌషధములు !
యజ్ఞాంగ యోనిత్వ యశము బరికించి
భూధరణంబును భూరిశక్తియును !
బ్రహ్మ దా నేరుగా సమ్మతి మెచ్చి
యజ్ఞ భాగముతోడ నెనలేని కృపను !
శైలాధిపత్యంబు జక్కగా నిచ్చి
పెద్దగా జేసెను జేర్మి హిమవంతు !

బంగారు కొండకు బరమ మిత్రుండు
మర్యాద నెఱిగిన మాననీయుండు !
హిమవంతు డప్పుడు నెనలేని ప్రేమ
పితృదేవతలకు బ్రియమైన పుత్రి !
మునులకు సైతంబు మోదమౌ బిడ్డ
ఆత్మానురూపయౌ నారు మేనకను !
వంశ గౌరవమును వర్ధిల్ల జేయ !
వేదోక్త పద్ధతి విధి బెండ్లి యాడె !

కొంత కాలంబునకు గోర్కెలలీర
నా పుణ్య దంపతులా సతీ పతులు !
చక్కని దనమున సరస స్నేహాతకు
దాంపత్య విధులను ధర్మంబు నడుప !
నవయౌవనాంగియౌ నాతి మేనకకు
గర్భ మాయెను చంద్ర కాంతులు వెలయ !

నాగకన్యల ప్రేమ రాగంబు లందు
వాసికెక్కె సత్యము వర్ధిల్లు వాని !
కోపగించినగూడ గూర్మి దేవేంద్రు
కులిశంపు దెబ్బలు గురికాని వాని !
మగువ భూధరసతి మైనాక గనియె
మంద గాలులు వీచె మహి బుల్కరించె!

గత జన్మలో దక్షు గూతుగా బుట్టి !
భవునికి భార్యయై భాసిల్లి సతిగ !
తండ్రి నిందం జేత దల్లడ మంది
వేగ యోగము చేత విడిచి దేహమును !
మరల జన్మింపగా మహితాత్మ గౌరి
భూధరసతి సంత బొందుగా నందె !

ఉత్తమ సంతాన మొంద గోరుచును
భూధర సతిజేసె బుణ్య కార్యములు !
హిమవంతుడును గూడ నింపుగా సతికి
బాసటగా నుండె బరను కార్యముల !
వ్రతములు, నోములు నొప్పగా జేసి
కళ్యాణి గౌరిని గనిరి బుత్రికగా !
నీతియుం దుత్సాహ రీతి వర్ధిల్లు
సంపదవలె బుట్టె సఖియ వారలకు !

ఆ మేనకాదేవి యా మహీధరుల
కా పార్వతీదేవి యవతరింపగను !
దిశలన్ని సౌందర్య తేజంబు వెలిగె
మంద గాలులు వీచె మహి బుల్కరించె!

శంఖధ్వనులు మ్రోగె శ్రవణపేయముగ
పూల వానలు గురిసె భువిని సంతతమును !
స్థావర జంగము సకల జీవులును !
సంతతానందముల్ సౌఖ్యము లందె !

దూర పర్వత భూమి దుర్గంబు లందు
తొలి కాలు మేఘాలు దూరాడు చుండ !
ఉదయముల సర్వదిశ యుదయించి నట్టి
రత్న కళాకృతుల రాజిల్లునట్లు !
కాంతి మంతమ్ము చే కమనీయ మయిన
చిన్నారి పార్వతి వన్నెల జిందె !
తల్లి మేనక బొందె దరగని కాంతి
పద్మంబు వికసించు పద్మాకరముగ!

పరమ కళ్యాణి యా పరమేశు రాణి !
పర్వతేశ్వరునకు ప్రభవ మొందగను !
అభిజను లందఱు నానంద మొంది
'పార్వతి' యని బిల్చి పరవశంబైరి !
"ఈ మహా తపమును నీ గాఢ దీక్ష !
ఓ బాల ! మానుము ! నోర్వ లేవనుచు !"
తల్లి బల్కుట జేసి తరుణి యా దేవి !
'ఉమ' యంచు పేరొందె నొప్పగా ధరణి !
ఘన కార్యములు జేయ గలుగదా కీర్తి ?
ఘనులు జేతురు ఘన కార్యముల్ భువిని!

అందాల కళలతో నా చందమామను
ప్రతిదిన మభివృద్ధి భాసించు పగిది !

ఆ బాల పార్వతి యెదుగుచు కళల
పరిపూర్ణ మూర్తియై బలుగ చునుండె !
కమనీయ జ్యోత్స్నల కళలొప్పునట్లు
లలిత పార్వతి యందు లావణ్య మొప్పె !

ఆ హిమవంతున కా భూధరునకు
కొమరులు గోమరితల్ కొల్లగా నున్న !
పార్వతి యందుండు బంచ ప్రాణములు
అల్లారు ముద్దుగా నతి గారవించు !
మధువులు ద్రోలికొని మధు వసంతమున
ఎన్ని పూవుల తీగ లెన్నెన్ని దరులు !
తుమ్మెద బంక్తులకు దోరంపు ప్రేమ !
మావి కొమ్మలపైని మమత హెచ్చుగద !

ఆ శైల నాథుండు నా మహీధరుడు
పరమ కల్యాణి యా పార్వతిచేత !
దిశలు కాంతులు దొల్కు దీపంబు రీతి
గంగచే రాజిల్లు గగన మార్గముగ !
విద్యచే భాసిల్లు విద్వాంసు పోలె
పూత పవిత్రతల్ పొలుపుగా జేరె !

పార్వతీదేవి యా బాల్యంబునందు
నాటల రుచి జూచి యారుమున్నెల్ల !
మందాకినీనదీ యందమౌ దరుల
నిసుక తిన్నెలయందు నిండ్లు నిర్మించు !
సఖిములతో గూడి సరస రీతిగను
బొమ్మల పెండ్లిండ్లు నిమ్ముగా జేయు !

తోడిబాలికలతో నాడు బంతులను!
మాటిమాటికి నాడి మది బుల్కరించు !

పార్వతీదేవి యా బాల్యంబునందు
నుపదేశికుల యొద్ద నొప్పుగా జదివె !
కమనీయమగు శరత్కాలంబునందు !
నలరి గంగను జేరు హంసమాలగను !
దివ్యౌషధి తన దీధితుల్ వెలిగి
రాత్రివేళను వచ్చి రాజిల్లునట్లు !
గతజన్మ నేర్చిన ఘన విద్యలన్ని
యుపదేశ మాత్రము నొప్పుగా వచ్చె !

ఆ పార్వతీదేవి యత్యద్భుతముగ
పూమొగ్గ వికసించి పుష్పమైనట్లు !
శశిరేఖ పెరిగి చంద్రబింబముగ
సన్నని దేహంబు పెన్నొంద జెందె !
ఆసవంబునుగాని యుత్సాహ గుణము
మదనుని బాణమై మదికింపు గొలుపు !
బాల్యంబుకంటెను బలమైన వయసు
నా బాలలో జేరె నలరు యౌవనము !

రంగుల కుంచెతో రమణీయమైన
చిత్రకారుడు దీర్చు చిత్రంబు భంగి !
రవికాంతి ప్రభచే రాజిల్లునట్టి
శతపత్ర సుందరి సౌభాగ్య గరిమ !
నవయౌవనమురాగ నగరాజ పుత్రి !
చతురస్ర శోభితమై చాన దీపించె!

ఆ జగదీశ్వరి యా లోకమాత !
తరుణ యౌవనమున దగ బ్రవేశింప !
ఆ పార్వతీదేవి యలరు పాదములు
భూమిపై నిడి నతి పొలుపుల జిందు !
ఒకచోట నిలువక యొప్పులగులకు !
మెట్ట దామరపూల మెఱుపుల జూపు !
అంగుష్ఠ నఖములు నరుణాగాంతులను
గ్రక్కుచున్నట్లుండును గమనీయ గతుల !

ప్రత్యుపదేశంబు బరగ గాంక్షించి
హంసలు నేరిపి యందాల నడక !
ఆ పార్వతీదేవి యందెల రవళి
ననుకరింపంగ దను యాశయో యేమొ !
లీలా విచేష్టిత లలిత పాద గతి
హంసలు నేర్చినా యన్నట్లు లుండదు !
లోక ప్రసిద్ధంబు 'విద్యయా విద్య'
ఒక విద్య నేర్పి దా మొక విద్య గొనుట!

అపురూప సుందరి ! యఖిల కల్యాణి !
యా పార్వతీదేవి సజావు సృష్టింప !
తన నేర్పునంతయు దగ నియోగించి
ముందుగా జంఘల నందాలు గూర్చె !
పొషపు గఱుచలుగాక పొలుపుల నొలుకు
ఆదోకనలెనుండి యందాలు జిందు !
శేషాంగములు నెల్ల జేర్ప ముందుగను
అజుడు దా యత్నంబు సలిపెనట్లుండు !

నాగేంద్ర హస్తంబు నయగారములను
రాజ రంభాదుల రమణీయతను !
సజ్జన హృదయాల సరసత మెఱయు !
సూర్యాతో పోల్చ నగ్గింత్రు గవులు !
కవిచక్రవర్తి శ్రీ కాళిదాస కవి
అఖిల లోకేశ్వరి యా హైమవతిని !
సౌందర్య హృదయాన సరసతి బొగడి
యుపమాన రహితము సూర్యాలకనియె !

పరమ కల్యాణి యా పార్వతీదేవి
కాంచీగుణస్థాన కమనీయతను !
కీర్తింపదరమె యా కిన్నెరలకును
నందుకే గిరిసుత కా భాగ్యమబ్బె !
ఎన్ని పూజలు నోము లెన్ని జేసినను
నే పతి బొందని యీశ్వరు పతిగ !
మా గిరి సుత బొందె యెట్టి భాగ్యంబొ !
తపసుచే పరమేశు దగ బతిఁ బొందె!

ఆ పార్వతీదేవి యలరు మేఖలను
వర్ణింపదరమా యా వాచస్పతికిని !
పోకముడి నటుదాటి పొలువుల జిందు
నాభి ప్రవేశించు నవరోమ రాజి !
మేఖలా మధ్యంబు మెఱుపుల జిందు
యా నీలమణికాంతి యందాల నొలుకు !

నవయౌవనము పోక నగరాజ పుత్రి
నవ్యసౌందర్యంబు నవశోభలందె !

యజ్ఞవేదిక వోలె విన్ననై యున్న
ఆ పార్వతీదేవి కలరె నెన్నడుము !
కటిదేశ మందున కమనీయ గతుల
వళిత్రయ మొప్పెను వయ్యారముగను !
నవయౌవనముజేయు నవసృష్టి యేమొ
కాము నాహ్వానింప గట్టిన మెట్లో !

నవయౌవనముజేర నాతి పార్వతికి
అన్యోన్య పీడన మలరె స్తన ద్వయమ్ము!
పాండుర వర్ణంబు బఱిగి పెంపొంది
నల్లగల్వల కన్నె లమరె శోభలను !
వామాక్షి నింపొందు వక్షోరుహముల
దామరతూటి దారము బొందదాయె !

సుకుమారములునైన సుదతి బాహువులు
దిరిసెన బువ్వుల మురిపముల్ జిందు !
ఔరౌర ! మదనుడా ! యాశ్చర్య మొదవు
ముందుజూపున కెంతో మోదంబు గలుగు!
ఓసి నే హరు జేత బూడిద నౌదు!
నైన నే సాధింతు ! హరునంచు మదిని !
పంతాన గిరిసుత బాహువు లట్లు
హరు కంఠపాశమౌ యనగ జేసితివా!

స్తనములన్ రాజిల్లు దనరు కంఠమును
ముత్యాల హారము ముదమున గూడ!
అన్యోన్యాలంకార మతిశయంబుగను
గన్నుల బండువు గావించు చుండు!

హార మా కంఠము నందాల కూర్చె
కంఠమా హారమున్ గలిగించు శోభ!

కాంతి సుగంధముల్ కాంక్షించు లక్ష్మి
చంద్ర పద్మంబుల చందంబు గాంచె!
చంద్రునిలో జేరి యందంబు జూపె
పద్మ సుగంధంబు భాసింపదాయె!
పద్మములో జేరి పరికింప లక్ష్మి
చంద్ర జ్యోత్స్నల హాయి పంచుకోదాయె!
మరి పాప గిరికన్య ముఖము నాశ్రయించి
చంద్ర పద్మంబులు సుందరం బందె!

ఆ పార్వతీదేవి యధరోష్ఠ మందు
చిందేటి చిఱునవ్వు చిత్రింప వశమె?
చిగురు పై నుంచిన తెల్ల తామరను
నందాల పెట్టివో చంద మట్లుండు!
కెంపు పై ముత్తెంబు నింపుగా నుంచ
సుందరం బెట్టిదో యంద మట్లుండు!

పార్వతీ దేవి శ్రీ పరమ కళ్యాణి!
మధుర భాషణములు మధురిమల్ జిందు!
మంజుల స్వరమున మాటాడు నపుడు
తీపి దనంబునం దేనెల్లు దొలుకు!
అస్పష్టంబుల సౌరు రాగములు
వివిధ తంత్రుల వోలె వినిపించుచుండు!

కమ్మని గాలుల గదలాడు పట్టి
నల్ల కల్వాల బోలు నళినాక్షి కనులు!

చంచల మగుజూపు చూపు నేత్రములు!
బోటిగన వచ్చెర్గు బొందు లోమదిని!
హరిణ కాంతల నుండి నందెనో యేమొ!
హరిణ కాంతలె నామె ననుకరించినవా!
అనిపించు వీక్షింప నా బాల కనులు!
ఈ చూపు చక్కదన మొందైన గలదె?

సుదతి కనుబొమ్మలు జూడ చక్కనివి
కాటుక బెట్టకను నీటుగా దిద్ది!
ప్రాకుగా బడె నేమొ వనిత భ్రూలతలు!
నాజూకు రేఖలై యుండాలు జెప్ప!
కాంతులా వీక్షించి కవలి మన్మథుడు
తనవింటి గర్వమ్ము దిగ విసర్జించి
తన పూల బాణముల్ దనవింటి నుంచె!
ననిపించు గనుబొమ్మ లందాల జూడ!

ఆ పార్వతీదేవి యందాలు జెప్ప
కేశపాశము జూచి గిలక నహించు!
చమరీ మృగంబులు సరస వాలములు
వింజామరము లట్లు విసరుట మాని!
సిగ్గు లజ్జలు వున్న శీఘ్రమే యొకులు
వాల ప్రియత్వమున వెలయు గర్వంబు!

వేయి మాటలవేల వేయి గాథలును?
ఆ పార్వతీ దేవి యందచందములు!
విశ్వ సౌందర్యంబు విపుల సుందరత
ఒక చోట జూడగా యోచించి ధాత!

సర్వోత్తమ ద్రవ్య సారముం గూర్చి
సృష్టించెనా యన చిత్రముం దోచు!
కాకున్న యీబాల కిమనీయ సృష్టి
రూపు వహించునా రూఢి నీ జగతి?

సకల లోకంబుల సంచరించుచును
నానాడు నారదుం డొప్పంగా వచ్చి!
హిమవంతు దీవించి యింపుగం గులుకు
పార్వతి గని మౌని పరగ నిట్లనియె!
ఈ బాల పొందగల దీశుని బతిగ!
హరుని శరీరార్థ మందుటే గాక!
సవతులు లేనట్టి సఖియ యీ జగతి
సర్వేశ్వరుని బొందు సార్థకంబుగను!

అందుకే గిరినాథు డాత్మ సంతృప్తి
పూర్ణ యౌవనవతి పుత్రికై తాను!
అన్యుని వెదుకంగ నాసక్తి మాని
నిశ్చింత నుండెను నిర్మల బుద్ధి!
మంత్ర పూతంబైన మహిత హవ్యంబు
అగ్నిని బొందగా స్వర్గమా గాని
ఇతర తేజస్సుల నింపుగా బొంద
స్వర్గమా వస్తువా? యాహుతి నొంద!

ఆ హిమవంతుడు నా మహీధరుడు
నడుగని బరమేశు నర్థించి వేగ!
తన కూతు పార్వతి దగ స్వీకరింప
జేయు జాలకపోయె చిరసత్య మేగ!

అభ్యర్థనా భంగ మగునేమొ యనుచు
నిష్టకార్యము గూడ నిది మనం దలచి!
మాధ్యస్థ రూపంబు మౌనభావమున
మాటాడ కుందురు మహితాత్ము లెపుడు!

సుకుమారి సుందరి సుదతి యాగిరిజ
గత జన్మలో తన సతిగ జెల్వొంది!
దక్షుని రోషాన దనరి యోగాగ్ని
దేహంబు విడిచెనో దివ్య మార్గమున
ఆనాటి నుండియు నా మహాశివుడు
ముక్త సంగుండాయె ముని వృత్తినుండె!
అపరిగ్రహుండుగా నా మహామహుడు
ఆత్మ చింతనమున నలరె యోగమున!

ఆ కృత్తివాసుండు నా త్రిలోచనుడు
నియతాత్మ చిత్తుడై నిర్మలబుద్ధి!
గంగా ప్రవాహంబు గదిలాడు చోట
దేవదారుల తోడ దీపించు స్థలిని!
కస్తూరి వాసనల్ గప్పెడి తావు
కిన్నెర గానముల్ జెన్నుగా జెలగు
ఉన్నత హిమగిరి నొకరమ్య చరియ
దపము జేయగ బూనె దన్మయత్వమున!

ఆ పరమేశ్వరుం డటు దపము సేయ
సురపొన్న బూవుల శిరమున దాల్చి!
భుజపత్రి వస్త్రముల్ పొందుగా గట్టి
మణి శిల బూతల మసలు ప్రమథులును!

ఊర్ధ్వ ప్రదేశముల రమణీయ గతుల
యాత్రికులై యందు రా యీశు జెంత!

గడ్డకట్టిన మంచు కరిగమా రాల
గౌరిపాల ప్రవృత్తము వినియ నిర్భయము!
అనురక్త మధురము నాపించుమని!
సవయా మృగంబులు గన్నెత్తి జూడ!
ఆ శివ వాహనంబా వృషభంబు
సింహ నాదము బోలె చిద్విలాసముగ
రంకె వేసెను ప్రతి రవళి జెదరంగ!
కొండంత మార్మ్రోగె కోటి బద్ధుల!

తపసు దానే యగు దనరు ఫలంబు
ఇంద్రదత్వ ఫలమును నిపుగా దానె!
స్థితి లయంబులు దానె సృజన కర్త యును
ఆ పరమేశ్వరుండా పరంజ్యోతి!
తన యష్టమూర్తుల దానె యా నగ్ని
సమిధుల నగ్నుల స్వాహా స్వరము!
తన ప్రతిష్ఠించుకుని తపము దా జేసె!
తనయందె తన దానె తన్మయంబగుచు!
ఎద్దియో కోరిక నెఱుగ రెవ్వరును!
నా తప మా ఫల మతనికే యెఱుక!

ఆ హిమవంతుడు నా మహీధరుడు!
అఖిల లోకేశ్వరు నా సాంబశివుని!
అర్ఘ్య పాద్యంబుల నేరి పూజించి
శుశ్రూష కొఱకునై సుతను నర్పించె!

సఖులతో గూడిన సరసాబ్జ ముఖిని
తన తనూజాతను దగ నియోగించె!

ఆ పరమేశ్వరుం డా పరంజ్యోతి
యోగిరీ కన్యక నా కల్వ గంటి!
తన యోగ దపముల దగు విఘ్నమైన
తరుణీ సేవలకును దగ సమ్మతించె!
మనసు నంచు తను మార్గంబు లున్న
మనసును నిరోధించి మహిమాన్వితముగ!
నిలుచు వాడే గదా! నిజమైన ధీరు
డనిపించు కొనునగదా నివనిపై నతడు!

ఆ త్రిలోచనునకు నా శైల తనయ!
పూజకై కుసుమాలు బొందుగా దెచ్చు!
నియమాన వేదిక నూడ్చు నీరముల్ దెచ్చు!
దర్భలు, పత్రముల్ దగ దెచ్చి యిచ్చు!
ప్రతిదినమీ రీతి బరగ శుశ్రూష
బరమేశునకు జేయు పార్వతీదేవి!
ఆ పరమేశునకు నా రీతి జేసి
శుశ్రూష నలసిన సుదతి పార్వతిని!
సన్నని కిరణాల వెన్నెలల్ బఱపి
బాలచంద్రుడు వీవ బడలికల్ దీర!

ప్రథమాశ్వాసము సమాప్తము

శ్రీ గిరిజా కళ్యాణము

(ద్వితీయాశ్వాసము)

(తారకాసురుని క్రూరకృత్యములు, దేవతల బాధలు)

ఆ పరమేశున కా శైల తనయ
శుశ్రూష జేసెడి శుభసమయమున!
తారకుం డను నొక దానవేశ్వరుడు
నజుని వరంబున నఖిల లోకముల!
బాధింప దొడగెను బలు విధంబులను
దేవత లందఱు దిక్కేది యనుచు!
ఇంద్రుని తోడుత నెల్ల దేవతలు
బ్రహ్మలోకము జని ప్రార్థించి రపుడు!

సుప్త పద్మాంబుల శోభిల్లు రాత్రి
భాను దర్శనమున బ్రభవిల్లు నటుల!
దీప్తుల దగ్గిన దివిజుల కిపుడు
ధాత ప్రత్యక్షమున దగ ధన్యులైరి!

సర్వ లోకములకు సకల విద్యలకు
దా సృష్టి కర్తయు దా గురుండైన!
నాల్గు మోములు గల నలువకు మ్రొక్కి
భక్తితో ప్రార్థన బలికి రా సురలు!

సృష్ట్యాది నాఁడవై చోద్యమై యుండి
సత్త్వాది గుణముల సరసత గూర్చి!
మూర్తిత్రయంబును మోదము నంది
యలరు స్వామివి నీవు! యంజలి గొనుము!

నీళ్ళలో నుంచిన నీ బీజ మహిమను
సకల చరాచర సంఘంబు వొడమె!
నిఖిల విశ్వంబున కీవె కారణము
నీ చిత్ర రచనకు నీరాజనములు!

సృష్టికి బూర్వము నొక్కడవై యుండి
మూడవస్థల నంది మూడు మూర్తులను!
సృష్టి సంహారంబు స్థితికి హేతువుగ
నేరు నీ కివె గొను! నభివందనములు!

స్త్రీ పురుష రూపముల్ చిత్రింప దలచి
ఆత్మరూపము రెండు మూర్తులం జేయ!
ఆ మూర్తులే గదా యఖిల సృష్టికిని
తల్లిదండ్రు లటంచు దగ జెప్ప బడియె!

నీదు కాల విభాగ నియమమునందె
నీ రాత్రి పవళులు నిఖిల జీవులకు!
ప్రళయోదయంబులు ప్రకృతి కంతటికి
సంహార సృష్టులై సరగతి బఱగు!

ఈ విశ్వ సృష్టికి యీవె కారణము!
నీవె లయకర్తవు నీ వాదిమూర్తి!
జగదీశుడవు నీవె జాగృతి వీవె!
నీవు లేనిది లేదు నిఖిలంబు నీవె!

నీ చేతనే నీవు నిను దెలిసి కొనుచు
నిన్ను నీవే సృష్టి నిర్మించు కొనుచు!
నీవు లయ మౌదువు నీలోనె నీవు!
నీవు స్వతంత్రుడవు! నీ వధికారి!

ద్రవ కఠినము లీవె! నీవె సర్వంబు
స్థూల సూక్ష్మము లీవె! సురుచిరం బీవ!
లఘు గురువులు నీవె! లావణ్య మీవె!
కార్యకారణ మీవె! కల్యాణ మీవె!
అణిమాదులును నీవె! యంబర మీవె!
నీవు లేనిది లేదు నిఖిలంబు నీవె!

హెచ్చు తగ్గు స్వరంబు లింపొందు మొదల
ఓంకార శబ్దంబు యొనరు వాక్యముల!
కర్మయజ్ఞం బౌచు గ్రాలుచునుందు!
ఫలము స్వర్గంబునై భాసిల్లు చుందు!
అట్టి వేదములకు నధిపతి వీవు!
నీవు లేనిది లేదు నిఖిలంబు నీవె!

సత్త్వ రజస్తమో సంఘమౌ బురుషు
భోగి మోక్షము లిచ్చు మూల ప్రకృతివి!
నీవ యుందురు మఱి నిఖిల లోకములు
గాంచుచుండెడి యాత్మగా నెంచుచుంద్రు!
పితృ దేవతలకు పితరుండ వీవు!
దేవతలకు మఱి దేవుండ వీవు!
పరమున కంటెను బరమైన వాడ!
బ్రహ్మల సృజియించు బరమాత్మ వీవు!
శాశ్వతుండవు నీవు సర్వంబు నీవు
హవ్యంబు! హోతవు! వంటయు నీవు!
భోజ్యవస్తువు నీవె! భువి యంత నీవె!
వేద్య వేదితములు విశదమౌ వాడ!

ధ్యానించు వాడవు! ధ్యానింప దగిన
దంతియు నీవె సూ! సకలంబు నీవె!

ఆ దేవతా సంఘ మతి భక్తి తోడ
ప్రార్థన సేయంగ బ్రణాళుల వినియు!
అత్యనుగ్రహమున నా సృష్టికర్త
యా దివౌకసులకు నాసక్తి పలికె!

ఆర్ద్రిత తోడుత నాహ్లాదముగను
నా చతుర్ముఖుడట్లు నలరి పల్కగను!
నాల్గు రీతుల భాష నాల్గు మోములను
వెలువడి నటులుండె వేడ్క మీర!

ఓ దివౌకసులార! ఓ బిడ్డలార!
ఆజానుబాహువు లమరవరు లార!
వీర విక్రము లార! విదిత తేజమున
సామర్థ్యమున మీరు సాధించినట్టి!
అధికారములచేత నలరారు మీకు
స్వాగతం బిదె! మీకు! స్వాగతం! బిదిగో!

ఓ దివౌకసులార! ఓ బిడ్డలార!
మంచుతో గప్పిన మహనీయమైన
నక్షత్రముల బోల్కి నగుపించు చుంటి
రేమి కారణ మానో? నేమాయె నేమో!
తొల్లింటి దేజంబు జూపరా దేమి?
కమనీయమైన యా కాంతు లెటు వోయె?

కాంతుల జిందెడి కమనీయమైన
ఇంద్రుని యాయుధం బేల నిట్లయ్యె?

వధియించి వృత్రుని వాసి కెక్కినది
వజ్రాయుధంబునకు వన్నెలు తగ్గె!
మొక్క వోయిన యట్లు మొనవోయినట్లు
కానిపించుట గల కారణం బేమి?

వరుణుడు వటులుండె వన్నెలు తగ్గి
మోము నేలకు వ్రాలె మోసంబు వోయె!
అరులకు దుర్వారమైన యా పాశ
మతి కాంతిహీనమై యూరుట జూడ!
గరుడమంత్రుంబుచే గతి కోలుపోయి
ఫణిదైన్య దీనత కనిపించు చుండె!

ఆ కుబేరుండటు నలతను గుంది
కాంతి దప్పుట గల కారణం బేమి?
భగ్న శాఖ ద్రుమము బగిదిని మున్న
యుదుగద నొదిలిన యుత్తరాధిపుని!
బాహువున్ జూడగా బాధలు మదిని
తెలువు చున్నది వోలె దేలపడు చుండె!

యమలోకమును నేలు యమధర్మరాజు
కాంతులం దగ్గిన కాల దండమున!
సోలి గీలుట జూడ నిర్వాణమైన
కాలని దీనత్వంబు కొమరొప్ప జూడు!

ద్వాదశాదిత్యుల దశలు మారెనో కో?
ఈ చల్ల దనమేమి? యీ విధం బేమి?
ఆ తేజ మాదీప్తి యా యగ్ని శిఖలు
నే మారెనో గదా! యెందు దాగినవా!

చిత్తరువ్వులోనున్న చిత్రంబు బగిది
చూడగా దగియుండె! జోద్య మాయెనుగా!

ఈ మరుత్తులిదేమి? యీ తడబాటు?
గమన వేగము దగ్గి గతిని దప్పినవి!
పెనుబండ డీకొని వెనకకు మఱలు
సెలయేటి ధారల జిత్ర మాయెనుగా?

రుద్రగణంబేమి రౌద్రమున్ వీడి
జటముడి వ్రేలాడు జంద్రలేఖలను!
హుంకారములు వీడి శంకల మదిని!
నీ గతి నుండుట కేమి కారణమొ?

సామాన్య విధి నొక సవిశేషవిధిని
సంకోచ మొందిన సరళిని మీరు!
లబ్ధప్రతిష్ఠులు లావైన వారు
అట్టి వారలు శత్రులాక్రమింపగను!
ఇట్టి పరాభవం బొందిరా యేమి?
ఇట్టి వెన్నాటును గందిరా యేమి?

కొమరులారా! మీరు కోరున దేమి?
కూడివచ్చిన పని కోరిక యేమి?
లోక సృష్టియు మఱి లోక రక్షణము
నాయందు మీయందు నయముగా గందు!

అంతట వాసవుండా బృహస్పతిని
వివరింప ధాతకు వేడుక మీర!
కనుసైగ జేసెను గలత బాటునను!
కమలాకరంబుగా గనులు వేయింట!

కన్నులు వేయింటి కన్నను మిన్న
సర్వ కార్యములందు సరసత నెపుడు!
ఆలోచనలు దెల్పు నాచార్యవరుడు!
వాసవు గనుసైగ నాచస్పతియును
ప్రాంజలి నిల్చెను బ్రహ్మ తోడుతను!
వివరింప దొడగెను వేదనను సురల!

నీవు చెప్పినదంత నిక్కమే తండ్రి!
మాయధికారముల్ మూడు తేజములు!
అరివీర బలమున హరియింప బడియె
సర్వ సృష్టి స్థితి సంహారకుడవు!
సకలము దెలియును సాధు సంరక్ష!
ఐనను దెలిపెద వినుమయ్య కృపను!

నీ వరములచేత నిండు గర్వమున
తారకాసురుడను దానవు డిపుడు!
లోకనాశమునకు గాక జేయుచును
తోకచుక్కను బోలె దూలుచు నుండె!

తారకు భయముచే దల్లడిల్లుచును
భానుండు దీప్తుల భాసింప మానె!
తారకు పురమందు దా భయంబడుచు
బావుల కొలకుల బహు సరస్సులను
కమలముల్ వికసింప గాంతులు దగునో!
అంత మాత్రము సూర్యు డందించుచుండె!

సేవించు జంద్రుండు జిరహాస్య స్థితిని
సర్వకాలము తన కళలతో గూడి!

హరు జటాజూటమం దా శేఖ దక్క
అన్నింట బచరించు నా దైత్య వరుని!

పూ దొంగ యించుచు బూఁదోటలను
వాయు దేవుని బిల్చి వరుస దారకుఁడు!
తన బ్రక్కనే నిల్చి తగ వీవనలను
వీచుచ ట్లీవగా వివరించి నిలిపె!

పర్యాయమున వచ్చు బద్ధతిన్ మాని
పర్యాయములు మాని సర్యాట మాని!
ఋతువు లన్నియు దాము నొక్కటై వచ్చి
పుష్ప సంభారంబు బూజకసేయ!
ఉద్యాన పాలుర నొప్పగా గూడి
సేవించు చున్నవి చేరి రక్కసుని!

ఆ సరితాంపతి యా తారకునికి
రత్నాలు ముత్యాలు రంజిల్ల నొసగి!
దయను సంపాదింప దా జూచు చుండు
వెదుకు మందును నీట వెతనంది మదిని!

మాణిక్య దీపముల్ మాన్యత నొంది
వాసుకి మున్నగు నెపగు సర్పములు!
స్థిర రాత్రి దీపముల్ శిరుస బొంది
సేవించు చున్నవి చిరదాస్య వృత్తి!

ఆ తారకుని దండు పండగా గోరి
కల్ప వృక్షం బటు గనక భూషలను!
మణులను, ముత్యాలు, మాణిక్యములను,
పట్టు వస్త్రములను భవ్య వస్తు తతి!

మాతలతో సంపి ప్రీతిపాత్రతను
అడుగుల మడుగులు నర్పించు చుండె!

ఈ విధంబున బూజ లిట్టి మర్యాద
లందుచు నిలవడు పర నియమమును!
భువనత్రయంబును బూనిక తోడ
బాధించు చున్నాడు బలుడు రక్కసుడు!

నందన వన తరు లందముల్ మాసె
మోడులై బీడులై మొఱయుచునుండె!
ఆకాశగంగ నీ రంది పుచ్చుకొని
యమర వధూ సదయా హస్తాలచేత!
చిదిమెడి తీగలు జిన్నారి తరులు
ఛేద పాతములను ఖేద మొందినవి!

ఆ తారకుడు నిద్ర యఱరిన యప్పుడు
చెఱనున్న దేవతా చేటులు వగను!
భాష్ప శీకరముల బ్రభవింప జేసి
సన్నని గాలుల జల్లులన్ తడిపి!
విసురుచు నుందురు వింజామరలను
గుములుచుందురు మది కుహరము లందు!

ఆ తారకుడు భువి నపురూపమైన
సూర్యాశ్వముల గాథ గోరియాలచేత!
చూర్ణములై నట్టి సురుచిరం బయిన
మేలు పర్వత శిఖర మొఱవుల దెచ్చి!
క్రీడల కనువుగా క్రీడింప దలచి
తన నివాసములను దగ నిల్పికొనియె!

బంగారు పద్మాల ప్రభలు శోభావర్ణముగ
దిగ్గజ కలకల ధ్వానమై యున్న!
ఆకాశగంగ నే దాటి కేళి పితము!
బంగారు పద్మాల ప్రభ లెన్ని యున్న
ఆ తారకాసురు నపురూపమైన
అందాల కొలనులు, నీరు కావున!

తారకు భీతిచే దగ భయంబు బంది
దివ్యులు తమ దివ్య తేజంబు లూడిరె
ఆకాశ మార్గంబు బంధించినది!
దివ్య విమానముల్ దిరుగుట మానె!
భువనముల్ మాచెడి బుద్ధి విడిచి
నీలుగా మానము కాటించి రిప్పుడు!

యజ్ఞభాగములందు జెప్పంగా మాకు
నాహుతి నీయంగ నసుర మాయావి!
అగ్ని ముఖంబున నట్టిలాగికొను
నారగించును మేము నలరి జూడగను!

ఆ తారకుని గర్వ మంతంబు లేదు
నేమిజేసిన గూడ నెదురేమి లేదు!
ఉచ్చైశ్రవంబను నున్నతంబైన
యింద్రుని హయమును నితడు దొంగిలించె!
చిరకాల మూర్జిత సురల సత్కీర్తి
హరియింపబడియెనా దుష్టులకండె!
క్రూరుడౌ తారకుని క్రూరత్వ మడప
మా యుపాయములన్ని మన్ననగలిసె!

వీర్యవంతములైన వివిధౌషధములు
సన్నిపాతంబును జక్కజేయునో కో!

అంతియే కాదు మా కలరె సమ్మోహము
హరిచక్రమందున యాశలు గలవు!
కాని యా చక్రంబు గరిత రక్కసుని
కంఠహారం బాయె గదే! చిత్రంబు!

ఐరావతాదుల యూడ గట్టించి
తారకు నేనుగులు వీరల్లమునను!
పుష్కరావర్తక పొలుపు పాదముల
ప్రప్రకీతలయుంపు నగ్గిల్లుచుండె!

కావున హే ప్రభూ! కర్మబంధముల
విడినవు హాదెల్ల విమల జ్ఞానముచు!
కోరునో మాదొక కోరికె స్వామి!
మాకొర్కె మన్నించి సమ్మ రక్షింపు!
ఆ తారకాసురు హత మొనర్చుటకు
సేనాని నొకనిని సృజియింపుమయ్య!

సుర రక్షకుండయి శోభిల్లు వీరు
డుదయింప నిగ్రహుండు ముదముతో వాని
సేనాధిపతిజేసి జేకొని పోయి
శత్రుల దెటూర్చి శౌర్యంబుతోడ!
జయమంక్షిక్ష గొనిదెచ్చు జయజయ ధ్వానుల!
సృజియింపు నొకనిని సేనాని నిపుడు!

దేవగురు డిట్లు దేబదెల్లముగా
వలుకగా నా బ్రహ్మ పలుకు లిట్లుండె!

గర్జనల్ తరువాత గలుగు వర్షముగ
నోదార్పు ధైర్యముల్ నొడగూడు సఖుల!

ఓ దివౌకసులార! నోర్పు వహింప
గోరిక సిద్ధించు గొలది కాలమున!
ఎదురు జూడుడు! గాల గౌరీశు గొంత!
కాని నే నీ కార్యమును జేయజాల!

ఈ రాక్షసుడు వృద్ధి నంతగా శ్రీని
నా చేతనే గదా యభ్యుదయము నొందె!
అట్టి దైత్యుని నాశ మెట్టు నాచేత
సాధ్యమౌ బాడియా? యరసి చూడగను!
విషవృక్షమును గూడ బెంచి తా దానె!
నఱుకంగ న్యాయమా? నయమది గాదు!

ఘోరతమా దరముచే గొమరొప్ప నప్ప
బ్రార్థింప జని వాని బ్రశ్నింప నతడు
దేవతల జేరను దివ్యుల జేత
మరణంబు లేకుండ వరము దా నడిగె!
జగముల గాల్చెడు శక్తి గట్టి
యాతపం బాపితి యావరం బిచ్చి!

రణరంగమునందున రక్షించు శక్తి
వీర విక్రముని యా విజిత తేజసుని!
క్షేత్ర భాగంబున బ్రసవింపబడిన
యీశ్వర తేజోంశ భవుడైన గాని
ఆ రక్కసుని బరిమార్పగా దగును!
అన్యులు నెదిరింప నలవిగా దతని!

తనువుల కావల దనరియై యున్న
యా పరంజ్యోతికి నంత సాధ్యంబు!
విష్ణువు జేసెను వేయు నా జేత
నతిశయ మహిమను నందగా నతడు!
పొందజాలని పూర్ణ పురుషుండు నతని
కలవి కానిది లేదు నంత సాధ్యంబు!

కార్య కుశలురు మీరు గల్యాణ గుణులు
సంయమ స్థితియున్న శంభుని మనసు!
శుశ్రూష జేసెడి సుకుమారి గిరిజ
సౌందర్య గుణముచే సాహాయ్య మొంద!
తగ నయస్కాంతము దగులు లోహముగ!
ఆకృష్టు యత్నమున హరుడు వేగ!

బ్రహ్మ రుద్రులమైన బరమమైనట్టి
మా బీజములు దాల్ప మహితు లీ బుధమి!
ఇరువురు మాత్రమే నింపుగా గలరు
శంభు తేజము దాల్ప శక్యమా యుమకు
ఇతరులు జాలరు నీ సృష్టియందు!
నా తేజమును దాల్ప నయముగా శివుని!
అష్టమూర్తుల యందు నలరెడినట్టి
జలములు మాత్రమే సామర్థ్య మగును!

ఆ యీశ్వరుని పుత్రు డంతట మీకు
సేనాధిపత్యము జెన్నుగా దాల్చి
శౌర్య విక్రమముల శత్రువుల జీల్చి
దివిజ కాంతుల జెఱ దీర్చి గాపాడు!

విబుధుల కిటు దెల్పి విశ్వవిధాత!
యంతర్హితుండయ్యె! నాశీర్వదించి!
మనసులో గర్తవ్య మహిమను నూహించి
దివిలోకవాసులు దివికేగి రపుడు!

హరుని స్వాధీనంబు నందు కార్యమున
మారుని సాహాయ్య మర్థింప దలచి!
పుష్పధన్వుని మది బోలుపుగా దలచె
పాకశాసను డంత బహు వేగముగను!

ఆ దేవతానాథు డలరి వేవేగ
మనసులో మర్మముగ మన్మథుం దలప!
రతి పద వలయముల్ రాజిల్లునట్టి
లలిత సుందరులైన లావణ్యవతుల!
సుందర భ్రూలత లందాల కొనలు
గల చాపమును దన కంఠమున దాల్చి!
మావి చివురాస్త్రముల్ మధునకు నిచ్చి!
ప్రాంజలి తోడుత ప్రభు శతముఖుని
బుష్పధన్వుడు చేరె పూలవానలను!

[ద్వితీయాశ్వాసము సమాప్తము]

శ్రీ గిరిజా కళ్యాణము

తృతీయాశ్వాసము

(శివుని కంటిమంటచే మదనుడు భస్మమగుట)

పుష్పధన్వుడు రాగ బుల్కరించుచును
నా నా హేంద్రుం డంత నాదరంబునను!
ఎండలో దేవతా లుండజేసి నొడిలి
మదనుని గాంచెను మాధుర్య మొలుక!
ప్రభువులే హృదయముల్ సాదరసము లుగ
సలలుగా జంచెల మాశ్రితాలంచు!
కార్య ప్రయోజన కరణోని బట్టి
గౌరవ తిరస్కార గతి గల్గుచుండు!

అంతనా నాకపుం డతి మన్ననలను
తనదాపు కూర్చుండ దగు నాసనంబు!
చూపగా మదనుండు జూరలు గొనుచు
'నిది ప్రసాదం' బంచు నిటు పల్కసాగె!

ఓ దివిజాధిపా! యో మహాపురుష!
సెలవిమ్ము నేదైన జేసెద క్షణము!
ఈ లోకముల యందు నేమి జేయగను
నాజ్ఞచే ననుజేయు! మఱి ధన్యాత్మ!

ఇంద్రత్వమును గోరి యెవడైన గాని
దీర్ఘమౌ తపముల దేజస్సు కలుగ!
నీ సూయగనుండి నిలిచెనా యేమి
కలుకము నా పూల బాణముల్ వేసి!

నా వింటి బందిగ నయముగా జేతు
నికడ నుంచెద నీ దాసు జేసి!

ఉశనుని నీతిని యొక్కగా జడివి
యమకుడై నను గాంచి యురిపినడైన!
విషయాభిలాషలను వేగబుట్టించి
నీ పగవానిని ఓలుపు నొంచెదను!
కెరటములన్ నది యొడ్డు పెకిలించు రీతి
శాస్త్ర ధర్మాదుల నణచివేసెదను!
తెలుపుము వివరించి తీరుగా వాని
నా పూలబాణముల కలిపి వేసెదను!

నీ కష్టములను తెలిసి విని ధిక్కరించి
మోక్షమార్గమునకు మోకరిల్లుచును!
సంసార మార్గంబు సారంబు వీడి
యాత్మ దర్శనమున కలసినాడు?
ఇదె జూడు వానిని నేమి చేసెదనో!
సుందరీమణులచే సుకుమారమైన!
కడగంటిచూపుల కట్టువడ జేసి
సుదతుల బంధాల ప్రక్కగా జేతు!

పతిశీల! పతివ్రత! పడతి గోరితివ?
యటులైన పనియు నా యనలిత శక్తి!
సిగ్గు లజ్జలు వీడి సింగారములతో
నీ దాసియై వచ్చు నను స్వీకరింప!

సురతాపరాధాన సుడివడి తంచు
బాదములంటిన బలుకక యున్న!

నిను తిరస్కృతిజేత నీరస బఱచు
కోపన యెవ్వాని జూర్ణిజేర్తు మనుమా!
ఆ సుదతి నా పూలయమ్ముల గురిని
చిగురు సెజ్జలకు నే జేర్తు వేగ!

ఓవీర! ఓ ధీర! ఓ సురనాథ!
విశ్రాంతి గొనవమ్మ! వీర స్వజనుని!
అలరి నీ దయచేత నాశీర్వదింపు
నీ పగవాని నే నీరస బఱతు!
దైత్యకాననములో దాగియుండినను
భయపడునట్లుగా బాధింతు వాని!
నీకు మాత్రము గాదు నీరజ ముఖుల
స్ఫురితాధరములకుం సుడివడ జేతు!

కుసుమాస్త్రితను నైన గోటిదిని నైన
నీ యనుగ్రహమున నిఖిలంబు గెలుతు!
ఒక్క వాసంతుని యొప్పు సాయమున
నలరి పినాకిని హస్త్రాన దాల్చు!
హరునైన యెదిరింతు నబ్బము గాదు!
నితరులు లెక్కయా? యే ధనుర్ధరులు!

హరు నిబ్బరమునైన యారి గెల్తునని
బలికెడి మదనుని గారవశ్యమున!
మనసున గోరిక మతికి మూర్తి గట్టి
అవతరించిన యట్లు నా సురేంద్రుండు!
మది బుల్కరించుచు మధుర భావనను
పుష్ప ధన్వునితోడ బొలుపుగా ననియె

నీవు బల్కిన దంత నిక్కంబు నిజము!
నాకు రెండస్త్రములే నయముగా విజయము!
ఒకటి వజ్రాయుధ మొక్కటి నీవు
ఈ యాయుధములచే నే నిల్చియుంటి!
తాపసు [illegible] తత్త్వవేత్తను
నీ మహా యాయుధ మెందును గాదు!
నీవన్న నో! సఖా! నిఖిలము నోడు!
సర్వతోముఖమైన సాధన మీవు!

నీ సత్త్వ మెఱుగుదు నీ మహా బలము
నా సముండవు గావ నయముగా నీపై!
గురుభార మంచెద గూర్మి సేయగను
భూభార నాశక భూరి కార్యమును!
జూచియే గాదటే! సురుచిరంబైన
శేషుని బాన్పుగా జేకొనె హరియు!

ఓ సఖా! మన్మథ! నీవుడె బల్కితివి!
వారు నిబ్బరమునైన [illegible] సంతసిలగ!
దేవ కార్యము నీవు దీర్చగా నిపుడె
పూనికొన్నట్లయ్యె బోలుపుగా నీవు.
దైత్యుల బాధల దపియించుచున్న
దివిజుల గోర్కెను దీర్పు! నా వినతి!

దైత్యుల గెలువంగ ధర్మంబు నిలుప
శివతేజ ముత్పన్న సేనాధిపతిని!
గోరుచు నున్నారు గూర్మి దేవతలు
ఆ మహాశివు డిప్పు డాత్మ సంయమము

పూసియున్నాడిదె బోలుపుగా నీవు
నీపూల బాణాల నిలుపు మాలిని!

ఆ హిమవంతుని యదు పుత్రికను
ఉత్కృష్టమౌ ... గూర్చ మహా శివునకు!
నిష్ఠురాలిని జేయు కష్టంబు నోర్చు!
హరుని తేజోప్రతిమ మారి ధరింప!
పార్వతి మాత్రమే భరియించు శక్తి
యని బ్రహ్మ జెప్పగా నందఱు వినరె!

కొండ పైభాగంబు గూర్చుండి శివుడు
దపమునందే నాడు దిరగని నిష్ఠ!
హిమవంతు నాజ్ఞచే నిత్యము గిరిజ
సేవించుచున్నది శివుని శుశ్రూష!
నాడు వేగులవారు నాకు యున్నారలు!
జెప్పగా వింటిని! చెవులార నిజము!

ఓ సఖా! తెలుసుము! నా మాట వినుము!
దేవ కార్యమును జేయ దీక్ష గైకొనుము!
ఆ శైలపుత్రి చేత నగు కార్యమైన!
నీకు కర్తవ్యము నిందు వే తెమ్ము!
బీజాంకురంబులు బెంపొంద భువిని!
జలమానసర మున్న సంగీతి పికవా!
నీ పూల బాణాల నింపు శోభలను!
ఈ కార్యమును దీర్చి యింపౌన గూర్చ

దివిజుల కష్టాలు దీర్పంగ నీవు
దేవ కార్యము జేయ వేడంబు వెలుగ!

హరునిపై పూవుల బాణములు [illegible]
వెడలుచు నుంటివి విమలాస్త్రములను
నీదె భాగ్యముగదా నీవె ధన్యుడవు!
అనితర సాధ్యమౌ యత్నమందె దీక్ష!
సాధారణంబైన సహజ కార్యములకు
బుడమిని శక్తి కీర్తి బొందుచున్నాడ
ఘన కార్యములు జేయ గలుగదా కీర్తి?
ఘనులు జేతురు ఘన కార్యముల్ భువిని!

వేడుచుండెడి వారు వినుము! దేవతలు
ముల్లోకములకును మోదమౌ కర్మ!
నీ బాణ మున్నదో నిండు సాత్వికము!
నీ కార్ముకము మన్న కీర్తిదే సాటి!

ఈ వసంతుడు నీకు ఇష్టుడౌ సఖుడు
నీకు సహాయుడై నీతోడ నుండు!
అగ్నికి దోహదగా నా సమీరణుని
ప్రేరణ జేయుచు శోభించి బంపరా?
దివిజుల కార్యంబు దీక్షగా జేసి
మన్నన నేయుము మహి నాదు మాట

అని వల్కె నింద్రుండు నా మన్మథుండు
'సరులనే' యన వల్కె నతి వినయమున!
దేవ కార్యము జేయ-దివిజులు మెచ్చ
ప్రభునాజ్ఞ గైకొని బంటులు దేరంగ!
ఐరావతము జలచు హస్తంబు తోడ
సుర రాజు దీవించె సుందరంబుగను!

అంత నా మదనుడా సతి సోయగమున
ప్రభు దీవెనల నంది ప్రభలు జిందుచును!
సఖుడు వసంతుండు సతి రతీదేవి
శంకతో వెంటను జనుదేర గాను!
ప్రాణంబు వోయిన ప్రభు కార్యసిద్ధి
జేయు సాహసముతో జెలు వగప్పనను!
హిమ పర్వతంబున నింపుగా నున్న
స్థాణ్వాశ్రమమునకు జయ్యన వచ్చె!
ఆ శివాశ్రమమున యిల వసంతుండు
తపసుల దపమును దగ ప్రతికూల
మైన తన నిజరూపు నలరంగ దిశలు!
మదనుని కార్యంబు మదియందు దలచి
చివురుల బూవుల జెన్నారుచుండ
గొండంత వ్యాపించె గోటి యందాల!

వాసంతు డావిధి వన్నెలజింద
వాసంత ఋతువును నలువుల జిందె.
ఉత్తరాయణమును నుదయంబు నందె
దక్షిణ పవనముల్ దరికొని వీచె!
చిగురుల పూవుల చిత్రముల్ వెలసె
తీగెలు పొదలను దీర్చె సొంపులను!

ఆ వసంతుని సృష్టి యతి విచిత్రంబు
నవ చూతి బాణంబు లావణ్యముగను!
పల్లవాంకురములు బత్రముల్ గాగ
తుమ్మెద బంక్తులన్ దోరకంగ జేసి!

మదను నా మాక్షరాల్ మర్మముగ జెక్క
ననిపించు జిత్రమును నందాలు జెంద!

ఆ యశోకము బూచె యారి శోభలను
నవ పల్లవములను నవ పుష్పములను!
పారాణి యందెల బాద తాడనము
దోహదమే లేక దోలుకాడుచుండె!
నవ వసంతము రాగ నవరాగ రుచుల
నా యశోకము బూచె యతి సువాసనల!

వాసంత ఋతువున వన్నెలం జిందు!
కర్ణికారము బూచె గనుపియ ముగను!
వన్నెలా యధికము! వాసన జిన్న!
మనసున ఖేదంబు మసలుచు నుండు!
ధాత్ర స్సృజనమున దగ నెందు జూచ
నెద్ది యో లోపంబు నద్ది నట్లుండు!
అవికాస భావము నతి యొప్పెనైన
చంద్రవంకల శోభ జిందుచు నుండు!
మోదుగ పుష్పాల మురిపాల జూడ!
మనసున మంజుల భావముల్ వెలయు!
ఆ వసంతుని తోడ నా వన స్థలుల!
నఖక్షత లందిన నవ్యతల్ దోచు!

తుమ్మెదల్ రాగాలు దూలి పాడగను!
తిలక పుష్పము బూచె దీయగా లతల!
బాల సూర్యుని భంగి బ్రభలు జిందుచును!
లత్తుక రాగాల లావణ్య మొప్పె!

మామిడి జిగురించి మధురిమల్ దొలుక
వాసంత లక్ష్మికి వన్నెలు జిందె!
తీంగె బుష్పములు గూడి చెలంగించు సయ్యొ
నా్రము పల్లవ రుచి యుక్తరంబు నయ్యొ!

వాసంత రాగాలు వన్నెలన్ జింద
నుత్సాహ మదమున మరికెంపు లేఘ్యు!
ప్రేంకణ కీకలం గుటుంకాల పూలు
పుష్పాళిల్ రాల్చుచు బొసగె నా వనము!
దృష్టి కాలము గాగ విరిగి జూచుచును
రాలిన పూల రనరన ధ్వనుల!
గాలికి యెగసేగి మా తేటి తేట్పు
సహమాంతి భాసించె నయ్యారముగను!

మాతాంకురంబులన్ సుష్టుగా మేసి!
మధుర కింతములను మనసులు జింది!
ప్రణయ కలహంబుల బరిహరించుటకు
బుంస్కోకిలలు పటు బొల్పగా బాడె!
మన్మథు నాజ్ఞ యో మదమని బలుకో!
యున్నట్టులుండె యతి సుందరముగ

మంచు పొడ్రుటచేత మధువసంతమున
యూ హిమసగ రాజ యందాలు జిందె!
కింపురుషాంగనల్ కెంపుల బూయు!
ముఖమున పెదవుల మోహానమైన!
కుంకుమ బూతేన్ గూర్మి విహవంగ!
బాంగార వర్ణంబు బ్రభసించె వంతె

మకరికా పత్రముల్ మధురిమల్ నిండ!
స్వేదోద్గమము జేత జెరిగెను గొంత!

ఆ స్థానవనమున యలరి యున్నట్టి
తాపసుల్ ఋషులును దగ మౌనివరులు!
ఈ యమకాంత మెందు నీ వసంతము
మనసున బుట్టించు మధుర భావములు!
యట్టి బ్రాహ్మణులుగా నలు నిరోధించి
స్థిరముగా నుండిరి ధీర చిత్తములు!

ఆ పుష్పధన్వుండు నా రతిం గూడి!
పూల బాణముల నెత్తి బోవ్వగా రాగ!
స్థావర జంగమ సకల మిథునంబు
ప్రేమ రసమున మూలె ప్రీతి యుప్పొంగ!
శృంగార భావముల్ రంజుగా నవ్వు
క్రియతో ప్రకటించె క్రీడల గూడి!

పూతేనియల తోడి బొలుపుగా నున్న
మందార పుష్పమును మధుర పాత్రమున!
తుమ్మెద ప్రియురాలు నెమ్మదిం ద్రావ
యంతరం చేసు ప్రియ నానందముగను!
శాకుం వనసే దన్మయ మంది
యురమోపు గిన్నెల నారాకు ప్రాగిని
కృష్ణసారం బంత శృంగార మొప్ప
శృంగముతో గీతి నంగ రాగమున!

కొలనిలో నున్న యా కూర్మి కరేణు
బంగజ రేణువుల వాసనల్ జిందు!

గండూష జలముల గజముల కిచ్చె
వలపు జూపులు జూపి వన్నెలం జిందె !
చక్ర వాకంబుకు సగ మాహరించి
తామర తూటిని సఖుకు కందించె !
అనురాగములచేత నా ప్రియురాలి
జక్కిలి గింతల దన్మయము జేసె !

శ్రమవారి బిందువుల్ సఖమోము పైని
మకరికా పత్రాల మాధురిం జెలుప !
పుష్పాసవంబుల బొలుపుల జిందు
ఆఘూర్ణితంబులౌ యలరు నేత్రముల!
కిన్నెరి మీటుచు గీతము బాడ
సఖియ మోమును జూచి సరసత జిలుక !
ఆపలేకను ప్రేమ యలరి కిన్నెరుడు
చుంబనం బొనరించె జూలం గొనుచు !

పూగుత్తు లనియెడి పొలుపు బాలిండ్ల
చిగురులను బెదవుల జెన్నొందు కాంతి !
వనలతాంగన లవుడు వలపుల జిందెడి
వంగిన గొమ్మల బ్రాలెను బ్రీతి !
వృక్ష నాయకులును విచ్చిన ప్రేమ
కొమ్మ లనియెడి దీర్ఘ కూర్మి బాహువుల !
కౌగిలింతల నంది కాంతల గూడి
యుయ్యాల లూగెను వయ్యారముగను !

ఆ వసంతము నందు నా మహేశ్వరుడు
అప్సర గీతము లాట పాటలను !

ఆత్మానుసంధాన మాసక్తి మునిగి
వినిపించు కొనడాయె వేడుక బడదు!
ఆత్మానుసంధాన యోగీశ్వరులకు
స్వాధీన చిత్తులౌ సాధు పురుషులకు!
అంతరాయము గల్గి నగచాల్లు బడరు
నియమ నిగ్రహముల నీతి గోల్పోరు!

ఆ శివాశ్రమ మందు నా లతా గృహము
ద్వార మందున నిల్చి యరసి ప్రమథులను!
బంగారు బెత్తము బట్టి నొక చేత
కుడిచేత తర్జని గొమరొప్ప నెత్తి!
చాంచల్యమును వీడి చపలత మాని
శాంతి వహింపంగ సైగను జేసె!

ఆ నందికేశ్వరుడు నటుల శాసింప
ప్రమథులే కాదు వన ప్రాణి కోటియును!
కదలదు వృక్షంబు గలికి తుమ్మెదయు
ముని సంఘ మంతయు మునిగెను శాంతి!
కోకిల బలుకదు కులుకదు నెమ్మి
ఖగసమూహం బంత కలకల మానె!
చిత్రకారుడు వ్రాయు చిత్రంబు బగిది
ఆ వనం బంతయు నటు మారిపోయె!

శుక్ర గ్రహంబును సూటిగా బోయి
పయనం బొనర్పంగ భయపడు రీతి!
ఆ నందికేశ్వరు నటు వేగ దొలగి
పక్క ప్రక్కల నున్న ఫలపుష్ప తరుల!

పుష్ప ధన్వుడు దాటి బోలుపొంద జూచె
ధ్యానాస్పదుండైన తన భూత పతిని !

అటు దేవ దారుల నలరు వేదికను
బఱచిన శార్దూల చర్మంబు మీద !
సంయమి స్థితిలో దగిమున్గి దేలు
యాశీనుడై యున్న యా కృత్తివాసు !
ఆనంద మూర్తిని యా పరంజ్యోతి
ఈశ్వరు ! పరమేశు ! జగదీశు ! శివుని !
చావు దగ్గఱకొచ్చి తన కబ్బిగు
మదనుడు బొడగాంచె మహనీయ జ్యోతి !

వీరాసనమునందు విమల భావమున
కరముల దొడలపై గ్రమ్మన దాల్చె !
ఆశివు గరములు నలు సొంపులూరి
దామర పూవులు దగ బూచినట్లు !
ఆ పరమేశ్వరు ! నా సదాశివుని
పంచ బాణుండంత గాంచె గన్నులను !

కాల సర్పంబుతో గట్టత్త బడిన
హర జటా జూటంబు నలరె కాంతులను !
అక్షసూత్రము జెవి నలరారుచుండి
వింత తేజసున వెదజల్లు చుండె !
నీల కంఠము లోని నిగ్గులను దొణుకు
లేడి చర్మము దాల్చి లీల యోగమున !
అలరెడి పరమేశు నా సదాశివుని
బంచ బాణుం డంత గాంచె కన్నులను!

కాంతి నైశ్చల్యంబు గను గ్రుడ్లు భయము
కను బొమల్ స్థిరములు కంటి రెప్పలును!
అరమోడ్పు కనులను విరియు కాంతులను
గ్రింది ముఖంబున జిందెనో యనగ!
ముక్కున లక్ష్యంబు ముడివెట్ట బడిన
యోగము నందున్న యోగీశ్వరాత్ము!
ఆ పరమేశ్వరు నా సదాశివుని
బంచబాణుం డంత గాంచె గన్నులను!

మెఱుపు లుఱుములు లేని మేఘంబు వలెను
అలలు దోల్కని నీటి కొలని భంగిగను!
నిర్వాత స్థానమున నిశ్చలం బయిన
దీపంబు మాడ్కిని దేజరిల్లుచును!
ప్రాణాది వాయువుల్ బట్టి బాధించి
ఆత్మసంయమమున నలరి యున్నట్టి!
ఆ పరమేశ్వరు నా సదాశివుని
బంచబాణుండంత గాంచె గన్నులను!

నేత్ర మధ్యమునుండి నిడివిగా జనుచు
బ్రహ్మ కపాలంబు పైకేగి యెగసి!
జ్యోతి ప్రవాహముల్ కాంతి వ్యాపింప!
శిరము తేజంబు జిందగా నపుడు!
తామరతూటి దారము సున్నితంబు
బాలచంద్రుడు గూడ వాడె ననిపించు!
అట్టి దపసున యున్న యా సదాశివుని
బంచబాణుండంత గాంచె గన్నులను!

నవరంధ్ర ద్వారముల్ నయముగా గట్టి
మనసును హృదియందు మహిత సమాధి!
నిలిపి క్షేత్రజ్ఞు లతి నిర్మల భక్తి
యే నాశరహితుని యే పరమాత్ము
తెలిసికొంచుందురో తేట తెల్లముగ
యట్టి యా పరమాత్ము నవలోకనమున!
నన్నట్టి యాహారుని యున్నతోన్నతుని
బంచభాణుం డంత గాంచె గన్నులను!

అట్టి యా పరమేశు నా త్రిలోచనుని
గనఁ గొని మదనుండు గటగట వడియె!
చూపె శక్యముగాక జూడ్కులు జలింప
భయమున వడకుచు బట్టు దప్పుచును!
శరచాపములు చేయి జారినం గూడ
తెలియకపోయెగా గలయంగ మనసు!

తన మనోధైర్యముల్ దగ వ్యర్థములుగ
వీర్య దేజంబులు విగతమై పోవ!
సౌందర్య గుణముచే నందముల్ జింద!
తన నాదుకొనగ దా దరలివచ్చినదా!
వనదేవతలు వెంట ననుసరింపగను!
సకల లోకేశ్వరి సౌందర్య రాశి
ఆ పార్వతీదేవి యచటికిన్ రాగ
బుష్పధన్వుండంత బొలుపుగా గాంచె!
కెంపుల శోభల సొంపిల్లు చుండ!
నా యశోకపు బూలు నలరారె గురుల!

బంగారు కాంతులు బొంగారుచుండు
కర్ణికారము జేరె కర్ణంబు లందు
ముత్యాల శోభల మురిపెముల్ జిందు
వావిలి బూదండ యొప్పె హారముగ!
వాసంత ఋతువున వనముల విరియు
బూవుల ధరియించి పూబంతి వోలె!
పరమేశు సన్నిధికి పార్వతీ రాగ
పుష్పధన్వుండంత బొలుపుగా గాంచె!

స్తన భారమున బహు సరసత నొప్పి
అరుణార్క రాగముల్ సతిశయం బొప్ప
వస్త్రముల్ ధరియించి వయ్యారముగను
పూలగుత్తుల బర్వ బొలుపుగా నొంగి!
చిగురుల యందాలు చిత్రముగ వెలసి
లాలిత్యగతి బోవు లతయేమొ యనగ!
పరమేశు సన్నిధికి పార్వతీ రాగ
పుష్పధన్వుం డంత బొలుపుగా గాంచె!

పార్వతీదేవి కటి విరిసిన పూల
పొగడ దండను జూడ బొలుపుం జెందు!
స్మరుని బూవింటికి సంధింప బడెడి
మఱియొక మౌర్వి యన నుహిం గోచరించు!
మాటిమాటికి జారి మాధుర్య మొలుకు
అవలంబమానమై యలరు సుందరిని!
పరమేశు సన్నిధికి పార్వతీ రాగ
పుష్పధన్వుం డంత బొలుపుగా గాంచె!

సురుచిర నిశ్వాస సుందరత గోరి
బింబాధరము జెంత బ్రీతి జరించు!
సంభ్రమ మగుదృష్టి సరసలోలతను
నసలెడి తుమ్మెదను మాటి మాటికిని
లీలార వింఢంబు లీలగా విసరి
వారించు చున్న యా వనిత కల్యాణి!
పరమేశు సన్నిధికి బార్వతీ రాగ
బుష్పధన్వుం డంత బోలుపుగా గాంచె!

రతియైన సిగ్గువడు లావణ్యమూర్తి
సర్వాంగయముల సౌందర్య మొప్ప!
అందాల రాశియా నేరు బార్వతిని
మదనుండు జూచి తా మది నిశ్చయించె!
దుర్జయుండైన యా శివుని కార్యమున
తన గార్యసిద్ధిని దగు నాశ జెందె!

ఆ పార్వతీదేవి యా శైల తనయ!
కాగల పతియైన కల్యాణమూర్తి!
ద్వారప్రదేశమును దరిజేరె నంత!
వీక్షింప సాగె నా విభుని యాజ్ఞలకు!
పరమాత్మ యనుపేర బరగు నా జ్యోతి!
యాత్మను దర్శించి యానంద మయుడు
యోగము జాలించె యోగీశ్వరుండు!
తపసును జాలించె తగ నీశ్వరుండు!

బంధించి వాయువున్ బరగ నా శివుడు
తపసున నున్నపుడు దగ దేలికగను!

తన ఫణాగ్రముల తో ధర మోయుచున్న
ఆ యాదిశేషుడు నా సహస్ర ఫణి
ధరను మోసినవాడు నాగసంత శివుడు!
దపసును పీఠంగి దగ కట్టమాయె !
శివునను సుచ్ఛ్వాస నిశ్వాసములను
వీరాసనము వీడె వేడుక మీర!

నాగభూషణునకు నందికేశ్వరుడు
వందనంబులు జేసి జెంది వినయంబు
శుశ్రూషకై వచ్చె సుమతి యని పలికె!
బలునిగా గనుసన్న జలికె నీశ్వరుడు
ఆ నందికేశ్వరుడు నా శైలసుతను
యనుమతించెను లోని కఱుగ శుశ్రూష !

ఆ పార్వతీదేవి యా సఖీజనము
చిగురులు వాసంత చిత్రములైన !
తోరంబు గిరిజ దా గ్రుంచిన పూలు
నా పరంజ్యోతికి యా సదాశివునకు!
పాదసన్నిధియందు ప్రణాముల మొక్కె
వెదజల్లినా రఘుడు వేడుక మీర!

పార్వతీదేవియు బరగ నా భవుకు
ఆత్మపదసార మర్పించె నప్పుడు!
నీలాలకము లందు నిండు శోభను
నవకర్ణికారంబు నయముగా జార
కర్ణమం దుంచిన కాంతి పల్లవము
జారునటు వంగుచు దర్శించి మొక్కె !

మ్రొక్కిన శైలజన్ ముదముతో శివుడు!
నాశీర్వదించెను నలరి శుభదృష్టి!
"సవతులు లేనట్టి పతిని గమ్మంచు!
ఉత్తమ పతిదేవు నొందుమా!" యంచు
ఆమాట నిజమాయె నటులె యాగాధ!
మహితాత్ములగు వారి మానితంబైన
వచనముల్ వృథగావు వశ్య వాక్యములు!
బరగ సత్యము లౌను బాటిల్లు ధరను!

పూలబాణము నేయ బూని మన్మథుడు
నెదురు జూచుచునుండె వేడ్కమీర!
అగ్నిబడి మిడుత దా నంతమౌ రీతి
పోగాల మొచ్చిన పురుషుని వోలె!
పరమేశ్వరుని యొద్ద పార్వతి యుండ
గమనించి మదనుడు గ్రక్కునన్ శరము
ఎక్కువెట్టిన వింటి నింపుగా మార్చి
మాటిమాటికి ముట్టె మది దొట్రువడగ!

మందాకినీ యందు మెండుగా బూచి
వికసించు దామర విత్తులం దెచ్చి!
సూర్యకాంతుల జేత శుష్కింప జేసి
యక్షసూత్రము జేర్చె యాశైల తనయ!
ఆలోక కల్యాణి యాగిరి పుత్రి
యా మహా తపసికి యాత్రిలోచనుకు
అరుణారుణములైన హస్తాల చేత
నర్పించె జపమాల నతిభక్తి తోడ!

ఆశ్రిత రక్షకుండా మహాశివుడు !
తాపశంబును గౌన దగ సమ్మతించె
అదె ! సమయంబని యా మన్మథుండు
సమ్మోహనాస్త్రము సమ్మోదముగను
విడువగా నుంకించి వేడుక మీర
తనవింట సంధించె తడబాటు వడుచు !

మదనుడా బాణంబు మఱివేయ నప్పుడు
హరుని ధైర్యమొకింత యట్టిట్టు లూగె !
చంద్రోదయారంభ సంద్రంబు మాడ్కి
గాలికి గదలెడి కలువపూ విధము !
బింబాధరోష్ఠయా నంబ మోమునను
తన విలోచనములు దన్మయంబందె !

ఆ సమయంబున యా శైల తనయ
శృంగార భావాన దులకించె నప్పుడు !
అప్పుడే పూచిన యందాల కడిమి
పులకించి నటులుగా బులకరించుచును !
సిగ్గుతో నిండియు నిగ్గు లొల్కుచును
బెదరిన కనుజూపు బేల తనంబు !
ముఖమున గాంతుల ముత్యాలు గురియ
తల నడ్డముగ ద్రిప్పె తరుణి యా గిరిజ !

అంతట నా శివుడా జితేంద్రియుడు
మనసు వికారమై మది చలించుటను !
తనకు దానే మది తన నింద్రియముల
తనవశమును జేసి తగ నివారించి !

ఈ చిత్త కల్లోల మీచంచలతకు
కారణంబును గన గలయంగ జూచె!

నాలుగు దిక్కుల నరయంగ శివుడు
ఒక ప్రాంతమున గనె నొకరంగ మదను!
కుడికంటి జిగిఱి గిదారుగా మట్టి
నారి నారించుచు జయగారమునను!
ఒంచిన భుజములు నొప్పగా నుండి
యెడమ కాలును వంచి మండలాకార
మునసున్న ధనువును నూదమున వంచి!
పూలబాణములను బోలుపుగా వేయ
ఊపిరి బిగబట్టి యుత్సాహ గరిమ
నుద్యుక్తుడై యున్న మదనుండు బోడమె!

ఆ త్రిలోచను డంత నా స్మరు జూచి
యతికోపమును జెంది యలరె క్రోధమున
తపసు సంపూర్ణ్యచే దగ వృద్ధి నొంది
కోపము దాపము గొమరొప్ప గూడి!
చూడశక్యముగాని జూపుక్కం తోడ
నతిభయంకరుడయ్యె నా త్రయంబకుడు!
మూడవ కంటిని వెడలె నగ్నులును!
జ్వాలలు మెఱుపులు గాల సర్పముగ!

ఓ ప్రభూ! ఓస్వామి! ఓ మహాదేవ!
ఆశ్రితరక్షణా! యానందమూర్తి!
శాంతింపు! శాంతింపు! శాంతింపు మనుచు!
ఆకాశ మందుండి యా దివౌకసులు!

పలుకుచుండగ నంత పంచబాణుండు
భవునేత్ర వహ్నిచే భస్మంబు నాయె!
మదనుని భార్యయా మాధుర్య మూర్తి!
ఆ రతీదేవి యుదంతయుం జూచి!
భర్త భస్మంబౌట భరియింప లేక
మూర్ఛ నందెను మోహంబు గ్రమ్మ!
భర్త్ర వియోగంబు బాధింపకుండ
సహకారమే మోహ మొప్పగా జేసె!

ఆ తపోనిష్ఠుఁడు నా త్ర్యంబకుఁడు
తన యోగ దపముల దగ భంగమనుచు
పిడుగు వృక్షము గూల్చి యడచెడి రీతి
మదనుని సమయించి పరుక్షణ మందె!
స్త్రీ సన్నికర్షంబు ఛేదించు నిచ్ఛ
బ్రమదులతో గూడ పరమేశు డపుడు
జనె నెటో దూరము గనిపించకుండ!
ఆ కొండ నొక చోట నలరె ధ్యానమున!

ఉన్నత శిరస్కుండు సర్వాధారకుడు!
తన దండ్రి కోరిక దగవ్యర్థమగుట!
తన యందచందముల తన మనోరథము!
భంగము లగుటచే భరియింప లేక!
ఈ యవమానంబు నీ పరాభవము!
తన చెలు లెదు టిట్లు దారసబడుట!
కడు సిగ్గుతో గౌరి కలతభావమున!
భవనాభిముఖియౌచు బయనమై పోయె!

రుద్ర కోపంబుచే యద్రిజ యపుడు
కలతను భయపడి కనులర మూసి!
చింత జెందుచు నున్న జిన్నారి జూచి
హిమవంతు డపుడు దా కౌమరిత జేరి!
చేతులం బట్టుక జేరదీసికొని!
దంతలగ్నంబైన తామర దూటి!
నైరావతము వలె నటు కొని పోయె!
దీక్షీకృతాంగుడై దిశ తన గృహము!

తృతీయాశ్వాసము సమాప్తము



శ్రీ గిరిజా కళ్యాణము

చతుర్థాశ్వాసము

పతి వియోగముచే రతీదేవి విలపించుట

ఆ మన్మథుని భార్య యారతీదేవి
యా త్రయంబకు జేత నటు తన భర్త!
భస్మమాటను గాంచి పడెను మూర్ఛలను!
నటు కొంతసేపటి కలరి తేరకొని
ఆ మహా సతి రతి యడలి గొంతెత్తి
నూత్న వైధవ్యంబు వెతను శోకించె!

మూర్ఛ దేరిన రతి మోహము బాసి
యువధానబరముగా నటునిటు గాంచె!
తన విలోచనములం దశదిశల్ బఱపె!
గనబడదయ్యెగా గాంతుండు మరుడు!
తన పతి గాంచగా దత్తర పడుచు
వేదనా శోకముల్ వెంబడింపగను!

ఓ జీవితేశ్వరా! ఓ ప్రాణనాథ!
-జీవించి యుంటివా? జీవంబు తోడ?
అని లేచి దుఃఖాన నాయాస బడుచు
కట్టెదుట గాంచెను కలికి యా ధరణి!
హరుని గోపానల నాహుతిం బొంది
పురుషాకృతిని యున్న బూడిద ప్రోవు!

మఱల నేలను వడి మది మోహమొంది
భూమిపై బొరలుచు భోరున రోదను!

ధూసర వర్ణంబు దూలు సంగముల
విరిసి వ్రేలాడెడి కురులతో గూడి!
ఆ శివాశ్రమ ప్రాంత మంతను గూడ
సముదుఃఖ భూమిగా సఖియ వే జేసె!

లోకోత్తరమునైన లోకాన లేని
సుందరంబైన నీ సుకుమార దేహా!
ఈగతి నొందెనా? యెట్టి చోద్య మిది?
హా ప్రాణనాథ! నిన్నరసి యీ విధము!
బ్రతికి యుంటిని నేను భాగ్యహీనతను!
కఠినులు స్త్రీలంద్రు గదా నిక్కువంబు!

నీరము లేకున్న నీరజం బెటుల
వేయి రేకలతోడ వికసించి మించు?
నీవు స్వార్థపరమై నిలిచి జీవించు
వదలి యన్నెటు బోతి వెదుకుదు నిన్ను?
ఆ స్నేహ మా భావ మా ప్రేమ లతను
ద్రుంపి వేసితివిగా దూత్రాలికలుగ!

నీకు నేనును నాకు నీవును గూడ
సప్రియంబులు గాని యక్కృతంబులును!
జరిగిన సంగతి జాడలు లేవు!
మఱియెందు కిట్టుల మమత బాసితివి!
నిను జూడ దుఃఖించు నీ రతి నిటుల
దపియింప న్యాయమా? దర్శన మీవ?

రాత్రి వేళలయందు రతివేళలందు
ఆనందమున దేలి యలరెడి యపుడు!

గోత్రస్ఖలితమున గోపంబు నంది
మొయి నూలితో నిన్ను మెలిచి పెట్టగను!
నల్ల గల్వను గొట్ట నాథ! నీ కనుల
బుప్పొడి పడి బాధ నొందిన మతిని
ఈ విధి నను విడి యెటకు బోయితివో?
యీ తప్పులిక జేయ నంక మన్నించు!

"ఓ రతీ! ఓ సఖీ! ఓ ప్రియా! వినుము!
నీవు నా హృదయమును గలిచి యుంటివిగ!"
అని బల్కితివి నాడు! ఆ మాట కల్ల!
మాసి పోతివి నేడు మమతల ద్రోసి!
ఆయుల నీకై పోన నాయువలె నేను
జీవించి యుంటిని జీవితేశ్వరుడ?
నన్ను రంజింపంగ నాథ! బల్కితివి!
యిది నీకు దగు నేమొ! యోజింపు కొనుము

నను శోకమున ముంచి నా ప్రాణనాథ!
పరలోకమునకు వే పయనమైతివిగ!
అనుసరించెద నిన్ను నాలసింపకనుగ!
నే విచారింప నఖ! నేను నా కొఱకు!
ఆ విధి వ్రాతచే నటుల వంచితులు!
సర్వ జీవులకునై సంతాప బడెద!
నీ యధీనము గదా! నిఖిల సౌఖ్యములు
జగతి గతేమాను? జనుల గతేమి?

రాత్రి జీకటులచే రాజ మార్గములు
ఘన మేఘ గర్జనం గలతల పడెడి!

కమనీయ ముఖులైన కాంతల వేగ!
ప్రియులను జతగూర్చి ప్రీతి పొదరిండ్ల
పంపెడి సాధుండు బరగ నింకెవరు?
ప్రియసమాగమముల బెంచువా రెవరు?

అరుణ నేత్రములను నటు నిటు ద్రిప్పి
మాటలం దొట్రిల్లి మాటికిం దూలు!
ప్రమదల యానంద వారుణీ మదము!
నిష్ఫలం బాయెగా నీవు లేకట్టి!
జగతి శూన్యముగదా సకల జీవులకు
నానా విలాసముల్ నటనలా గాద!

ఓ నాథ! నీ దేహ! మొంపిన గాథ!
సఖుడైన చంద్రుండు చలియించి మదిని!
తన వాల వెన్నెల తగ వ్యర్థ మనుచు
కృష్ణపక్షము దాటి క్రొంగ్రొత్త వెలసి!
తన కృశత్వంబును తెసదు దుఃఖముగ
గ్రమముగా నొదులుచు గలత నున్నాడు!

పసుపును యెఱుపును బాలు బంచుకుని
తోడిమతో గూడుక దోరంపు సొగసు!
పుంస్కోకిలలచేత బొలుపుల జిందు
రాగాల భావాల రసములం దేలు!
నవమాత ప్రసవము నాథ! నీ శరము!
మెవరి కార్ముక శర మికమీద నగునో!

నాథ! యీ యళిపంక్తి నయముగా గనుము!
యెడలుచు నున్నవి నటునిటు దూలి!

పలుమారు జేసితి బరగ నీ ధనువు!
నాతి కృతఘ్నమునను సదయముగా వీని!
దుర్భర శోకంబు దురపిల్లు నన్ను
ననుకరించెడి సఖ్యు నగపించు చుండె!

ఓ నాథ! తే తెమ్ము ఓ నాథ రమ్ము!
ఆ మనోహర దేహ సుఖముల ధరించి!
మధుర కూజితముల మత్తు గల్గించి!
ప్రేయసీ ప్రియులకు ప్రియ మొనగూర్చ!
కోకిలాంగన నిదే! కూరిమి మెచ్చ
రతిదూతి పదవిని సదయముగా నిమ్ము!

ఓ ప్రియా! ఓ సఖా! ఓ రతినాథ!
మధురమౌ స్మృతు లెట్లు మఱచి నే నుందు!
ఆ వేడుకొన్నటులు నా వందనములు!
కంపములో కూడు కౌగలింతలును!
ఆ రహస్య క్రీడ లా విలాసములు!
దలచిన నాహృది తల్లడ మందు!
శాంతి యెక్కడి దికని సౌఖ్య మెక్కడిది?
ఈ జన్మ దుర్ఘట మైన దింక నిక్క?

ఓ నాథ! యొకసారి యోరగా గాంచు!
నా యంగములయందు నవ పుష్ప రచన!
నీవుగా జేసితి వింపు సొంపులను!
సది యట్లె యున్నది యుండాలు జిలుక!
చారు సుందరము నీ సరసమౌ రూపు
కనిపించకున్నది కనులకు నెచట!

కఠినులు రక్కసుల్ గాద దేవతలు?
ఆలుమగలను జీల్చి యాటలాడుదురె?
ఒక పాదమందు నీ నొసర బారాశి
దీర్చగా నింతలో దేవతల్ బిల్చె!
దేవకార్యము దీర్చ ధీరత్వమునను
నెటు బోయితివో నాథ! వేగ రా రమ్ము!
దక్షిణ పాదము ధన్యతం గూర్చ
రాగర జితముగా రంజిల్ల జేయ!

ఓ నాథ! వచ్చెద! నొక క్షణ మాగు!
స్వర్గలోకము నందు జాణలౌ స్త్రీల!
వలచెదవుండ నే వచ్చెద నిదిగో!
నీ సుందరాంకాన నీటుగా నుందు!
సహగమనము నంది సరగున వత్తు!
అగ్ని మార్గము నందు నరిగ మునుముగ!

ఓ నాథ! ఓ స్వామి! యొక మాట వినుము!
అనుసరించియు నిను నైన నీ దాన
మదనుండు లేకుండ నెటుల రతీదేవి
క్షణము జీవించెనని జనులాడు కొనరె?
ఈ లోక నింద నే నెటుల భరింతు?
నీవు లేకుండ నే నెట్లుంటి బ్రదుక?

ఓ జీవితేశ్వరా! ఓ రతీ నాథ!
యూహా కందని గతి నొంది పొందితివి!
పరలోకమున కేగి భస్మమై యున్న
అస్త్ర మంచిన మెటు లరరి నే జేతు?

జీవ దేహంబులు జీర్ణ మాయె గద!
యీ స్థితి నొందితి వెందైన గలదె?

ఉత్సంగమున ధను వొక్కగా నుంచి
శరమును దిన్నగా జక్క జేయుచును!
వాసంతు దోడుత వక్త్ర లొల్కుచును
మధుర వాక్యములతో మాటలాడుచును
తికించి క్రీగంట దేలించు నన్ను
మధుర మూర్తి నిన్ను మరునెందు గందు!

నా హృదయేశ్వరా! నా ప్రాణనాథ!
నీ కార్యములకు నిందు దోసిలులు!
పూలను బంపించు పుణ్యవంతుండు
నీ కిష్టుడైనట్టి నీ ప్రాణ సఖుడు!
వాసంతు డెవ్వాడు వన్నెల రేడు!
కనిపింప డాయెగా గానంగ రాడు!
హరుని కోపాగ్నిచే నాహుతియైన
మదనుని గతి నొంది ప్రాగ్గెడు గద!

ఆ రతీదేవి యిట్లుగ శోకింప!
బరిదేవితారావం బవని జెవుల!
విషలిప్త ముఖములై వేయిబాణాలు
హృదిని గ్రుచ్చిన రీతి మది వంత నొంది!
వాసంతు డడలిచి వచ్చె వేవేగ!
ఆ రతీదేవిని యలరి యోదార్చ!

ఆ వసంతుని జూచి యా రతీదేవి
గొంతెత్తి శోకించె గోటి వేదనల!

ఉరమును మోదుచు నుద్వేగ గతిని
ధరణిని బొరలుచు దరుణి రోదించె!
దుఃఖితులగువారి దురపిల్లు మనసు
బంధు మిత్రుల జూచి బైకుబుకు లేచి!
తెఱచిన వాకిలిని బరుగున వచ్చి
అడ్డు లేకుండగా సంతాపం దొరలు!

ఆ వసంతుని తోడ నా రతీదేవి
భోరున నేడ్చుచు బొవగ నిట్లనియె!
చూడు వసంతుడా! సుకుమారుడైన!
నీ మిత్రు స్థితిగతి నిలిచి యొక్కింత
పారావతము రంగు భస్మముం గనుము!
గాలికి నెగురుట గంటివా యెదుట?

ఓ నాథ! యిటు జూడు! నొసగు దర్శనము!
ఇదె మాధవుడు గను మిష్ట సఖుండు!
నిను జూడ నాసక్తి నిలిచి యున్నాడు!
వతసినైనను గను మాసక్తి తోడ!
క్షణికములై యుండు నతి చంచలములు!
బరువుల స్నేహంబు పొలతుల యందు!
మెలివడు త్రాడుగా మిత్రుల యందు
స్థిరముగా నుండును ధీరత మెఱసి!

బిసతంతువుల నారి ప్రియమొప్ప గలిగి
కోమల కుసుమముల్ నిను బాణములు!
అట్టి నీ ధనువుకు నఖిల లోకములు
యాజ్ఞానువర్తులై యణగి యుండెడివా!

హా నాథ! యట్టి నీ యతుల శక్తికిని
గారణ భూతుడై గదు స్నేహ రక్తి!
నీ పార్శ్వ వర్తియై నిలుచు వాసంతు
నతని కైసను నిమ్ము నలరి దర్శనము!

ఓ వసంతా! విను! మొక మాట యొకరి
నీ ప్రాణ మిత్రుండు నీదు చెలికాడు!
గాలి ప్రేటున సోలి తూలి దీపమ్ము
నారిపోయిన విధ మస్తమయమొందె!
తిరిగిరా డిక సుమ్ము! దేరి జూడు నను!
ఆరిన దీపమ్ము నా మన్మథుని కై
ధూమ మను దుఃఖాన దురపిల్లుచున్న
వత్తిగా నుంటిని వంది గుందుచును!

ఆ విధి చైదంబు నాశ్చర్యకరము
గాముని వధియించి గడగి నన్గాడ!
వధియింప కుండుట నొప్పెగా నేను
నగము జచ్చినయట్టి చాన నైతినిగ!
అనపాయమని ద్రుమ మాశ్రయ మంది
యున్న లే లతకూన నుద్వేగ గజము
ఆశ్రయ ద్రుమమును నటు వెల్లగింప!
తీగె కూలిన రీతి తీరాయె బ్రదుకు!

ఆ పంచ బాణుతో నలరి నే గూడ
మరణించితిని గాన మాధవ! వినుము!
కావున తదుపరి కార్య మూహించి
నా చితి జేర్పుమా! నయముగా నీవు!

అగ్నిప్రవేశంబు నాకన్న మేల?
అగ్ని కార్యము జేసి యాహుతి నిమ్ము!
పతి బతి జేర్పంగ జితిని వే జేర్చు!
బంధు కృత్యము దీర్చు బరగ వే దయను!
చంద్రునితో జను జారు చంద్రికయు
మేఘముతో బాటు మెఱుపు నశించు!
ప్రమదలు జనుచుంద్రు పతిమార్గ మందు!
అందఱి కిది తెలియు నవివేకులకును!

తెలియు నందఱి కిది తేట తెల్లముగ!
ఇదె జూడు! ధరణిపై నిగ్గు లింపారు
ప్రియగాత్ర భస్మంబు ప్రేమ మీరగను!
నా శరీరము నంత నలరి బూసికొని
సుందరంబై నట్టి సుకుమారమైన
చిగురుం బాన్పున జేర్చినట్టుగను!
నా చితాగ్నుల యందు నలరి యుంచెదను!

ఓ పూల వాసంతి! ఓ ఋతురాజ!
ఓ సౌఖ్య! ఒకమాట! యొప్పుగా వినుము!
పూలపాన్పులు మేము బొసగ గూర్చుటను
సాయంబు జేసితి సరసత నాడు
అంజలితో నేడు నర్థించు చుంటి
అగ్ని శయ్యను గూర్పు మతి శీఘ్రముగను!

వేగ నా చితియందు నగ్ని నర్పించి
దక్షిణ వాయువుల్ తగ వీచు నట్టుల!

చేయుమా! వాసంత! చెప్పగా నేల?
నీ ప్రాణ మిత్రుండు నీ ప్రాణ సఖుడు!
క్షణమైన నన్వీడి చక్క నుండడని
తెలియుగా వాసంత! చెలికాని మనసు!

ఇంతియే కాదయా! యింకొక్క మాట!
యీకోర్కె దీర్చుమా యిష్టమిది మాకు!
నా చితి నగ్ని యిడి నయముగా నీవు
నొక జలాంజలి నిమ్ము నొప్పగా మాకు!
పరలోకముల యందు బరుగు నీ సఖుడు!
అవి భాజ్యముగ ద్రావు నలరి నాతోడ!

అంత మాత్రము కాదు! యాలింపు వినతి!
బరలోక విధులను బాటించు నపుడు!
పిండోదక క్రియల బొందుగా మాకు
చిన్నారి చిగురుల జట్టి బూవులను!
ఆమ్ర పూ గుచ్ఛంబు లతి ప్రేమ నిమ్ము!
నీ సఖు రుచు లేవొ నీకునుం దెలియు!

అటుల శోకించెడి యా రతీదేవి
దేహ త్యాగమునకు దివిరి పూనుకొనె!
వినువీథి యందుండి వినవచ్చె నంత
యశరీర వాక్యము లలరించు రీతి!
మడుగెండి తడబడు మత్స్య కన్యకలు
తొలకరి వానలం బులకించు రీతి!

ఓ సతీ! ఓ రతీ! యోర్పును వహింపు!
శోకంబు మానుము స్రుక్కకు మదిని!

నీ భర్త జీవించు నిజముగా నమ్మూ!
మిడతగా నెగురుచు మిలమిల నాడీ!
హరుని నేత్రాగ్నిని నాహుతిం బొందె!
కలికిరో! తెలిపెద కారణ మేమొ?

ఆనాడు మన్మథు డా ప్రజాపతిని
బూల బాణంబుల బులకింప జేసి!
కూతుపై మోహంబు గూర్చినా డకట!
అదను గని యా బ్రహ్మ యాగ్రహం బంది!
శపియించె నీ పతిన్ శంకరు కంటి
మంట మాడు మటంచు మదను డిట్లయ్యె!
చేతులారగ జేయు జెడు కర్మ ఫలము
ననుభవింపగ దీర దనుమాన మేల?

మదను శాపము దీరు నద నెప్పు డనుచు
నా ప్రజాపతి ధర్మ డడిగ నా బ్రహ్మ!
పార్వతీ దపమున శర్వుండు మెచ్చి
పరిణయ మందునో విరియును శుభము!
మదనుడు సుఖ మొందు మతి రతిం గూడు
బోయిన దేహంబు బొందును మరల!
అలరి జితేంద్రియు లంబుధరములు
కోప ప్రసాదాల కూడలి కాద!
నామరూపము లేక నశియింప జేయు
ప్రేమతో గాపాడ ప్రియములు గూర్చ
ఉరుములు మెరుపులు పిడుగుల్ రాల్చ
అమృత జలంబుల నాహ్లాద బరుప!

ఆనాడు జరిగిన యాగాథ నంత
యాకాశవాణి దా నలరి బల్కినది!

ఓ రతీ! కల్యాణి! యోర్పును వహింపు
మదనుడు జీవించు మది శోక మొదలు!
నీ శరీరంబును నిండు ధైర్యమున
గాపాడు కొనుమమ్మ! గలుగు శుభమమ్మ!
ఎండకాలము నందు నెండిన నదియు
వానకాలము నందు వరదలై రాద!

శుభవాక్యముల నిట్లు సుదతి నా రతిని
మరణ ప్రయత్నంబు మళ్ళింప జేసె!
అదృశ్య మాయె నా యాకాశవాణి!
ఆ వసంతుం డంత నలతి ధైర్యమున
సురుచిరార్థము లైన సుందరం బైన
స్మరుసతి నోదార్చె సరస వాక్యముల!
పవలంత చంద్రకళ బలు కళల్ మాసి
రాత్రి రాకను నెట్లు రంజిల్లు చుండు!
అటుల నా పతిశోక యా రతీదేవి
కుమిలెడి మనసుతో గ్రుంకు శోకమున!
ఆపద దొలగుట కా శుభోదయము
వీక్షింపగా దా నిరీక్షింప సాగె!

[చతుర్థాశ్వాసము సమాప్తము]

శ్రీ గిరిజా కళ్యాణము

పంచమాశ్వాసము

పార్వతీదేవి తపసునకు బూనుకొనుట

ఆ త్రిలోచను జేత నా మనోభవుడు
దగ్ధమౌటను గాంచి తన మనోరథము!
భగ్నమౌటను గౌరి భరియింపలేక
నిందించుకొనె! తన యందచందముల!
సహజమే గుణరూప సౌందర్య ఫలము
గోరిన వల్లభు వరియించు టేగ!

అంత నా గిరిపుత్రి చింతలం బాసి
యపురూప సౌందర్య మాత్మ దా గోరి!
తపసుచే బరమేశు దా వరియింప
దపమాచరింపంగ దగ నిశ్చయించె!
కానిచో నారీతి యనురాగ ఖనిని!
యా మహిమాన్వితు నందునా పతిగ?

ఆ గిరిపతి సతి యా మేనకయును।
తన పుత్రి పార్వతి తగ త్రయంబకుని!
తపసుచే వరియింప దగ నిశ్చయింప!
యది విని మేనక యావేశ బడుచు!
కూతురు వక్షస్థలిం గూర్మితో జేర్చి
మునివృత్తి మానుమం చనియె నిట్టులను!
"నా కుమారీ! పుత్రి! నా ముద్దు బిడ్డా!
తప మొద్దు! తప మొద్దు! తప మొద్దు! తల్లీ!

పూజింప దలచిన బూజింపు మమ్మ!
ఎందఱో దేవత లింట నున్నారు!
తపసుల కఠినమా తప సెచ్చటమ్మా?
గిల్లిన బాల్గారు తల్లి నీ వెచట?
అతి కోమలంబైన యా శిరీషంబు
భ్రమర పాదంబును భరియింపుగాని!
పక్షి పాదము వెట్ట భరియించు నెట్లు?
తప మొద్దు! తప మొద్దు! తప మొద్దు! తల్లి !"

ఆ రీతి మేనక యలరి పుత్రికను
దపసు మాన్పింపంగ దగ బ్రయత్నించె!
స్థిర నిశ్చయంబైన గిరిపుత్రి మనసు
వారింపగా నామె వశము గాదాయె!
నిమ్నాభిముఖమైన నీటిని మఱల
మళ్ళింప శక్యమా? మహి నెవరికైన?

స్థిరచిత్తురాలైన ధీర యా గిరిజ
తన కోర్కె నెఱిగిన తన తండ్రి కపుడు!
కోరిక ఫలియింప గొనసాగ శివుని
తపసు జేయంగను దగ నుండ నడవి!
దృఢమైన కోరిక ధీరచిత్తమును!
తన సఖిచే వార్త తండ్రికిం బంపె!

అంత నా హిమవంతు డలరి పుత్రికను
ధీర చిత్తంబును ధైర్యంబు మెచ్చి!
తపసు జేయంగను దగనుండ నడవి
ఆజ్ఞతో బాటుగా నాశీర్వదించె!

గౌరి శిఖరం బని గౌరవంబునను
మనచేత నేమను చున్నా నందు!
ఎచట జూచిన నెమిల్లింపుగా నుండు
నాకొండ కేగెను నా శైల తనయ!

అడ్డు పెట్టగ రాని యా గౌరి దీక్ష
యాకొంప శిఖరాన యా మహాదేవు!
ఆ భక్త వత్సలు నా పినాకిని
ప్రార్థింప సాగెను భక్తితో నతను!
తన మెడ గంధంబు దారాడు చుండు
ముత్యాల హారాలు మోదమౌ నగలు!
తొలగించి వేసెను బాలార్క ప్రభల
నారచీరలు గట్టె నయముగా నపుడు!

తపమున నున్న యా తరుణి శైలజను
జడలు గట్టెను కురుల్ నరస శోభలను!
భూషితాలకలతో బొలుపు జెందిన
యందాలు విరిసెనో యా మోము నేడు!
జడలు గట్టిన గూడ విడునది సొగసు!
నాటి సుందరములు నటనాలు సలుపు!
సహజమే! తామరల్ సరసుల యందు
దుమ్మెద బారుల సొంపునే గాదా!
శైవలాంగమున సరసతం గూడ
యందాలు జిందును నతి సుందరముగ!

ముప్పేటలను గల్గు ముంజె త్రాడపుడు
ధరియించె యుమ కటిన్ పరిసెను నగగ!

ఒరిసిన యపుడెల్ల యొడలు ఝల్లనఁగ
రోమాంచములతోడ నొప్పె నా గిరిజ!
ఆ ముంజి ద్రాటిచే నట కటి నొరసి
యరుణారుణ ప్రభ లందె శోభను!

ఆ లోక కల్యాణి యా శైల తనయ!
తపసున దామున్గె దన్మయము తోడ!
అధరోష్ఠముయందు నా లాక్షరసము
బూయుట మానెను బొలుపుగా నపుడు!
అంగరాగములచే నటు రొల్లు వడెడి
కందుకమును బూన నుండె మానినది!
లేత దర్భలు కోయు లే సూర్య కాంతి!
అక్షసూత్రమ్ము విడ దంగుళుల యందు!

చిన్నారి చిగురుల పొన్నారి శయ్య
బవళించు ననుయాన బడి జడరాలు!
పూవుచే నహితము బూను క్లేశమును
అట్టి యా సుకుమారి యలరు నీ నాడు!
బాహువు దిండుగా బరగ జేసికొని
నేలపైని బరుండు నేల గూర్చుండు!

సవిలాస చేష్టలున్ సవిలోల దృష్టి
తపవృత్తి కా రెండు దానవి దంచి!
మఱల నైకొనుటకు మాధుర్య మొలుక
నా రెండు వస్తువుల్ నటు దాచె నేమొ!
నన్నని తీగెలం దరన చేష్టలును
హరిణాంగనల యందు నా చపల దృష్టి!

అన్నట్టులున్నది యా శైల తనయ!
తాపసవృత్తిని దగ మున్గిపోయె!

తన తపోవనమందు దన యాశ్రమమున
బాలుపొందు తరులకు బూల తీగెలకు!
స్తన్యపానము వోలె దగ నీరు పోసి!
పుత్రవాత్సల్యముం బోలుపుగా బెంచు!
సంతానవతియైన తరువాత గూడ
తానుగా బెంచిన తరుల తీగెలను!
మురిపాలు జిందగా ముద్దుగా జూచు!
సుతప్రేమ మఱలదు సుతయు గూడ!

ఆ తపోవనమందు నా శైల పుత్రి
హరిణములను బెంచు నాప్యాయముగను!
నీవార దాన్యముల్ నింపుగా బెట్టు
అడవి ధాన్యంబుల నందించు ప్రేమ!
వెంటాడు హరిణము లంటు పాదములు
ఒడియందు గూర్చుండు విడని మచ్చికను
గిరిజయు తన కనుల్ హరిణ నేత్రములు
నౌత్సుక్యమున గొల్చు నలరి చెలి యెదుట!

స్నానాది జపములు సరసత నొప్ప
అన్న కార్యములందు నలసత లేక!
వల్కలంబులు గట్టి వల్లించు స్తుతులు!
అట్టి గౌరిని జూచి యరుదెంద్రు ఋషులు!
ధర్మ వృద్ధులయందు ధర్మ జ్యేష్ఠులను
వయసెన్న రాదన్న వచనము నిజమె!

ఆ పార్వతీదేవి యా తపోవనము
పరమ పావనతను బఱగి పెంపొందె!
గో-వ్యాఘ్రములు సఖ్య గూడి జీవించు
చిలుకలు పిల్లులు స్నేహంబు నుండ!
తరువులు తీగెలు తగ బూతోడ
అతిథి సత్కృతులచే నాదరించునుగ!
నవ పర్ణశాలను నయముగా నచట
యగ్ని కార్యముసేయు నాహ్లాద మొదవె!

తా గోరు ఫలమున దగనట్టి తపము
చాలదంచు దలంచె చాల యా గిరిజ!
కుసుమ కోమలమైన కూర్మి దేహంబు
సుకుమారతను విడి సుదతి వేవేగ!
కఠినమౌ తపము గడగి జేయగను
కృతనిశ్చయంబయ్యె సతి శైలతనయ!
కందుక లీలలన్ గష్టంబునందు
అట్టి పార్వతి నేడు నలసట లేక!
మునులకృత్తిని నేడు మోదంబు నంది
కఠినమౌ తపసుల కార్యంబు బూనె!
ఆ గిరిజ నేర్పులు నబ్బురంబు గద!
కాంచన పద్మంబు గాబోలు తనువు!
పద్మస్వభావంబు బాగ మెత్తనయు
గాంచన భావంబు గఠినమై నదియు!

గ్రీష్మంబు గురియు నా గ్రీష్మకాలమున
పంచాగ్ని దపమును బరగ జేసినది!

పలుదిశల్ వెలిగెడి జ్వలితాగ్ని శిఖల
కూర్చుండి పయముగా శిరము పైకెత్తి!
ఐదవ యగ్నిగా నా ముందు సూర్యు
తేజమున్ వీక్షించి తేజస్సునందె!

ఆ లోక కల్యాణి యా శివుఁ గొలిచి
నా మహో దపమును సలిపి జేయగను!
సూర్యుని కిరణాల సురుచిరం బైన
కనులకాంతులు నొప్పె గలిగి ముఖంబు!
నేత్రాంతముల యందు నెమ్మ నెమ్మదిగ
శ్యామల వర్ణంబు సరసత్వ మొప్పె!

ఆ దేవి శైలజ యట్టి యా దపము
ఘోరమౌ నియమముల్ గూర్మి పాటించె!
అడుగక లభియించు నా వర్ష జలము
చంద్రకాంతుల దేలు సాంద్ర శేఖలను!
ఆహారముగ గొని యా విధి నుండె
వన వనస్పతి వోలె యొప్పాలు గులికె

తపియింప బడినట్టి తప్తమై నట్టి
సూర్యకిరణాలచే శుష్కి యున్నట్టి!
తొలకరి వానలం బులకలం గలిగి
భూమాత యావిరుల్ పై లేచు రీతి!
పంచాగ్ని దపమున బరగిన సెగలు
పతితప్తమైనట్టి యా శైల తనయ!
బరగు దేహము నుండి పై లేచె నూష్మ
మా తేజ మంతట నల్లుకో సాగె!

తొలివర్ష బిందువులు దోరింపు భక్తి
తపసునందున్న యా తన్వి పార్వతిని!
కనురెప్పలం బడి కదలి యా చోటు
చెవుల బడి యంత హృదయముం జేరి!
మదియందు గల శివు మహనీయపు భక్తి
నభిషేకమును జేయ జరిగిన ట్లుండె!

ఆ వర్ష ధారల యా గాలులందు
దపము సేయగ బూనె తన్వి యా గిరిజ!
ఆశ్రమంబును విడి యాగ్నేయం బొదలి
బండరాళ్ళ వసించు బయలైన చోట్ల!
ఆ పార్వతీ దేవి యా ఘోర తపము
సాక్షులై యున్నట్లు సాంద్రమౌ శిలలు!
మెఱుపు తీగల తోడ మిలమిల మింట
గంటి జూపులతోడ గనుచున్న వనిక!

మంచు కాలమునందు మించుగాలులను
చల్లని రాత్రుల జలిగాలులందు!
నీటిలో నివసించి శిఖిశేఖరు శివుని!
తపము సేయగబూనె తరుణి యా గిరిజ!
అన్యోన్య మెడబాసి యా చక్రవాక
మిథునంబు లఱపులు హృదయంబు గదల!
చూచుచున్ రాత్రుల సుడివడి మనసు
కొంతకాలము గడిపె గొంత తపమిట్లు!

పద్మరేఖల వంటి పెదవులం గలుగు
బద్మ సుగంధియా పార్వతీ దేవి!

ఆ మంచు కాలమున యానీటి యందు
దపము సేయుచు నుండి దగయిట్లు లుండ!
హిమవృష్టి గ్రుంగిన పద్మ సంపదల
దరిగిన శోభలం దకవృద్ధి సేయ!
నీటికిం గూర్పగా నీవడ నేత్రి
తపము సేయుచు నున్నదని యనిపించు!

రాలిన జెట్టాకు రహి జీవనముగ
జేకొని దపమును జేసెటి విధంబు!
తాపస వృత్తిని దలకొను వారు
ఉన్నతమౌ గదా! యెన్న కీర్తింతు!
ఆ పార్వతీదేవి యదియును వదలి
తపసు జేసెను బహు దరగని భక్తి!
అందులకే యందురు నంరి కోవిదులు
అమె 'నపర్ణ'గా నతులిత భక్తి!

కుసుమ సమానమౌ కోమలం బైన
దేహంబు గలిగిన ధీర యా గిరిజ!
అగ్నిన్ జలస్థల మంతట నిలిచి
తపసు చేయగ బూనె దాపస వృత్తి!
కఠిన శరీరులౌ తాపస మునులు
జపముల తపముల సాధించి నట్టి!
ఆ తపో ఫలముల యా దివ్య తేజ
మ్ధిగమించెను నును యతిశయంబుగను!

ఆ పార్వతీ దేవి యటు సేయ దపము!
అంతట నొకనాడు నా తపోవనము!

లేడి చర్మము దాల్చి నిండు తేజమున
మోదుగ కఱ్ఱ ముదమునం దాల్చి!
బ్రహ్మ తేజస్సుం బ్రజ్వరిల్లుచును
ప్రౌఢ వాక్కులతోడ బోధవిల్లుచును!
ప్రథమాశ్రమం బిట్లు బరగ మాణవక
యొక జటాధరు డట నొప్పుగా వచ్చె!

అతిథుల భక్తిని యాదరము సేయు
నా పార్వతీదేవి యాజటాధరుని!
బహుమాన పూర్వక బహు సపర్యలను
అతిథిపూజలు జేసి యాదరించినది!
సరిసమానుల నైన సాధుపుంగవులు
నాదరింతురు గదా! యతి గౌరవమున!

అతిథి పూజలనంది యా జటాధరుడు
నాయాం బపలికె నలరి దీర్చికొను!
వినయమున నటియించి విమల దృక్కులను
పార్వతిం జూచుచు బరగ నిట్లనియె!

హోమాది క్రియలకు సమిధలుం దర్భ
లొప్పుగా గొనుచు నున్నావా తరుణి?
స్నానాది విధులకు సరస జలంబు
లభ్యమగుచున్నదా లావణ్య జెలువ!
శక్తి నీ తపమును రక్తి జేయుచును
'శరీర మాద్య' మను సామెతం దెలిసి
ఆమాట మఱువక ననుసరింపుచును
నుంటివా? గుణవతి! యొప్పుగా దెలుపు!

స్వభావముగా నాటిన సరస నీరమున
జటిలై వర్ధిల్లిన ప్రియమైన లతలు !
చిగురులు బెంపొందె చెన్నొందెను వియ?
తాపస వృత్తిచే దహించె! నీ పెదవి ?
ఉత్తుంగ బూరుగ ఫలితారుణిమలు !
బాహుల వర్ణంబు బరగిన రీతి !

నీను కన్నుల బోలు నిండు చంచలత
యనుకరించుచునున్న హరిణ కూనలును!
విశ్వాస దృష్టిచే వెన్నంటి వచ్చి
దర్భ చివురుల నోట గఱచిన యపుడు !
కోపింపబోవుగా కోమలీ! నీవు !
అతిప్రసన్నము తోడ నాదరింతువుగ !

ఓ పార్వతీ! విను! మొనర సౌదర్య
మిల పాపకర్మముల నలరి చేయదను !
మాట సత్యము సుమా! మఱి నీవె సాక్షి !
ఓ విశాలాక్షిరో! ఒక మాట వినుము !
సదయ సద్వృత్తిని దాపసులకును
ఆదర్శవతివైతి యెరీతి విపుడు !

సప్తర్షిగణముచే సంసతం బలుల
వెదజల్లు బూవుల విమలతం గూడ !
అంతరిక్షమునుండి యటు జారి పడెడి !
గంగాప్రవాహంబు గతిచేత గూడ !
ఆ హిమవంతుండు నా మహీధరుడు
నంతటి పరిశుద్ధ మత డొంద లేదు !

నిష్కళంకంబైన నీ చరిత్రలను
వంశ పావనుఁ డెయ్యె నొప్పుగా నతఁడు !

ధర్మార్థ కామముల్ ధర్మ మొక్కటిని
స్వీకరించితి వీవు స్థిరకాంక్ష తోడ !
నీ విటు గావింప నిరజముఖిరో !
ఇదియె నిక్కమని యింపుగా దోఁచె !
అర్థ కామములకై నటు నిటు బోక
నిలిపితి వీ దృష్టి నిండు ధర్మమున !

సౌందర్య రాశి ! యో సన్నుత గాత్రి !
నీదు పూజలచేత నెంతయో నేను !
ఆత్మ సంతృప్తినే నందితి నన్ను
అన్యగా భావింప నర్హంబు గాదు !
సత్పురుషుల తోడి సాంగత్య మిలను!
సాప్త పదీనంబు సఖి నీకు దెలియు!

ఓ తపోధనురాల! యో చారుశీల!
ఆ స్నేహ హేతువు నట్టి మక్కువను!
బ్రాహ్మణ చాపల్య భావముం గొంతి!
నడఁగుచుంటివి దేవి! యంబుజ! వదన!
గోప్యంబు గానిచో గోపాలి! నీవు!
బ్రత్యుత్తరం బిమ్మ! బరగ స్నేహమున!

పరమ పావనుఁడైన బ్రహ్మ వేధసుని
వంశముం జనియించి వాని కెక్కితివి!
మూడు లోకంబుల మోహనత్వంబు
ఒక చోట నుదయించి యున్నట్లు దోచు!

ఐశ్వర్య భాగ్యమా యడుగంగ నేల?
వయసు నూతనమును వాసిగా నీకు!
పీని కంటెను పటి వేని సాధింప
దపమాచరించుటో తగ వివరింపు!

బంధులచే గాని భర్తం జేత
భరియింపగా రాని బాధల వలన!
వీరకాంతలు నిట్టి ధీర తపంబు
జేసురు జగమందు స్థిర చిత్తములను!
అట్టి విచారముల్ గలుగడీ లేదు
ఓ కృశోదరి దెల్పు మొప్పుగా నాకు!

అపురూప సౌందర్య మందచందములు
శోక మిదెందుకు? సుముఖి! నామాట!
పిత్రు గృహంబుల బొందుగా నీకు
బంధుజనంబుల బాధయు లేదు!
ఇతరులచే నైన యిడుములు లేవు!
పన్నగరత్నముం బాహువున్ సాచి!
ఎవ్వడు గ్రహియింప నిచ్ఛను గోరి?
గాన నీ దపమున గారణం బేమి?

ఈ యౌవనమునందు నింపు సొంపెసగు
నాభరణంబుల నటు త్యజించితివి!
వార్ధక్య శోభిత వల్కలంబులను
ధరియింపబడియెను దరుణి! నీచేత!
చంద్ర తారకముల సాంద్రమా రాత్రి
అల యనూరుని జేత యారాటపడునె?

కావున దెల్పుము! కలికి! నీమనసు
మాటునా విహరింపు మధురిమల్ జింద!

దినమును బొందగా దివ్యతపంబు
జేయుచు నుంటివా; చెలి! యది శ్రమయె!
నీ తండ్రి స్థలములు నిరుపమానములు
స్వర్గ భూముల మించి సౌందర్య గరిమ!
వసుప బొందగ నిల్లు దరుణి; దపంబు!
జేయుచునుంటివో చెలి! యింక చాలు!
రత్నంబు వెదకునా రమ్మంచు జనుల!
రత్నముం వెనుకంగ రంజిల్లు జగము!

నీ వేడి నిట్టూర్పు నిశ్వాస జేత
వంకయుం బొక్కెడు సరగున మదిని!
తోచుచు నున్నది తొయ్యలీ! నీవు
గోరిన వరునికై కూర్మి యీ తపము!
చేయుచున్నావంచు జిందె నా మదిని!
ఈ మూడులోకాల నిందు సందున!
కోరగా దగువాడు కోమలీ! గలడ?
కనిపింప డెందునుం గమలాయతాక్షి!
కోరగా బడియును గోరిక మీర
బొందజాలని వాడు భువియందు గలడె?

ఎంతటి చిత్రంబు! నెట్టి వింతయొకో?
నీవు గోరిన వాడు నిర్దయుండు గద!
కోపియు! కత్తివండు! క్రుద్ధుండు! స్థిరుడు!
చాల కాలమునుండి సరసత్వ ముడిగె!

కర్ణోత్పలమును గరము దొలగించి
వనమొక్కలనుబోలు పసుపు రంగులను!
చెక్కిళ్ళ యందున జిందిప్రేలాను
జటలతో నొప్పెడి ధ్యానసుం దేమొ!

మునివృత్తి నరియించి మునిగి తాపసిగ
కృశియించు దేహంబు కూర్మి భూషణ!
ధరియించు తావులు సూర్య కాంతులను
కమిలి శ్యామలములై కాంతుల వీడె!
పగటి చంద్రుని వోలె బరితాప మొందు
గనికరం బెవరికి గాదు నిన్జూడ?

సౌందర్య గర్వాన సాహసుండైన
నీయిష్ట సఖుని నే నిరసింతు సుమ్మ!
వంచితుండైన నీ వల్లభుం గౌరి!
మందమతించు నే మనసుం దలతు!
అందమౌ చూపుల నలరు నీ మోము
కనబోమల్ వర్ణింప కాంత! సాధ్యంబ?
నీకు లభ్యముగాక నిను వరింపకను!
దూరము నున్నట్టి దుర్లభుం డెవరు?

కష్ట మెందుల కిటు గాంత! యో గిరిజ!
కఠినమౌ వ్రతముల గండి పో మొదవు!
పూర్వాశ్రమము నందు బూని నే దపము
బ్రోవుచేసిన ఫలము బొందుగా గలదు!
సగభాగ మిచ్చెద సౌభాగ్యగరిమ
నీ కాంక్షితంబును నెఱవేర్చ కొనుము!

ఆ వరుం డెవరో కో! యతనిపే రేమి?
తెలియ గోరెద సఖి! తేట తెల్లముగ

ఆ జటా ధారిచే నావిధిం గౌరి
ప్రశ్నింప బడినదై బహు నాదరమున!
తన మనోరథమును దగ విప్పి జెప్ప!
యత్నించి విఫలమై యారిన సిగ్గు!
తన పార్శ్వవర్తి దగ దెల్ప ననుచు
గనుసన్న జేసినది తన మది మాట!

ఆ పార్వతీదేవి యా ప్రియ సఖియు
బ్రహ్మచారిని జూచి బలికె నిట్లనియె!
ఓ సాధు! చెలికథ! నొప్పుగా వినగ
నాసక్తియున్న చో నయముగా వినుము!
ఉష్ణవారణమున నొప్పుగా గొడుగు
కమలముం జేసిన కథగ మా సఖియ!
తపమును సాధింప తన శరీరమును
బరికరంబును వోలె బరగ జేసినది!

ఇంద్రాణి మున్నగు చంద్రశేఖరును
మించిపోవంగను మిన్నందు కొనగ!
ఇంద్రాది దివిజుల సాంద్ర దీధితుల
దిక్పాలకుం గూడ ధీరత నోడలి!
మదను జయించిన మహనీయ మూర్తి
రూపాన వశపడక రూపించువాని!
ఆ పరమేశ్వరు నా సదా శివుని
గోరుచున్నది సఖి! కూరిమి పతిగ!

శివుని హుంకారముం జేసి భస్మమై
మదనుని బాణముల్ మది గ్రుచ్చుకొనక!
మఱలింప బహుటయు మదనుడు గ్రాగి!
భస్మమైనను గూడ యాస్మరు వలుగు!
బాల! లోల! సుశీ! భవ్య మానసిని!
వేధించుచున్నది హృదయంబు నాటి!

నాటి నుండియు చెలి నలతలం గూడి
తండ్రి గృహంబునం దపియించు చుండె!
తిలకము ధరియించి దీరుగా నుదుట
యలకల ముడుచును గంతేం నలిగి!
మంచుతో గూడిన మధుర సుందరము
శిలపై గూర్చుండి జపించు చుండు!

గానవేళల యందు వీణ మీటుచును
హర చరిత్రము బాడు నాలాపములను!
శివనామ వర్ణముల చెలినోట బల్కి
గద్గద స్వరమున గనుల నీరొలుకు!
మాటలం దడబడు మానసం దాల్చి
నదిజూచి యటుగల యన్నాంగనలు!
కిన్నర కాంతలు ఖిన్నలై వదిని
బొటబొటం గన్నీరు బొంగలించి రపుడు!

అంతిరో కాదసును! యేరు మానసయు!
శివనామమును మది జపించుచుండ!
రాత్రి త్రిభాగముల్ రమణి మేల్కొనియు
నాల్గవ ఝామున నాతి నిద్రించి!

ఆ క్షణమె మేల్కాంచి "హా! నీలకంఠ!
ఎచటి కేగెద!" వనుచు వచనముల్ బల్కు!
కలలోని యా శివు గౌగలింపగను
నిదుర మేల్కాని జూచు బెదురు చూపులను!

సర్వవ్యాపకుండవు! సర్వాత్మ యనుచు
బుధులు చే కీర్తించు బూజ నీయుడవు!
నిను మదిం దలచు మనీ వాన నైన
వన్నెల గానవు? నాథ! సర్వేశ!
అనుచు దా వ్రాసిన హరుని చిత్రమును
నేకాంతమున బల్కు నీర్ష్య వెల్లుబుక!

అంతియె గాదు సుమ! సఖి లేక శివుని
బొందగా యత్నించి పోతి చింతించి!
వేరొక మార్గంబు వెదకి గానకను!
తపసు చేయగ బూనె! దరుణి! నిశ్చింత!
తండ్రి యాజ్ఞను బొంది తగ చెలుల్ గూడి
తపసు చేయగవచ్చె తరుణి యీ వనము!

నాటిన వనలతల్ నవకోమలములు
చిగురులు పూవులు చిత్ర చిత్రములు!
ఫలములతో నిండె బన్నుగా దరులు!
కాని మా సఖి కోర్కె కీథ యట్లుండె!
పూలు పూయుట లేదు! మొగ్గయు లేదు!
ఫలముల నెప్పుడు ఫలియింప గలవొ!

ప్రార్థిత దర్లభు బరమేశు హరుని
సుంతయు దయ లేదు నెంత వేడినను!

తపసుచే దపియించు తరుణి మా సఖిని
జూడగా మది పొంగు జుమ్మలు జుట్టు!
వర్ష శేమిని గుందు వసుధ నింద్రుండు
వార్షము దేలించు నా విఘ్నంబునను!
శిప్రమె మా సఖి నెప్డు జేకొని కరము
లాలించునో గదా! లలిత పుష్పముగ!

పార్వతి మది గాంచు పడతి యా చెలియ
సఖియ హృద్గత భావ సారమంతయును!
దాశరికము లేక దర్శనీయముగ
యా వర్ణికిని దెల్పె హర్ష లక్షణము!
ప్రకటింపకుండగ బాలు డిట్లనియె
"ఓ గౌరి! నిజమేన? యొప్పగా దెలుపు!
నీ చెలి వచనంబు నిందు సత్యములె?
పరిహాస జన్యమో! బరగ విన్పింపు!

అంతట పార్వతి యతి ప్రసన్నముగ
నంజలి ముకుళించి యక్షమాలికను!
ముంజేతి యందున మోదంబు నుంచి
యా యద్రి తనయ యట్లనగ్గి తోడ!
తన భావమును దెల్ప తగ సిగ్గు నొంది
బరిమితాక్షరముల బరగ నిట్లనియె!

విన్న దంతయు నిజము! విప్రవరేణ్య!
నా చెలి పలుకులు నయముగా నిజము!
ఉన్నత లాభంబు నచ్చమా పదవి
నొందగా నే దప మొనరించు చుంటి.

ఆ మహాఫలమును నందగా నెట్టి
స్వల్పమా తపదీక్ష యస్వప్నమే గాద!
మనసు కోరికలకు నాటి గతి గలద?
ఎట్టి వాంఛలకును నెగబ్రాకుచుండు!

అంతట నా నర్గి యలరి యిట్లనియె!
ఆ శివు నెఱుగవు! సతివ! ఓ బాల!
అవమానమును జెంది యతనినే మఱల
గోరుచుంటివి గదా! కోమలీ నీవు!
అట్టి యమంగళు నాచార రహితు
యా భవుం గోరుచు నాసక్తి బఱపు!
నిను బ్రోత్సహింపంగ నే బూనుకొనను!
నిను మెచ్చుకొనజాల నీరజనేత్రి!

చెడ్డ వస్తువునకు చేయి జాచితివి
హరుని వరించితి వందాల బాల!
పెండ్లి కంకణముతో బ్రీతి నీ కరము
శివు డట్లు గ్రహియింప నెన్ని చూచెదను!
వలయాకృతింబైన వన్నెల ద్రాచు
గరమందు నుండు గద! గల్యాణమందు!
ఎటుల సహించెదు బటు భయంకరము!
కుసుమ కోమలముగా గూర్మి నీ మనసు!

ఓ గౌరి! సుకుమారి! యొప్పుగా వినుము.
నీకు నీవే మది నిజము యోజింపు!
కల హంస చిహ్నాంత కన్నె చీరకును
శోణిత బిందుల సాగ గజచర్మ

ములకేల్ల పొంతన మోహన రాగ
యుక్తాంగదేమొ! నటియు మొకసారి!

సుందర గృహముల నందాలు చిందు
పూవులు బఱచిన భూమిని! నీవు!
లాక్షారసము లందు లాలింప బడిన
పాదము లుంచెను పార్వతీ నీవు!
అట్టి పాదములను నా స్మశానముల
నెముల జరించెను? వనాక్షి! నీవు!
శత్రువు గూడను జెలిమి! యా పనికి
నంగీకరింపదు నద్రిజా! వినుము!

ఆ త్రిలోచను నక్షు మందుకో గేవు!
ఇంతకంటె నయుక్తి మింకేమి గలదు?
హరిచందనాస్పద మగు స్తన ద్వయము
చితి భస్మ రజముల స్నేహముం జేయు!

సంస్కార వంతుల సాటి వారలను
మఱియొక నగుబాటు మాటను వినుము!
పరిణీతు రాలవై పట్టపేనుగును
నూరేగు దానవు నుత్సాహ గరిమ!
ముసలి యెద్దును నెక్కి పాదమున దరుగ
చెలునవ్వు జిందరా జేరి యా జనులు!

ఆ పినాకిని బొందు నట్టి యత్నమున
రెండు వస్తువు లిప్పుడు మెండు దుఃఖమును!
బొందెను సుమా! నవ చంద్రరేఖయును
నీవు ద్వితీయవు నీరజ నేత్రి!

నిఖిల లోకములకు నేత్ర కౌముదివి!
ఆనందవర్ధని నఖిల లోకముల!
ఎటుల జేపట్టుదు నింపుగా సతిని!
మాను మీ యత్నంబు మా మాట వినుము!

ఆధవు రూపంబు నతి విరూపంబు
పుట్టువు తెలియదు బూర్వోత్తరమును!
ధనధాన్యములు లేవి దారిద్ర్యమె యనుచు
దినములు తోడనే దెలియంగ వచ్చు!
వరలక్షణములలో వాసిగా నొకటి
యరసి జూడగ లేదు నా శివునందు!
ఎటుల జేపట్టుదు నింపుగా సతిని!
మాను మీ యత్నంబు మామాట వినుము!

ఆ యభీష్టమును సతివ! వే విడుము!
నా మహాదేవుని యాశన్ వదలు!
అతివ! నీ వెచ్చట? అట్టివా డెచట?
బంగారు బొమ్మవు! భాగ్యాల గనివి!
సాధుజనంబులు సజ్జన సమితి
కాటిలో గాలిన కట్టె కేదైరె!
వేదోక్త విధులను బలు మంత్రముల
యూప సత్క్రియలను నెవ్వరి జేయుదురె?

వటుడిట్లు ప్రతికూల వచనముల్ బల్క
ఆ పార్వతీ దేవి యతి కోపమునందె!
వణకెడి బెదవులు! వంగిన బొమలు!
యరుణిమల్ దాలికేటి యా కనుదుదలు!

కోపంబు సూచించు గోపన బోలె
మాటాడ బూనును మౌనము దాల్చు!

ఎట్టకేలకు పలెక్కె యిట్టుల గౌరి!
"ఓ సఖి! యా శివుం డో కారయుతుని!
యాదార్థ తత్త్వంబు నరయంగ లేవు!
అందుకే బలికితి వరమిడి తెలివి!
యతిలోక సామాన్య నచిన్త్య హేతు
లగు మహాత్ముల లోక మరయంగ లేదు!
మదంబుధులు వారి మది గాన లేక
దూషించు చుందురు దూరముగుండి!

ఆపదల్ దూరము నంపగా గోరు
నైశ్వర్య సంపదల్ నందగా దలచు!
జనులు ధరింతురు సహజంబు గాను
గంధ మాల్యాది సుగంధ వస్తువుల!
లోకశరణ్యుండు! లోక రక్షకుండు!
కోరికల్ లేనట్టి కూర్మి చిత్తుండు!
ఈ మంగళములచే నేమి లాభంబు!
ఇట్టి వాంఛల చేత నేమి ఫలంబు?

దారిద్ర్యమైనను ధరణి సంపదలు
ప్రభు వాతడే గదా! ప్రభవ మొందుటకు!
పితృ భూముల యందు ప్రేమియుండైన
ముజ్జగంబులకును మూలంబు గాద!
అతి భయంకరుడైన యతి సౌమ్యుడంచు
విబులు గీర్తించెడి వేదవేద్యుండు!

అట్టి పరంజ్యోతి నా పినాకినిని
నిజరూపమును గను నిర్జరుల్ లేరు!

ఆ విశ్వరూపుడు నా శివదేహ
మారియుండును నెల్ల వన్ని వస్తువుల!
భూషణంబులు గాని భూరి భుజంగ
గమి జేతనైనను గట్టియుండునుగ!
గజచర్మమైనను గను వ్యాఘ్రమైన
వల్కలంబుల చేత జుట్టియుండునుగా!
పత్త్రంబు ధరియించు బుహారుం డలరి
శాంతెందుశేఖరుం బరగ ధరించు!
నిర్ధారణము జేసి నిద యని జెప్ప
నెందు భువియందు నేర్పరుల్ గూడ!

ఆ శివుండంటగా నా కాటి బూది
పరమ పవిత్రమై భాసిల్లె జగతి!
అట్టులనే కద! యింక నా మహాదేవు
స్వతార్కాభినయములన్ నెంచ దరము!
ఆ ధూళి ధరియించు నా దేవతలును!
తమ కిరీటములందు దమ శిరస్సులను!

ముసలి యెద్దును నెక్కి ముదమునం బోవు
సంపదల్ లేనట్టి సన్న్యాసి వాడు!
అఖిల సంపదలచే నలరారు నట్టి
ఐరావతము నెక్కి యురుకు నింద్రుండు!
శివుని పాదములను శిరసున నుంచి
పాదాభివందన బరగ జేయును మఱి!

మౌళిపై నున్నట్టి మందారపూల
రజముచే నరుణిమల్ రంజిల్ల జేయు!

ఆ పరమేశ్వరు నఖిలేశు గూర్చి
దూషణంబులు నెన్నో దూరితి విప్రుడ!
పుట్టు పూర్వోత్తరాల్ బొరయ రాడంచు
నొక సాధు భాషిత మొక్కటి బల్కితివి!
ఆత్మేశ్వరునకును యాత్రిడే మూల
మనుచు జెప్పగ నాత నరసెన వెటుల?

ఈ వివాదము జాలు! నింక నో వర్ణి!
ఆ శివు గూర్చి నీ వనిన వాక్యములు!
నిక్కమే యాగాక! యొకమాట వినుము!
అతికెను నా మది! యా శివునందు!
శృంగార రసమున సింగార మందె!
భావైక రసమున బ్రబలుచున్నదియు!
స్వేచ్ఛా విహారికి సిగ్గొగ్గు గలదె?
తనత్రోవ దా బోవు నినడేరి మాట!

ఓ చెలీ! నిలువుము! నొప్పగా వటుని!
మాటాడ వలదని మర్యాద దెలుపు!
మహితాత్ములను గూర్చి మన్నన లేక
అపభాషణము జేసి యలరెడి వారు!
వారికే కాదుసూ! యొకరు బాపంబు
వినువారు సైతము విధిని బొందుదురు!

ఇటుల గాదేని నే నిటనుండి వేగ
వెడలి పోదును చెలి! వినుము! నా మాట!

అనుచు బల్కుచు లేచె యా శైల తనయ
అలరి పై నున్నట్టి యంశుకము జార!
వృషభధ్వజుండను వే నగపుత్రి
చిఱునవ్వుతో నిల్చె జిహ్వాలాసముగ!

నిజరూపముకు బొంది నిలిచిన శివుని!
పార్వతి వీక్షించి బరవశం బంది!
గలిగిన స్వేదంబు గంపంబు గదుర
యెటు బోవ జాలక యీశుని యెదుట!
ప్రవహించు వాహిని బన్నగా నెదుట
కొండడ్డు వచ్చిన గూడిన సుడుల
తొట్రిల్లు చందంబు దూగి యా గిరిజ
యటు బోక యిటు బోక యుచటనే యుండె!

అంతట పురహరుం డా సదాశివుడు
అవనత దేహియా యా గిరిపుత్రి!
"నీ మహో దపముచే నీ భక్తి చేత
నీకు నే వశుడను నీ జనేత్రి!"
అని పల్క నీకుండు నా శైల తనయ!
గత క్లేశముకు విడి కలకిల విరిసె!
క్లేశము ఫలముచే ఖిన్నత్వ మొంది
నవ నవోన్మేషంబు నర్తించు గాదె!

(పంచమాశ్వాసము సమాప్తము)

శ్రీ గిరిజా కళ్యాణము

షష్ఠాశ్వాసము

[పార్వతీదేవి తపము ఫలించుట]

అంతట నా దేవి యా శైల తనయ!
యా మహాదేవుని యనుగ్రహ మంది!
అట్టి విశ్వాత్మకు నా మహాశివునకు
సఖియుచే బలికించె సత్ప్రతిమిగా
తన దండ్రి హిమవంతు ధన్యుగా జేసి
దాతగా గ్రహియించి ధర్మయుక్తముగ
స్వీకరింపు మటంచు స్వీయ ప్రార్థనను!
జెలిచేత బలికించె జెంతనే యుండి!

అటు సఖీ ముఖమున యటులు బలికించి!
యా ప్రియు విషయాన నందె నిశ్చింత!
మధు వసంతమునందు మాధుర్య మొలుకు
నామ కోయిలచేత నందాలు జిందు!
మావికొమ్మకు వోలె మధురిమల్ జింద
చెలిచెంత నిలుచుండె జిఱునగవు తోడ!

ఆ స్మర శాసనుం డా త్రిలోచనుడు।
'అగుదునే!' యని బల్కె యా శైల తనయ!
శివు నీయన్ స్నేహంబు గాఢానురాగ
మెటులనో యొదుగుచు నీప్సితం బొంద!
జ్యోతి స్స్వరూపులు ప్రీతిపాత్రులగ!
సప్తర్షి గణమును స్మరియించె శివుడు!

ఆ హరుండటు బిల్వ నా తపోధనులు!
తమ కాంతులను బింగి తమ ప్రకాశముతో!
ఆ వసిష్ఠుని కాంత యా యరుంధతితో
హరుని ముందున కొచ్చి యగుపించి రపుడు!

ఆకాశ గంగకు నటునిటు నాన్చి
మందార తరువుల మధుర పుష్పముల!
విరజిమ్మ నలతో నింపులొప్పారు
దిఙ్నాగములు మన్ని దేజరిల్లుబను!
మదగంధముల జేత మాధుర్య మొలుకు
నా నీరముల మున్గ నాదేవ మునులు
హరుడు భావమునందు వలరి బిల్చుటను
హరుని ముందున కొచ్చి యగుపించి రపుడు!

ముత్యాల జందెముల్ ముదమున దాల్చి
హేమ వల్కలముల నింపుగా గట్టి!
రత్నాక్ష మాలికల్ రంజిల్ల బట్టి
వామహస్తము నందు వరనొప్ప నుండి
కల్పవృక్షములుగా కల్యాణప్రదులు
హరుని ముందున కొచ్చి యగుపించి రపుడు!

సప్తర్షి మండలల పరిసత దిగువ
సూర్య మండలమున సూటిగా రవియు!
తన రథ కేతనాల్ దగులునో యనుచు
క్రిందికి దింపుచు నంద దీవెనలు!
యుత్తముం డనుచు! నట్టి యా ఋషులు
హరుని ముందున కొచ్చి యగుపించి రపుడు!

ప్రళయంబు నందున బ్నాధి వోలె
నా మహావిష్ణువు నా క్షణమందు!
ఆది వరాహంబు నవతార మెత్తి
భూదేవి రక్షించె బోలుపుగా దష్ట్రి
ఆ సప్త ఋషులను నటులె గోరలను!
గరుణతో రక్షించె గారుణ్యమయుడు!
ఆ చిరంజీవులు నట్టి శాశ్వతులు
వారుని ముందున కొచ్చి యగుపించి రఘుడు!

శేషసృష్టిని జేసి చిరయశ మంది
బ్రహ్మ యంతటి వారు బ్రహ్మలటంచు
ప్రాచీన విదులచే బ్రస్తుతి గనిన
యట్టి తపోధనుల్ నా మహాత్ము
లా వశిష్ఠుని కాంత యా యరుంధతితో
హరుని ముందున కొచ్చి యగుపించి రఘుడు!

గతజన్మ క్రియలచే గాఢమా దపము
నిర్మల పరిపాక కర్మలకు ఫలము!
అనుభవించుచు గూడ యట్టి కర్మలను
మలల జేయుచు నుండు మహనీయులైన!
అట్టి పుణ్యాత్ములు నట్టి నిస్పృహులు
హరుని ముందున కొచ్చి యగుపించి రఘుడు!

సప్తగుణకు మధ్య సంధ్యగా తోణుకు
నా వశిష్ఠుని భార్య యా పతివ్రతము!
పతిపాదముల దృష్టి బరగ నిల్పుచును!
నా యరుంధతి వచ్చె నలరి వారలతో!

మహనీయ దశముల మారు రూపముగ
ప్రత్యక్ష దేవిగా బరగుచు నుండె!

ఆ మహాదేవుండు నా పరమ శివుడు
మునులను వీక్షించి మోదంబు నందె!
ఆ మహా ఘనులను నా యరుంధతిని
సమదృష్టి తోడుత సరసత జూచె!
స్త్రీలు పురుషు లటంచు చిత్తంబు నందు
భేద భావముతోడ వాదింప బోరు!
సాధు సత్పురుషుల సరసమగు దృష్టి
ఘనతరంబుగ నుండు గమనీయ గతుల!

ఆ యరుంధతి గాంచి యా త్రిలోచనుడు
భార్యయం దా భక్తి బహుతరం బాయె!
ధర్మ కార్యములందు తగ నాచరింప
పతివ్రతలగు సతుల్ బహు సహాయినులు!

ఆ పరమేశ్వరుండా జగద్గురుడు!
ధర్మాచరణమున తనమున యందు
పార్వతీ దేవికి ప్రణయ భావమున
స్థానము కల్పింప సంతసం బందె!
మఱల జీవించునని మదనుండు దలచి
యూరట నొందెను నుచ్ఛ్వాసమునను!
పూర్వాపరాధముం బొందిన భీతి
గలిగిన కలతను క్రమముగా విడిచె!

సాంగము వేదముల్ జదివిన యట్టి
యా మహామునులంత నవధులు లేని!

హర్ష మానందమున నాలోకగురుని
బూజించి యిట్టుల బొలుపుగా ననిరి!

ఓహో! మహాదేవ! ఓ పరంజ్యోతి!
నినుజూడ నోచెనె మా యఖిల ధర్మములు!
వేదముల్ నియమాన జదివిన యట్టి
అగ్నిహోత్రము విధి నాచరించుటయు!
తపియించి జేసిన తపముల గలుగు
ఫలములన్నియు గూడ బ్రాప్తించె మాకు!

జగముల రక్షించు జగదీశ్వరుడవు!
అట్టి నీ చెంతము నలరుచు నుదిని!
స్మరియింపబడినాము సఫలుర మయ్యా!
మావంటి ధన్యులు మహియందు గలరె?

ఎవరి యాత్మ నసించుతు వింపుగా నీవు
అట్టివాడే పూజ్యుడతడె సత్కృతుడు!
వేదకారణుడవు! విజ్ఞాన కేంద్ర
మట్టి నీ మహిమను మది తెలిసినాడె!
పూజ్యంచును వేరె జెప్పగా నేల?
పుణ్యాత్ములని వేరె దెలుపగా నేల?

చంద్ర సూర్యుల కంటె జారు సుందరము
నక్షత్ర స్థానమున నున్నాము స్వామి!
అది సత్య! మది నిజ! మాత్మేశ వినుము!
నీవు బిలుచుచేత నిజముగా మేము!
చంద్ర సూర్యుల కంటె జరితార్థ మొంది
అత్యున్నత స్థితి నందితిమి దేవ!

నీ గౌరవము చేత నిఖిల లోకేశ!
మా యాత్మలను మేము మర్యాదలొప్ప!
గౌరవంబున జూచి గర్వమది లేక
పొంగుచు నున్నాము భూతేశ వినుము!
ఉత్తముల్ గీర్తింప నొప్పు నాదరణ
తమ గుణముల యందు దగిన విశ్వాస!
నుదయమునందును గదా యర్హ్వ జీవులకు!
సత్కృత్తులైతిమి! సౌభాగ్య గరిమ!

ఓ శివ! పరమేశ! ఓ విశ్వరూప!
స్మరియింపగా నీవు జనియించినట్టి!
ప్రీతి సంతసములు ప్రేమ పుల్కలను
నీకు దెల్పము స్వామి! నిండారు మదిని!
అంతరాత్మవు నీవు! నఖిల జీవులకు!
మా హృదభావముల్ మర్మముల్ దెలియు!
అందుకే దెలుపము! నాత్మేశ! నీకు!
తెలిసిన విషయముల్ దెలుపంగ నేల?

కనులకు నిజముగా గానబడుచున్న!
కాని నిన్నెఱుగము కల్యాణరూప!
బుద్ధి యాలోచన బోధకున్ రావు!
ఆత్మరూపము దెల్ప మాడరంబువను!

నీతత్త్వ రూపంబు నిఖిల మెటుంచు
కనబడుచున్న యీ కమనీయ మూర్తి!
సృష్టి సంహార స్థితి చిత్రములందు
నే చిత్రమో మాకు నింపుగా జూపు!

హర హరి బ్రహ్మల యముల రూపముల
ఏ రూపమో మాకు నింపుగా దెలుపు!

ఓ సకల లోకేశ! ఓ మహా దేవ!
నిజరూప మిది యని రూఢిగా దెలుప!
ఆదిశేషునికైన యలవియే గాదు!
అడిగిన యా ప్రశ్న యటులుండనిమ్ము!
తలపగా వచ్చిన తపసుల మయ్య!
ఆజ్ఞ సేయుము వేగ నాచరింపగను!

అంతట నా భవుం డా రి యా ఋషుల
మౌళిగత చంద్రుని మంద్రకాంతులను!
దంతరుచి కాంతుల దగ స్నిగ్ధబఱచి
ప్రత్యుత్తరం బిచ్చె ప్రవిమల భాష!

మానవులార! ఘనులార! వినుడు నా మాట!
నే జేయు బహునిన్ని నేర్పుతో జూడ!
స్నిగ్ధముల్ గానంచు సతత దెలియు!
వివరింప బనియేమి నిట్టి సంగతులు?
అష్టమూర్తు తోడ నైతి నీ మూర్తి
ననుచు సూచించితి యబ్బురం బే?

దాహాన దపియించి దైన్యంబుతోడ
వర్ష ధారలకునై వరుణుని కోఱకు
చాతకంబుల మాడ్కి సరసత నేను!
యాచింప బడితిని యా దేవతలను!
సంతానమును నేను సరగున బొంద
రక్కసు బాధల రయమునం బాయ!

అందుచే నే నిపుడా సురల్ జేయు
ప్రార్థన మన్నించి బరగ రక్షింప!
సంతాన ప్రాప్తికై సత్పుత్రు బడయ
యజ్ఞము జేయంగ యత్నించు ద్విజుడు!
అగ్ని నుత్పాదింప యరణిని యరసి
సంగ్రహించెడి రీతి సరగున నేను!
వీరుని ధీరుని విక్రమోపేతు!
బొందగా పార్వతి నందన గోరెదను!

అందుచే మీ రిపు డరిగి హిమవంతు
గన్య నిమ్మంచును గడగుడు యతుగ!
ఎందుకు? నేలన? యిట్టి మీవంటి
సజ్జనుల్ గూర్చిన సంగతు లెప్పుడు!
విఘటనములు గావు వికృతి గాదు!
గావున నిష్పాదు గడగుడా పనికి!

దివిజుల రక్షింప దేవ కార్యమున
యుపకారమును జేయ నుద్యుక్తు నైతి!
ఉన్నతుండును స్థిరుం డుత్తముం డైన
భువన వాహకుడైన భూరి బలు డైన
యా హిమవంతుచే నేరు సంబంధ
మతి యుత్తమంబని యాత్మను దలచి!
ఈ శుభకార్యంబు నింపుగా జేయ!
దగుదురు మీరని దలచితి మిమ్ము!

ఆ పర్వతేశ్వరు నా హిమవంతు
గన్యను నడుగంగ గాంక్షతో నిటుల!

బలుకఁగా జెప్పంగ బనియును లేదు!
సాధు సజ్జనులగు దాపసులు మీరు!
మీ చేతనే గదా మేదిని మీఁది
యాచార సద్ధతుల్ సరి వెలుఁగొందె!

అతి పూజ్యురాలైన సతి యరుంధతియు
ఇట్టి కార్యము లందు నెంతయో నేర్పు!
ఘటికత జూపుచు సాయంబు గొనుడు!
సాధారణమునైన సరసమా నిట్టి
గృహకార్యములయందు గృహిణులే కాద!
ప్రౌఢిమ దక్షత బరగ జూపుదురు!

కావున ఋషులార కదలుడు వేగ!
హిమవత్పురంబున హిమవంతు కడకు!
చని తద్విషయంబు నింపుగా దెలిపి
కార్యసిద్ధిని బొంది కడు వేగ రండు!
ఎదురు జూచుచునుందు నీ మహా కోశి
వదియొద్దు గలియుడు నయముగా నన్ను!

అని యిటు బలుకంగ నా మహాశివుడు!
యోగులలో నాద్య యోగివర్యుండు!
ఐన యా పరమేశు డటు వివాహంబు
నొందగా జూపెడి చందము జూచి!
భార్య లున్నందుకు బహు లజ్జ నొదిలి
సప్తర్షి గణము దా సంతోష మొందె!
'అటులనే!' 'మంచి'దం చా మహాఋషులు
శివునాజ్ఞ గైకొని శీఘ్రంబు జనిరి!

ఆ మహాశివుడును వటునుండి కదిలి
తాను జెప్పిన బూర్వ తగు స్థానంబునకు
మునులను గలియంగ ముదమున దాను
కోశీ నదియొడ్డు కూరిమి నుండె!

ఆ బ్రహ్మ పుత్రులు నా యోగి వరులు
బరమ హర్షముతోడ బటు మనోగమన!
మాకాశమున జేరి యా హిమనగరి
యోషధీప్రస్థమున నొప్పగా డిగిరి!

వసు సంపదలకును వాలాయమైన
యలకాపురిని దెచ్చి యట నిల్పినట్లు!
స్వర్గాతిరిక్తమా జనముల నిలువ
నునికి జేశితి మట్లు నుండెనో యనఁగ!
ఆ యోషధీపురం బతి మనోహరము!
ఆ పురంబున కేగి రా మహామునులు!

ప్రవహించు గంగ యట బరుగులం దీరు
ప్రాకారముల మధ్య బరగ యోషధులు!
రత్నాల గోడలు రాజిల్లు చుండు!
ప్రాకారముల జూడ బహు జక్కదనము!
ఆ యోషధీపురం బతి మనోహరము!
ఆ పురంబున కేగి రా మహామునులు!

అచటి యేనుంగులు నచటి సింహముల
భయములు లేకను ప్రబలుచు నుండు!
అచటి యశ్వంబులు నందాలు చిందు
వాసికి యవి సాటి వర్ణింప దరమె?

యక్షులు కింపురుషు లచట నుండు జనులు
వనదేవతలు స్త్రీలం నొప్పగా నచట!
ఆ యోషధీపురం బతి మనోహరము!
ఆ పురంబున కేగి రా మహామునులు!

మేఘాలవలెనున్న మెఱయు మేడలును!
మేడల ధ్వనియించు మేలైన ధ్వానాలు!
ఆ ధ్వానాలనిపించు నంబరవీధి
మబ్బుల యురుములని మది భ్రమ మునుగు
అరసి జూడగ వాని హస్తతాడనల
మురజ స్వనాలని ముద్దుగా దోచు!
ఆ యోషధీ పుర మతి మనోహరము!
ఆ పురంబున కేగి రా మహామునులు!

అచటి కల్పద్రుమము లతి సుందరములు
కదిలెడి శాఖల కనకంబు మణులు।
పీతాంబరంబుల ప్రేమముగా దాల్చి!
యాచకులకు నివ్వ యారాట బడును।
అట్టి కొమ్మల నుండు నా నక్షత్రగణులు।
ఎత్తిన జెండాల నింపులు జిందు!
అట్టి యోషధిపురం బతి మనోహరము!
ఆ పురంబున కేగి రా సప్తఋషులు!

స్ఫటిక హర్మ్యములందు పానభూములను
నక్షత్ర మాలల రమ్య రూపములు!
ముత్యాల హారాల ముద్దు నొలుకు
పూలదండల వలె బొలుపుల జిందు!

అట్టి యోషధిపురం బతి మనోహారము!
ఆ పురంబున కేగి రా మహామునులు!

నల్లని మబ్బులు నలుదిశ లందు
గ్రమ్మినప్పటికిని గమనీయమైన
ఓషధుల్ జ్యోతులై యొప్పారుచుండ
పయనించుచుందురు పరవశ మంది!
అభిసారికలు దమ యానాల ప్రియుల
యంకాల జేరుచు నానంద మొప్ప!
గానరు! కద! దారి కటిక చీకటుల!
అట్టి పురమున కేగి రా మహామునులు!

వయసు హద్దేదంచు వరుస ప్రశ్నింప
యౌవనమే హద్దు! అని చెప్పవచ్చు!
అంతకు దేవడన్న యరసి ప్రశ్నింప
ఆ పుష్ప బాణుడే! యని చెప్పవచ్చు!
దీర్ఘ నిద్దురలట దీర్ఘ చూడవుగా!
రతిఖేద ముత్పన్న రమ్య నిద్దురయే!
సుఖము ఆనందము, సుందరత్వము లె
విస్మృతు లట లేవు వేదనల్ లేవు!
అట్టి యోషధిపురం బతి మనోహారము
ఆ పురంబున కేగి రా మహామునులు!

కోపించు వారట కోరినం లేరు!
యాచించు వారట నరయగా రారు!
కనిపింతు కాని యట గమనీయ గతుల
ప్రేయసీ ప్రియులట ప్రేమలీలలను!

కోపింత్రు యావింత్రు గూడి ప్రేమమును
రాగాల భావాల రివ్యు లీలలను!
అట్టి మోహపథి హరం బతి మనోహారము
ఆ పురంబున కేగి రా స్త్రభుషులు!

ఆ పురి వెలుపల నతి రమ్యమైన
గంధమాదనమను గల దొక్క కొండ!
ఉద్యాన వనము గల దూహింప రాని
గల్పతరు ఛాయల గంధర్వులచట!
నిదురించు చుండరు నిర్మల సుఖము
సకల సుగంధముల్ పరసపుష్పములని!
విలసిల్లు దరు లట వేనకు వేలు!
ఆ పురంబున కేగి రా స్త్రభుషులు!

ఆ దివ్యమును లంత నా హైమపురము
అంద చందముల నలరు సౌఖ్యములు!
చూడ స్వర్గముకంటె జోద్యమౌనం చలరి
యందుండి మునులకు నభిమతం బొదవె!

చిత్తర్వులో నున్న చిత్రంబు బగిది
అగ్నిహోత్రములుగా నలరు నా మునులు!
జటలతో గూడుక జ్వాజ్వల్యమాన
ద్యాకపాలకు లంత తేలు బైకెత్తి!
చూడగా జోద్యము సురమునులంత
హిమవంతు సద్మమున నింపుగా దిగిరి!

ఆకాశ మంటున యా మహామునులు
వృద్ధాను రూపము నొప్పగా జనుట!

నీటిలో దోలుకాడు నీరజమిత్ర
గమి వోలె నుండిరి కమనీయ శోభ!

ఆ ముని సంఘంబు నరసి గిరిమౌళి
పూజింప నర్పింప బోలవుగా మునుల!
అర్ఘ్య పాద్యములను విరియు బూవులను!
గైకొని యెనురేగె కాంతతో గూడ!
బరువైన పాదాల బరువుకో తోణికి
భూమాత పుల్కల బొల్పులం జిందు!

గైరికంబు లనెటి గను యొత్తు బెనవు
లున్నతమై మెట్టి యురు శరీరమున!
దేవదారువులను దిశలను సాగు
బాహువుల్ తోడుత బరగ శిలవంటి!
వక్షస్థలము తోడ వాలాయముగను
హిమవంతు డని దోచు నెవ్వారి కైన

అంత నా గిరిరాజు నామహామునుల
అర్ఘ్యపాద్యములచే నలరి బూజించి!
పరమ పూత పవిత్ర బ్రహ్మపుత్రులను
దారి జూపుచు ముందు దరిగొని నడిచి!
శుద్ధాంత పురమును శోభిల్లు మునుల
దోకొని పోయెగా దుఃకింప భక్తి!
భూధరేశ్వరుడంత బొలుపుగా ఋషుల
నేత్రాసనము లందు విమల దర్భలను!
ఆసీనులను జేసి యశదును గూడె!
నుచి తాసనము నందు నొప్పుగా నుండి!

అంజలి తోడుత నభివందనముల
నిటుల దా పలికెను నింపుగా నతడు!

మేఘోదయము లేని మేల్మి వర్షముగ
బూవులు లేకుండ బొడమిన ఫలము!
రీతిగా నున్నది యతి చిత్రగతిని
యూహింప బడని మీ యొనరు దర్శనము!
అతులిత లాభమై యలరార గలదు!
నే ధన్యు నైతిని నిందు భాగ్యముల

మీ యనుగ్రహమున మీ నిండు దయను
అజ్ఞాని నైన నే నధికు నైనట్లు!
ఇనుము నైన నే హేమ మైనట్లు!
భువినుండి పైకెగసి దివినుండినట్లు!
మీ దర్శనమునందు మిగుల హర్షమున
భావించుచున్నాను బరగ నాయాత్మ!

ఈనాటి నుండి నే నింక నీ భువిని
బరము బవిత్రుగా బరగి వర్తిలుదు!
అఖిల జీవులకును నాత్మోపలబ్ధి
బొందగా ఫలితముల నందించువాడ!
తమవంటి వారెట దగ వసించుదురా!
అదె పవిత్రక్షేత్ర మందురు గాద!

ఓ మహా ద్విజులార యొప్పుగా వినుడు!
తలమీద గంగవడి తగ ప్రవహింప!
పావనంబైన మీ పాదోదకముల
నీ రెంటిచే నేను నిల పవిత్రుడను!

పరిశుద్ధు డని మది భావన జేసి
ఆనందమును బొంది యలరారు చుంటి!

ఓ తపోధనులార! ఓ ఋషులార!
స్థావర జంగము సరస దేహంబు!
ద్వివిధ రూపంబైన సేవల వలన
ధన్యాంశ నైతిని! దగ మీకు కృపను!
పాదవిన్యాసమున, బసిగొను చేత!
రెండు విధముల దయను మెండు బొందితిని!

భవ్య తేజస్సులా బరగ మీ కృపను
దయను సన్నియు మూసె విమలుండ నైతి!
రాజస మొక్కటి రాజిల్ల నేమి?
కటిక చీకటి మది కమనీ యమయ్యె!
సూర్య దర్శనమున సురుచిరం బైన
కాంతులు వెల్గిపటు గలిగె సంతసము!

దిక్కుల తుది దాక దీర్ఘమై యున్న
అవయవంబుల తోడ నలరారుచున్న!
మీ యనుగ్రహమున మీ రాక వలన
గలిగిన సంతసము నిలువరింపగను!
ఈ నా శరీరము నీయంగములును
జాలవు సహించె సనసత మీర!

నిస్పృహులరు మీరు నిర్జితేంద్రియులు!
నే జేయు పని మీకు నిజముగా లేదు!
పనియున్నచో నది ప్రభవించు వేగ
విన్నవింపుడు దయను వేగ జేయుదను!

మీరాక వలనను మీ దర్శనమున!
నను బవిత్రుని జేయ నని మది దలతు!

కోర్కె లేకున్నను గూడిన మదిని
ఒకపని జేయుంగ నొప్పగా మీరు!
ఆజ్ఞాపనము జేసి యాదరించియును
నను ధన్యు జేయుడు నాదు ప్రార్థనను!
సేవకు లె సేవించు వారిపుడును
యాజ్ఞల దయనుగా యలరి భావింతు!

ఓ మహాఘులారా! ఓ మహా మునులు!
ఈ సేవకుం డిదె! యిదిగో! నా భార్య!
కుల జీవితం బైన కొమరిత యిదిగో!
యెవరిచే సేపని వివరింపు డయ్య!
మణులు బంగారము మాణిక్యములును
బాహ్య వస్తువులను బని లేదు జెప్ప!

ఇటుల నా మునులకు నా గిరి రాజు
బలికిన బలుకులు బరగ గుహాలందు!
ప్రతిశబ్దముల జేత ప్రతిధ్వని జేసె!
మరల బల్కిన యట్లు మార్మ్రోగె ధ్వనుల!

అంతట యా ఋషులు సారి సంతసము
కావ్య పురాణముల్ కమ్మని కథలు!
విప్పి జెప్పుటయును విఖ్యాతమైన
యా యోగిసు బల్కె నాదేశ మొసగ!
అతడును హిమవంతు నాదరం బొంగ
నిటుల బల్కె దొడంగె జటులోక్తి తోడ!

నీవు జెప్పిన దంత నిజముగా సత్య
మింతకంటెను గూడ నీగల వధిక!
శిఖరంబులకు వోలె జిద్విలాసంబు
నున్నతంబే కాదుదారంబు గూడ!

స్థావరాత్మకు నిన్ను సర్వవ్యాపకుడు!
విష్ణువో బోల్తురు విమల భావమున!
అటుల బెద్దలు జెప్ప సత్యమే యగును!
సకల చరాచర సర్వ జీవులకు
స్థావర జంగమ సకల భూతముల
కునికిబట్టువు గదా! యుదరంబు నీవు!

ఆ రసాతల మూల మందున నుండి
యవనిని మోసెడి యతిరథు వీవె!
అటుల నీ వా భూమి యటు మోయకున్న
తామర తూడ్లతో తెగ మృదువైన!
పడగల శేషుండు భరియించు నెట్లు?
భూభారకుడ వీవు భూరి బల తేజ!

అలలతో తెరలతో నందాలు జిందు
నదులెన్నొ నీనుండి కదులు నంబుధికి!
పరిశుద్ధములునైన పావనంబైన
కీర్తి పతాకముల్ పర్విల్లి జగము!
పుణ్యవంతులు జేయు భూప్రజనెల్ల!
సారవంతములగు సకల భూములును!

ఆ మహా విష్ణువు సలరు పాదముః!
ప్రభవ మొందగ గంగ ప్రజలచే జగతి!

శ్లాఘింప బడినదో సరసమౌ రీతి!
మఱల రెండవసారి దాఁటిలి నీ శిరము!
మహనీయ పుణ్యాత మౌన్నతి నొందె
దివిగంగ దిగివచ్చె భువికి నీ చేత!

అర్ఘ్యముం గ్రిందికిం సరయు మీఁదికిని
వ్యాపకత్వము నొందె వర్ధిల్లగ విష్ణు!
హరి త్రివిక్రమునిగా యెదురె యా నాఁడు
బలిని వంచించుటకు బరగ నైకొంటివొ!
నీ కన్న నోనిది సత్య శాశ్వతము
స్వాభావికంబును సర్వ సిద్ధమును!

యజ్ఞ యాగములందు యజ్ఞ భోక్తవుగ
స్థానముం గైకొన్న సత్కీర్తి వీవు!
ఇట్టి గౌరవమంది యింపుగా మేరు
బంగారు శిఖరంబు బహు మాన్యతలను!
వ్యర్థంబుగా జేసి వాసి కెక్కితివి!
పర్వత రాజుగా ప్రఖ్యాతి నిలిచె!

కాఠిన్య మంతయు కఠినమౌ శిలల
దాచిపెట్టిన యట్టి ధర్మవీరుడవు!
సాధు సత్పురుషుల సదయుల నొందు
భక్తి నమ్రుడ వీవు! రక్తి శీలుడవు!

ఆగమనంబును నడిగితి విపుడు
వినుము! నా కార్యంబు విశదీకరింతు!
కార్య నిర్వహణంబు కథ యంత నీది
ఉపదేశముల వల్ల యున్నతసంబైన

కల్యాణ బోధల కాంగల కనిని
నొక యాశ మసుగుదుము నొప్పగా మేము!

అణిమాది గుణములు గలిగిన వాడు
నితర దేవతలను నితర పూరుషు!
పొంద శక్యముగాని బోలువారు గట్టి
యీశ్వర శబ్దంబు నిలదాల్చు వాడు!
బాలచంద్రుని దల భరియించు వాడు
అట్టి వాడెవరన యా మహా శివుడు!

ఈ మహా విశ్వంబు నీ మహా సృష్టి!
జగతి రథంబును, చైతన్య రీతి!
అష్ట మూర్తులను యశ్వములను
నడిపించు వాడెవడో! నవశక్తి తోడ!
బాలచంద్రుని దల ధరియించు వాడు!
అట్టి వాడెవరన నా మహాశివుడు!

ఆధ్యాత్మ వేత్తలు యెలరి దేహమున
యున్నట్టి వానిని యూహను వెదకి
విద్వాంసు లెవ్వని వినుల వదరంద
జన్మరహితంబని జాటి చెప్పెదరో!
బాలచంద్రుని దల ధరియించు వాడు
అట్టి వాడెవరన నా మహాశివుడు!

సకల లోకంబులకు సాక్షి భూతుండు
అడిగిన వరముల నంపించు వాడు!
మా నోట తన గోర్కె మాధురిం బలుక
యొంపినాడిదె మమ్ము నా మహేశ్వరుడు

నీకూతు పార్వతిని నిజ సతిం గాగ
యాచించుచున్నాఁడు నఖిల భూతపతి!

ఉత్తమ పలుకునకు సత్తమార్థముగ
నీకూతు శివునకు నీవు నర్పింప!
అర్హమూ గావున నతనికి నిమ్ము!
జగతిలో దంద్రులు సామాన్యముగను!
సర్వత్ర కీటమై సత్పుత్రి గూర్చి
శోకంబు గూర్పదు శోభలం గూర్చు!

స్థావర జంగమ సకల భూతములు!
తల్లిగా నీ కూతు దగ భక్తి భావ!
ములతోడ నంజలుల బూజింపగలరు!
అతండు దండ్రిగద! యఖిల జీవులకు
శివరాణి యైనచో సృష్టి సర్వమును
తల్లిగా భావింత్రు దంగని భక్తి!

ఇంద్రాది దేవతల్ నింపుగా మునులు
ఆ చంద్ర మౌళికి నతిభక్తి, మొక్కి!
పార్వతి చరణముల్ బ్రణమిల్లి రక్తి!
గౌరవింతురు గాత! కలకాలములును!

ఉమ పెండ్లి కూతుగా! నొప్పుగా నీవు!
దాతవు! యాచించు పాత్రులు మేము!
ఆ మహా శివునకు నందమౌ వరుడు!
నిది చాలు! నీ కుల మింపు బెంపొంద!
అతిశయించును కీర్తి యఖిల లోకములు!
ఏమి నీ భాగ్యంబు! నెట్టి సత్కీర్తి!

సకల లోకములచే సంస్తుతు లందు
సర్వలోకములకు సాక్షి భూతుండ!
ఆ మహాదేవున కా లోక గురున
కగుము గురుండవు నతిశయంబుగను!
ఖ్యాతు విచ్చుటచేత గూర్మి దాతవునై
శాశ్వత సత్కీర్తి సమకూరు గాత!

ఆ దేవ ముని యట్లు నలరి బల్కగను!
తండ్రి బల్కిన పల్కి తరుణి యా గిరిజ!
సిగ్గుచే దలవంచి సింగార మొలుక!
కమలపత్రములను గణుతింప సాగె!

ఆ యోగిరాజు బల్కిన నా గిరి రాజు
మదిలోని దనగోర్కె మమత సిద్ధింప!
సంతోష మొందెను సతియు మోదమరసె!
సచ్చితిమా నుత్తర్వ నొందగా గోరి!
కన్యల విషయమై కాంతల నడిగి
యొనరింత్రు గద పనుల్ నొప్పగా జగతి!

ఆ మహాపతివ్రత యా మేనకయును
భర్త యభీష్టంబు బరగ దా నెరిగి!
అట్టి కార్యంబును నలరి జేయగను!
తన యభీష్టము దెల్పె! తన్వి యా మేన!
పతివ్రతలగు స్త్రీలు భర్త కాంక్షను
ననుసరింతురు గాని యడ్డు నెవ్వరుగా!

అంతట హిమవంతు డా మహర్షులకు
బ్రత్యుత్తరం బీయ బరగంగ దలచి!

మంగళాలంకృత మహిత తపస్వతి!
కరముల గ్రహియించె గమనీయ శోభ!

అంతట గిరిరాజు పలికె ప్రీతిను
'రమ్మా బిడ్డా! రమ్మా! రాగాల కూన!
నీ మది గోరిక నెరవేరెనమ్మా!
భిక్షగా నర్పింతు! ప్రీతిగా భవున!
అర్థించు వాడిదె! యా మహా మునులు!
నిచ్చువాడను నేను నిండుగా శివునకు!
నిన్ను గన్నందుకు నీ వల్ల నేను
గృహమేధి ఫలమును కీర్తి బొందితిని!

అని బల్కి తన కూతు నర్థితో మునుల
కంజలి ఘటియించి యర్థి నిల్చారొ!
ఇదె! ఇదె! శివరాణి! సంపుగా మీకు
నందనంబులు జేయు వధువును గనుడు!

అంతట నా మునులు నా మహీధరుని
మాటల మగ్నులై మది సంతసించి!
ఆనంద వాహిని యూల దేలుచును
ఆశీస్సు లొసగిరి యాయుమ కపుడు!

ఆ లోక కల్యాణి యా ఋషుల కపుడు
ఆదర ప్రణామముల్ సలుపుచు నుండె!
బంగారు కమ్మల శృంగార మొప్ప
సిగ్గుచే తడబడు జన్నారి యపుడు!
ఆ వశిష్ఠుని భార్య యా యరుంధతియు
అంకమున గైకొని యుందాలు జిందె!

కూతునందలి ప్రేమ కోటి వెల్లువలై
య్యాశు ముఖియైనట్టి యా మేన పుత్రు!
ఆ యరుంధతి దేవి యరి యోదార్చె
సవతులు లేనట్టి సౌఖ్య జీవితము!
నీకూతు కబ్బును నీ యల్లుడగును
మృత్యుంజయుండును సత్యుత్తముండు
లోకములు పాలించు లోకేశు డతడు
యని చెప్పి యోదార్చె నా గిరి పతిని!
అంతట హిమవంతు డా జటాధరుని
పెండ్లి ముహూర్తము ప్రీతితో నడుగ
నాలవ దినమున నయముగా పెండ్లి!
యనుచు బలుకుచు వెడలి రా సప్తఋషులు!
ఆ హిమవంతుని యాజ్ఞ గైకొంచు!
యచటనుండి వెడలిరి యా శివుని కడకు!
కార్యసిద్ధి యాయెంచు కల్యాణ మనుచు
బలికిరి శివునితో ప్రార్థన తోడ!
అటుమీద పరమేశు నాజ్ఞ గైకొనుచు
నాకాశమునకు వే చరిగిరి ఋషులు!
అంతట పశుపతి యా మూడు దినము
లతి కష్టమున గడిపె యా శైల పుత్రి!
ప్రేమచే మనసంత కమిలిన రీతి!
ఏ కారణముచేత నిట్టి వారలును
శృంగార భావములు బొంగి యిట్లయిన!
సామాన్య మానవుల సంగతెట్లుండు?

షష్ఠాశ్వాసము సమాప్తము

శ్రీ గిరిజా కళ్యాణము

సప్తమాశ్వాసము

పార్వతీదేవి పరిణయము

అంతట గిరిరాజు నా మహీధరుడు
శుక్ల పక్షమునందు సుందరంబైన!
జామిత్ర శుద్ధికల సరసలగ్నమున
సుత పెండ్లి జేయగ శుభముహూర్తమున!
బంధుమిత్రులతోడ బరిజను లలర
పాణిగ్రహణ దీక్ష బరగ గైకొనియె!

ఆ గిరి రాజునం దభిమాన పరత
యాగిరి పుత్రియం దనురాగమునను!
ఆపురి యందున నఖిల స్త్రీ జనము
పెండ్లి కార్యము లందు ప్రీతి పాల్గొనిరి!
అంతఃపుర బును నఖిల పురంబు
నొక్కటై పోయెగా జక్కటి బనుల!

మందార కుసుమాలు నందాలు చిందు!
జల్లిన మార్గాలు సౌందర్య గరిమ!
కట్టిన జెండాలు పట్టు వస్త్రముల
రంగురంగుల తోడ రమణీయ రుచులు!
కనకతోరణముల కాంతులు వెలయ
నా పురి యప్డొప్పె సదె స్వర్గమునగ!

ఆ హిమవంతుని కా మేనకకును
నెందఱో బుత్రులు నేమి యుండియును

పాణిగ్రహణవేళ బరిణయ వేళ
యాసన్నమగు నంత నా దంపతులకు
పార్వతిపై ప్రేమ పందిళ్ళు వేసె
ఉచ్ఛ్వాస నిశ్వాస లొవ్వగా నయ్యె!
చిరకాలమున గన్న స్నేహితు నట్లు
మఱల జీవించిన మమత నుప్పొంగు
ఒక క్షణ మైనను ఎడలి యుండరుగా!
ఒక నిముసంబైన యోర్వజాలరుగా!

ఆ హిమవంతుని యాత్మబంధువులు
వేలుగా నున్నను వేడుకం గిరిజ!
నెత్తుక దింపరు హత్తుకొని ప్రేమని
ముద్దులు సేతురు మురిపెంబు మీర!
నగమీద నగదొడ్డి నయగారమునను
ఆశీస్సు లిత్తురు నమృత వాక్కులను!

ఉదయ ముహూర్తంబు నొవ్వగా మిత్రు
డధిదేవతగనుండు యా శుభవేళ!
శశిలాంఛనుని గూడి చంద్రికల్ వెలుగు
ఉత్తరా నక్షత్ర మొప్ప దినమందు!
పతివ్రత పతులంత బంధుస్త్రీలంత
పేరటాండ్రందఱు పేరిమి గూడి!
పరమ కల్యాణిని పార్వతి నపుడు!
పెండ్లి కూతుగ జేయ ప్రీతి బూనుకొని!

తెల్లావగింజలు దీరు పాపటను
దూర్వా ప్రవాళంబు దోబూచులాడ!

అతిశయ శోభలు నందాలు జింద
వెలిబట్టు జీరను వేడి ధరించి!
క్షత్రియాచారమా శరము జే బట్టి
అభ్యంగస్నానాని కతివ వే వెసెలె!
స్నానగృహాంబువు సౌందర్య మొప్పె!
చంద్రకాంతుల వెల్లు సాంద్ర రాత్రి వలె!

అట్టి దీక్షావిధి యా శైలజా!
యారి బాణంబును హస్తముం బట్టు!
బహుళాంతనానాన భాను కాంతులను
సంపర్కమును బొంది సరసత్వమునను!
ఉదయించు చంద్రుని యుద్దీప్తరేఖ
చారుసుందరతను సౌందర్య మొప్పె!

శ్రోధ పుష్పములచే లోలత జింద
కలుగుల నిడి రంత నాతి నెమ్మేన!
గంధ ద్రవ్యములచే గమనీయ ముగను
బైపూత దీర్చిరి బరిమళ మెసగ!
స్నాన యోగ్యంబగు సక్రొత్త వలువ!
ధరియింప జేసిరి తరుణి పార్వతి!
స్నాన గృహంబునకు సరసతి జింద
గొనిపోయి రంతట కోమలాంగులును!

ముత్యాలు దాపిన ముద్దుల నొలుకు
వైడూర్య శిలయందు వైభవ మొప్ప!
కూర్చుండ జేసిరి కూర్మి నా గిరిజ
మంగళ తూర్యముల్ మ్రోగు చుండ!

బంగారు కలశాల రంగారు చున్న
పూతసలిలంబుల బుణ్య తీర్థముల
పెండ్లికూతును జేయు పేర్మితో నపుడు
జలక మాడించిరి జలజాక్షు లపుడు!

మంగళ స్నానముల మాధుర్య మొలుక
నిర్మలినాంగియై శైలేశ్వరపుత్రి!
ధౌత వస్త్రంబును దనువున దాల్చె
బర్హిష్మ సృష్టిచే బరగ భూమాత!
రెల్లుబూవుల తోడ జల్లుగా విరియు
వసుధలా నొప్పారె వంద యందాల!

అంతట ముత్తయిదు లెల్లరి పార్వతిని
హృదయాని కత్తుకొని పొదవి వే తెరల!
స్నానగృహము నుండి సరసత నపుడు
మణులచే దాపిన మహనీయమైన
నాలుగు స్తంభాల నడుసొంపు లొలుకు
కౌతుక వేదిక కడకు గొనిపోయి
కూర్చుండ జేసిరి కూర్మి నా గిరిజ
బొట్టు కాటుక దిద్ది బూని కొని రపుడు!

ఆ ప్రదేశము నందు నట్టి పార్వతిని
తూర్పు దిక్కునకుగాగ కూర్చుండ జేసి!
ఆ యమ యందాలు నా శోభ జూచి
నివ్వెఱ బోయిరి నెలత లందఱును!
కాటుక కుంకుమల్ కస్తూరి నగలు
బ్రక్కనే యున్నవి నక్కజంబుగను!

గిరిజపై దృష్టిని కేంద్రీకరించి
ఒక క్షణం శాగిరి యొయ్యారముగను!

సాంబ్రాణి గుగ్గిలు సరస ద్రవ్యముల
తడి కురు లార్చిరి తరుణులు నంత!
కేశపాశము గూర్చి యాశుగ కింపు
గూర్చు విధంబున గూర్మి పుష్పములు!
దూర్వా చిగుళ్ళ మధూక పుష్పముల
మాలను దురిమిరి మహిత కురులందు!

తెల్లనగు నగరుల దీర్చి మైపూత
సైరంధ్రు లపుడు వేసిన రీతిగను!
గోరోచనా పత్ర కూర్మి శిల్పముల
ఉమ మేనిపై వ్రాయ నయ్యార మొప్ప!
చక్రవాకంబుల సైకతంబుగను!
నాకాశ గంగవలె నాయుమ మేను!
చిత్రశాలకు వోలె శిల్పాలయముగ
కాంతుల శోభిల్లె గలికి దేహంబు!

భ్రమరములతో నున్న బద్మకాంతులను
మబ్బుల రేఖలను మాధుర్య మొలుకు!
శశిబింబ సౌందర్య చారు సుందరత!
భూషితాలకలతో బులకించు చున్న
గిరిజ ముఖ తేజస్సు క్రిందుగా జేసె
ఉపమాన సాదృశ్య మూహింప లేము!
ఆ దేవి పార్వతి యల కపోలములు
లోధ్ర పుష్పములతో లోలత్వ మొలుకు

తెల్లనై యున్న యా తమ్మిపూరేకు
పసుపు కాంతులతోడ బంగారు శోభ!
గోరోచనముతోడ గూర్చిన వన్నె
కర్ణముల నంచిన కాంతులు జిందు!
యువ ప్రరోహంబట యందాలు వెలయు!
సంధ్య కాంతుల వలె సరసత నొప్పె!
చూపరుల్ దృష్టిపి జాలలు గొనగ
నా కట్టుకొనుచుండె నా యువ మోము!

ఆ యువ యధరోష్ఠ మా సమయమందు
మైనపు బూతల మాధుర్య మొలికె!
మెఱుగుల జిందుచు మేల్మి బంగారు
కాంతుల నపుడొప్పె కమనీయముగను!
సౌందర్య ఫలముల సరసతం బొంద
ఆసన్న సమయంబు నాయె నటంచు!
విడివడు రేఖగా వేయి దీపాలు
వెలిగిన రీతిగా వేడుకం గొలిపె!

రమణీయ శోభల రమ్య కాంతులను
నల్వగల్వల బోలు నాతి కన్నులను!
అందాలు గూర్పగ నతిశయ మొప్ప
యతివలు కాటుక నలరింప లేదు!
కల్యాణ ప్రదమని కాంతలా యువకు!
కాటుక దిద్దిరి కమనీయ గతుల!

ఆ మహా దేవికి యా గౌరి కపుడు
బారాణి దీర్చిరి బడతు లందఱును!
లోక కల్యాణమున లోక రక్షణకు
శివునితో బాటుగ శివరాణి గూడ!
ప్రతిన బూనిన యట్లు పాదముల్ జెలగ!
మంగళ మధురిమల్ మాధుర్య మొప్ప!

అంతట నా గౌరి కాభరణముల
సొంపులు గూర్చిరి సుదతు లందఱును!
లలిత మంజుల సుమ లతవోలె నొప్పె!
రమణీయ నుడుగణ రాత్రిలా దోచె!
రాజహంసలు గూడు రమ్యమా నదిగ
లలితభూషల తోడ లలితాంగి యొప్పె!

సుందరంబై బహు శోభలం జిందు
దర్పణం బందున దన రూపు గాంచి!
ఆనంద తాండవ మందె లో లోన
వారుని రాకకు యుమ యారాట మందె!
నెలతల కందాలు నిండు శోభలును!
ప్రియదర్శనమునెగా బొలువుల జిందు!

అటుల ప్రసాధన మా యుమ కలర!
తల్లి మేనక వచ్చి దన్మయ మంది!
మాంగల్య మంగళ మహిమల నొప్ప
హారితాలకద్రవ మంగుళు లమర!
మనశిల బట్టుక మధురిమల్ జిందు
బిడ్డ నెమ్మోమును ప్రేమతో నెత్తి!

నారదు వచనంబు నాటి నుండియును
తనబిడ్డ గోరిక తనదు గోరికయు!
చిగురుగా ఆకుగా జెన్నొంద బూవై
ఫలమౌట గనుగొని బరగ యా మేన!
తన కూతు మోమున దనరిన దీక్ష
పెండ్లి బొట్టును దిద్ది ప్రేమతో నవ్వుచు!
పొరిబొరి యశ్రువుల్ బొంగారు చుండ
ముద్దుల పట్టికి ముదముగా మేన
పెండ్లితోరంబును ప్రేమతో నవ్వుచు
నొక చోటునకు గాను నొకచో నమర్చ
దాది తా ప్రేళ్ళతో దగ సరిజేయ!
గారాబు పట్టికి గరమంచు గట్టె!

సరిక్రొత్త తెలిపట్టు జీరను గట్టి
చేత దర్పణమును సింగార మొప్ప!
ధరియించినట్టి యా గిరిజ సుందరత
సంధ్య వెల్గుల వోలె సరసత నొప్పె!
జాలుతో దోలుకాడు పాల సంద్రంబు
తీరము వలె యుమ విరిసె సొంపులను!
పూర్ణచంద్రుని తోడి బుల్కాలం జెందు
శారద రాత్రిగా సఖి యుమ యొప్పె!

కర్మోపదేశముం గార్య నిర్వాహణ
దక్షురాలైనట్టి తన్వి యా మెన!
కులప్రతిష్ఠాభూత కూతు బార్వతిని
గుల దేవతల కెల్ల గూర్మి మ్రొక్కించె!

వరుసగా సతులకు వన్నెల జింద
బాదాభివందన బరగ జేయించె!

పాదాభి వందన బార్వతీ సేయ
యలరి యా సతులంత నాశీర్వదింప!
సంపూర్ణమైన యా సర్వేశు ప్రేమ
పొందగా నందగా బొలతులు వలుక!
సంపూర్ణమైన యా సర్వేశు ప్రేమ
పొందుటే కాదుసూ! పొలతి యా హరుని!
అర్థ శరీరంబు నాక్రమించుటను!
దరుణుల దీవెనం దల్క్రిందు వఱచె!

ఆ హిమవంతుడు నా యద్రిరాజు!
తనదు సుత్సాహంబు దనదు నైశ్వర్య
సంపదన్ దగునట్లు సకలంబు జేసి!
బెండ్లికూతును జేసి బేర్మి తనపుత్రి!
బంధుజనంబుల బరిజనంబులను!
ఆ వృషభధ్వజుని యా పరమ శివుని
ఆగమనమునకై యలరుచు నుండె!
వీక్షించు చుండెను వేడుక మీర!

ఆ సమయంబున యపురూపముగను
కాంతులు జిందేటి కైలాస మందు!
సందడివడుచున్న సప్త మాతృకలు
ఆ పురశాసను కనురూప మైన!
పెండ్లి ముస్తాబుల బ్రియముగా దెచ్చి
ముందుంచి రప్పుడు ముదము తోడుతను!

ఆ బ్రహ్మ మున్నగు నా మాతృకలపై
గౌరవముల చేత గౌరీశు డప్పుడు!
మంగళప్రదమైన మండనంబులను!
గరముచే స్పృశియించె గమనీయముగను!
ఆ శివు వేషమే యపురూపముగను!
వరుని వేషంబుగా వన్నెలం జిందె!

అంగరాగం బయ్యె నారు భస్మంబు
సిత చంద్రకాంతుల తేజస్సు తొణికె!
ఆ కపాలంబయ్యె నతిశయంబుగను
అతుల శేఖర మాయె నా మహాశివుకు!
ఆ గజ చర్మంబె పొంపారి చిహ్న
పసుపు పచ్చనిరంగు బంగారు వన్నె
పెండ్లి దుకూలమై ప్రీతి నొప్పారె!
ఆ శివు వేషమే యపురూపముగను
వరుని వేషంబుగ వన్నెలం జిందె!

ఆ చంద్రమౌళికి యా త్రిలోచనుకు
పసుపు కాంతులు జిందు బంగారు వన్నె!
లలి లలాటమునందు లావణ్యముగను
నగ్నులు పండిన యా విలోచనము!
హరితాల తిలకమై యందాలు చిందు
పెండ్లి బొట్టుగ మారె ప్రియమార నవ్వుచు
ఆ శివు వేషమే యపురూపముగను!
వరుని వేషంబుగా వన్నెలు జిందె!

అంగాంగముల యందు నంటి యున్నట్టి
భుజగేశ్వరుల యొక్క పూత దేహములు!
రూపాంతరము నొంది రూఢిగా నపుడు!
హారున కాభరణాలు నాయె నంతటను!
వికృతి నొందెను గాని విమల దేహములు
ఫణరత్న శోభలు బరగ నట్లుండె!
ఆ భవు వేషమే యపరూపముగను!
వరుని వేషంబుగా వన్నెలం జిందె!

పట్టుపవలును గూడ బల్లవించుచును
కిరణ కాంతులు జిందు కీర్తిదాయకుడు!
బాలభావము జేత బంగారు కళల
మచ్చతేనటువంటి మాధుర్య మూర్తి!
మౌళిపై నటియించి మధురిమల్ జిందు
బాలచంద్రుడె యున్న ప్రభుని కింకే ?
మఱియొక మణి యేల మాధుర్య మొలుక?
రత్నమొకటేల యిక రంజిల్ల జేయ!
ఆ శివు వేషమే యపరూపముగను!
వరుని వేషంబుగా వన్నెలం జిందె!

అట్టి విధంబున నా యీశ్వరుండు
తన ప్రభావముచేత దగ ప్రసిద్ధముగ
తన వేషధారణ సవరించుకొనుచు
ఆ స్థితి సంహార యా లయకర్త
ప్రమథులు దెచ్చిన బలు తేజమైన
నిద్దంబు నందుకొని గనెను నెమ్మోము!

ఆ మహేశ్వరుడంత నా మహాశివుడు
నందికేశ్వరు భుజ మందాన బట్టి!
ఆలంబనంబుగ నటునుండి కదలి
పెద్దపులి చర్మంబు పేర్మి వేయబడి!
భక్తి విస్రాన్తమై ప్రణమిల్లి యున్న
కైలాసగిరి వోలె గడునున్నతంబు
వృషభంబు పైనెక్కి వృషభధ్వజుండు
గదిలెను బెడ్లికి గడువేడ్క తోడ!

ఆమహాదేవుండు నటు కదలగను
నాసప్త మాతృకల్ యనుసరింపగను!
తను వాహనంబుల దబ్బిబ్బువలన
యవతంసముంబు కదిలిల్లినాడు!
అరుణారుణములైన యందు కేశములను
శతపత్ర కాంతుల చాగు సుందరత!
అంతరిక్షంబంత సద్వర్య గొలువ
పద్మాకరము వోలె భాసిల్లెనంత!
వృషభంబు పైనెక్కి వృషభధ్వజుండు
గదిలెను బెడ్లికి గడువేడ్క తోడ!

బంగారు వన్నెల బాలారుణిమలు
ఆసప్త మాతృకలందు గదలగ!
కాళ స్వరూపమై గడభీతి గొలుపు
గాళీ మహాదేవి గదలె వెస
మెఱుపుతీగల తోడ మెరిలి దూసు
నీలమేఘము వోలె నిలిచె వారితో!

వృషభవాహనమెక్కి వృషభధ్వజుండు
కదిలెను బెడ్లికి గడువెక్కి తోడ!

అంతట నాశూలి యగ్రభాగమున
బయనించుచున్న యా బ్రమథులు జేరి!
మంగళ తూర్యముల్ మధుర ఘోషముల
దేవ విమానముల దీర్ఘఘుమా ధ్వానముల!
సురలకు వినిపించె సుస్వరంబుగను
సేవావసరమ్యొ జేరి రమ్మనుచు!

ఆ మహాదేవుండు నటు వెడలంగ
సకల దేవతలును జనుదెంచె వేగ!
త్వష్ట్రచే జేయబడి సకల సుందరము
బంగారు గొడుగును బట్టె భానుండు!
ఆయాశిత్రంబు సందాలు తోలుక
మాళి సమీరంబు మాధుర్యమొసగ
ఉత్తమాంగము నుండి యుత్తేజ మొప్ప
గంగ బడుచున్నట్టు గనుపట్టు చుండె!

గంగయు యమునయు గలిసిల మాని
సాకార రూపాన సక్రోశు నపుడు!
వింజామరలు దాల్చి వేసుక మీర
వీవసాగిరి యంత వేద వేద్యునకు!
జఃరూకములు మారి జాజాత్తులైన
హంస్రకచా నడుము టులె యుండినవి!
అట్టి విధంబునన్ యా మహాశివుని
సేవించు చుండిరి చిర సేవికలుగ!

ఆద్యుడౌ ధాతయౌ యా పరమేష్ఠి
శ్రీవత్సలాంఛనుండు శ్రీమహావిష్ణు!
జయజయమ్ము మంచును జయ గీతములను!
అగ్నిని హవిస్సుగా నాశివ మహిమ!
దీపింప జేయగా దేవ మొనర్చ!
నెదురుగా వచ్చిరి మోదముతో నప్పుడు!

ఒక మూర్తియే గదా నొక్కటిగా నట్టి
మూడు మూర్తులు నయ్యె మోదంబు జెలగ!
ప్రథమావరత్వంబుల్ వారి కౌచుంట
సామాన్యమే గదా సమ్మతి మీర!
ఒకసారి బ్రహ్మయౌ నొకసారి విష్ణు
వొకసారి రుద్రుండు నొప్పు నాద్యుండు!
జ్యేష్ఠ కనిష్ఠన్ జిత్రమై వారు
దీపించుచుందురు దేవంబు మీర!

ఇంద్రాది దేవత లింపుగా నప్పుడు
శ్రీ లక్షణంబుల శ్రీ వైభవముల!
అధికార చిహ్నము లాంఛల నుంచి
యానందికేశ్వరు నటుసన్న జేసి
ప్రభు దర్శనమునకై బతిగ యాచింప
ఆనందికేశ్వరుం డటుల నీశ్వరుని
దర్శింప జేయగా ధన్యతను బొంది
ప్రాంజలుల్ తోడను బ్రణమిల్లి రప్పుడు!
అటుల నా లోకేశు నా మహాప్రభుకు
సకల దేవతలును నంజలి ఘటింప!

శిరమును నూగించి శ్రీ చతుర్ముఖుని !
పలుకుతో శ్రీహరిం బరగ చెలువుగను !
నా సురనాథుం డా శచీ పతిని !
యాలోక మాత్రము నఖిల దేవతల !
ఆ పరమేశ్వరుం డటులె పలకరించి
ప్రీతి సంభావించె ప్రేమ మీరగను !

అగ్రభాగంబున నా సప్త ఋషులు
జయ జయ ధ్వనముల [illegible] గీతి పాడ !
చెలువప్పె శోభిత శిరము వంచ
యీ వివాహంబే వీర యజ్ఞంబు !
ఆ యజ్ఞమందు మీ రగుదు ఋత్విజులు
ముందె చెప్పితి కదా మదన నీ మాట !
అని పలుక యా మునులందర మెందె !
వెంటనే జనుదెంచి రతి నేడ్చు మీర।

నారద తుంబురుల కింకరేశ్వరుల
విశ్వావసాది ప్రవీణులు కూడ !
త్రిపుర గాథల పాడ దేవ గీతులతో
నచ్చరలాడగా నంటాలు జరిగె !
తమను వికారమున్ తాకగ బడని
యా శివుడు గాంచె నా కాంక్ష దమును !

బంగారు మువ్వల బంగి శబ్దముల ను
ఘల్లుఘల్లుమ ప్రేమ న [illegible] !
కొమ్మలు ప్రేమలు [illegible] టవే ఘూ [illegible]
నెగజిమ్మ కొమ్ము వే బొ [illegible] ముఖ!

ఒయ్యార నడకల యోర జూపులను!
నా పరమేశ్వరు నటు మోయుచుండె!

ఆ వృషభేంద్రుడున కా శివ సృష్టి
ముందుకు నడువగా మోదంబు మీఱ!
ముకుదారమో యన ముంగుకు నడిచె!
ఆ హిమవంతుండు నగరి పాలించు!
ఓషధీప్రస్థంబు నొక మహార్యమున
జేరెను సంతసం విరిసె ప్రాణాన!

ఆ నీలకంఠుని యందాలు గనగ
నగరోపకంఠాన నయముగ జనులు!
అలరిగూడిరి గుమి యతిశయం బొప్ప
వరుని యందాలను వరుసఁ గన్గొని!
ఉత్సాహవంతులై సమ్ముఖులైన
జనులు గన్గొను మండప శృంగారమంతె!
ఆకాశ మార్గాన నంతట నొదలి
భూతలంబును జేరె భువి సంతసింప!

బంధుజనంబులు పరిజనంబులును
గజబృందములతోడ గంటల ధ్వనుల!
ఆ చంద్రమౌళికి నలు నేరియున
గిరిచక్రవర్తి తన కీర్తి వైభవము!
పూచిన ప్రేమను బోయుచు చేయూను
నచ్చుచున్నట్లు లుండె వాలాయముగను!

పురద్వారమును జేరగ బూనిక తోడ
కలకల మనియెడి గంభీర ధ్వనుల!

ఆ మహాదేవుని యా మహీధరుని
ఉభయ వర్గంబులు నుత్తేజ మెసగ!
మెండుగా బారలిన రెండు వాహినులు
కౌగిలిని యేకమై గదలినట్లుండె!

విశ్వకల్యాణుండు విమల భాసకుండు
ఆ మహాదేవుండు నా త్రిలోచనుడు
తనకు బ్రణమిల్లె నని విస్మయ మందె!
హిమవంతు డప్పుడు హ్రీమంతు డాయె!
అత డెలుగడు పోవ మాటకు ముందె
తన తల వంచుట తగు నమస్కృతుల!

ఆనందమున దేలు నా గిరిరాజు
అల్లుడై యటువంటి యా మహాశివుని!
అఖిల లోకేశ్వరు నానందమయుని
అగ్రభాగమున నడిచి యతిశయం బొప్పె!
అఖిల సంపదలతో నలరిన యట్టి
రమణీయమై యట్టి రాజమార్గముల
చలువ పందిళ్ళతో జక్కనైనట్టి
ముత్యాల ముగ్గులు ముచ్చటై యున్న
రత్నాల రాళ్ళతో రమ్యమై యట్టి.
చీమంటలు మున్గ పూ మార్గముల
అల్లుని గొనిపోయె నటుల దా గృహము!

ఆ శుభ సమయంబు నా మహోత్సవమున
పురసుందరీ మణుల్ పురకాంత లంత!

హారుని దర్శించుట కఖిలంబు మఱచి
ప్రాసాద మాలల భవ్య ద్వారముల!
వీక్షించు కాంతల వింతలి ట్లుండె!
గనుచున్న లేమల గాథ లిట్లుండె!

ఈశు సందర్శింప నిటలాక్షు జూడ।
సుందరి యొక్కర్తు సురుచిరంబుగను
చెలగి గవాక్షముం జేర వచ్చుటను
బూలతో జారిన బొలుపు గ్రొమ్ముడిని!
చేతబూనెను గాని జేష్టితము దక్కె!
ముడువంగ దలపదు ముద్దుల గుమ్మ!
అఖిలేశు పరమేశు నా సదాశివుని
వీక్షించు గాంతల వింతలిట్లుండె!

చరణాగ్రముల యందు విరిము లత్తుకను
తడియార కుండగనె దరుణి యొక్కర్తు!
దాసి చేతులనుండి త్వరితంబు లాగి
పూని గవాక్షమున్ బొలతి జేరగను!
త్రోవ పొడ్గున నాయె తొయ్యలి పాద
లత్తుక గుర్తుల లావణ్య మొప్పె!
కెందామరలు నట కెంపులై విరిసె!
మందార పూవుల మాన్యత యొప్పె!
అఖిలేశు బరమేశు నా సదాశివుని
వీక్షించు కాంతల వింతలిట్లుండె!

కల్వగన్నులు గల కాంత యొక్కర్తు
అద్దము గన్గొంచు సతి సుందరముగ

కుడికన్ను గాటుక గూర్చె నింపుగను
హరుడొచ్చె వరుడొచ్చె! నను వార్త వినుచు!
వరుని వీక్షింపంగ వాల్గంటి యపుడు
వాతాయనంబున కొడివడి వచ్చె!
వామనేత్రం బపుడు వంచితం బాయె!
కాటుక భరిణయు కరమునం దుండె!
అఖిలేశు బరమేశు నా సదా శివుని
వీక్షించు గాంతల వింత లిటులుండె!

లేడి కన్నులు గల్గు లేమ యొక్కర్తు
మణిమేఖలను గూర్ప మధురిమల్ జింద!
హరుడొచ్చె! వరుడొచ్చె! ననుచు వినరాగ
తడబడి బరువున దరుణి వే రాగ!
సగము గ్రుచ్చిన మాల సరస రత్నములు
నొక్కటొక్కటి రాలె చక్కనీ నేల!
వాతాయనమునకున్ వాల్గంటి వోవ
సూత్రమొక్కటి నుండె జోద్యముగ జేత!
అఖిలేశు బరమేశు నా సదాశివుని
వీక్షించు గాంతల వింతలిటు లుండె!

అద్దాలమేడ నొక యందాల భరిణ
శివుని వేషము దాల్ప జెన్నుగా నపుడు!
నుదుట భూతిని దాల్చి నొసట కుంకుమను!
మూడవ నేత్రంబు ముద్దుగా దిద్దె!
కురులపై కెగగట్టి గూర్మి జూటముగ
బంగారు చంద్రుని భామ ధరించె!

వరుడన! శివుడన! వాతాయనమున
దొంగి జూడగ నంత దోరంపు జెలులు!
వీధిజను లందఱు వింతగా జూడ!
వాతాయనవు దెర నగలాడి దింపె!
అఖిలేశు బరమేశు నా సదా శివుని
వీక్షించు గాంతల వింత లిటులుండె!

ఈరీతి పురమున యింతి పూబంతు
లతి కుతూహలమున యా శివు జూడ!
వాతాయనంబుల వన్నెలం జిలుక
కమనీయ దృశ్యంబు గానిపించెనుగ!
ఆసవగంధముల్ నలరెడి నట్టి
చంచల నేత్రముల్ చలిత భ్రమరములు
నైన యా వదనముల్ నతి సుందరముగ
పద్మ సౌందర్యంబు భాసించె నంత!
ఆ గవాక్షములన్ని యలరె జిత్రముగ
బద్మ మాలకు వోలె బహు సొంపు లొలికె!

ఆవిధ మా శివుండట్టి పగలందె
ప్రాసాద శృంగముల భవ్యంబు లందు!
పురజనంబుల మది బున్నమి నాటి
వెన్నెలల్ నింపుచు వేడ్కతో నవుడు!
ఎత్తిన జెండాలు ఉత్తోరణములు
అరటి స్తంభాలతో నందాలు జిందు!
పన్నీరు జల్లిన బహు సువాసనల
రాజమార్గము జేరె రమణీయముగను!

ప్రాసాద శృంగాల ప్రమదల కప్రుడు
హారుని వీక్షించుచు నానందముగను!
విషయాంతర ధ్యాస వీసము లేక!
కనుల గ్రోలెడు నటు కాంతల కుండె
సకలావయవముల సర్వవృత్తులును
జక్షురింద్రియమున జేరె గాబోలు!

చూడవే చూడవే సుందరీ శివుని!
గిరిరాజు నల్లుడ డదె! గిరివృతి మగడు!
ఈ పరమేశ్వరు నీ త్రిలోచనుని
బరిణయ మాడగా బతిగ నందగను!
అతి సుకుమారియా నా శైలతనయ!
యా తపస్సును జేయ నర్హ మే యగును!
ఈ చంద్రమౌళికి నీమహా పురుషు
దాసియా నే సతి ధన్యయా నామె!
అంకశయ్యను జేరు పతివ భాగ్యంబు!
అంతింత యనిజెప్ప నలవి యెవ్వరికి?

ఇట్టి సౌందర్యముల్ నిట్టి శోభలును
నిట్టి యందాలు గల నీ మిథునమును
జతగూర్ప జాలెగా సరసతన్ బ్రహ్మ
సతిపతులను జేసె సంతోష మలర
అటు జత గూర్చక నెటొ జూచియున్న
విధి సృష్టిచతురత విన్నాణములును
వ్యర్థమై యుండెడి వర్థంబు లేక
వెక్కిరించుందురు వెఱ్ఱి వాతనుచు!

ఇట్టి యందాలతో నీ చంద్రమౌళి
కోపించి తా పించి కంటిజూచి స్మరుని
భస్మంబు జేసెనా? విస్మయంబగునె!
నా మనస్సున్నదే నళినాయతాక్షి!
కాముడే యీశివు కమనీయ కాంతి
గాంచి దా సిగ్గుతో గ్రక్కదేరె నేమొ!

ఓ చెలీ ఒకమాట యొప్పుగా చెప్పు
మనరాజు మామయై మన్నన లందె!
ఇట్టి సంబంధాల నింక మన రాజు!
మాన్యతం బొందునే! మహిమ ఘటించు!
క్షితిధారణోన్నత శిరమున బైకి
మఱికొంత నెత్తుచే మహిమ జెలగి!

ఈ రీతి బలుకుల నిట్టి వాక్యముల
యా యోషధీపురి యతివలు గూడి
మాటాడు మాటల మానముగ వినుచు
జెవులకు నింపును చిత్తంబు సొంపు
రంజిల్ల నాతడు రమ్య మార్గముల
హిమవంతు సదనముం వేడుకం జేరె!

శారద మేఘాల సరస భానుండు
వెలుగున ట్లీశుండు వృషభంబు డిగ్గి!
అచ్యుతున గైదండ నర్థి గైకొనుచు
నా ధాత్రి నడువగా నట్లు మున్ముందు!

పెండ్లికుమారుగా బేర్మి హిమవంతు
భవన కక్ష్యను దాటి భవుడు వే జేరె!

ఆ స్వామి వెనువెంట నఖిల దేవతలు
సప్తర్షి గణమును సకలమా మునులు!
ప్రమథులు మాతృకల్ విమల భాస్కరులు
ఒక ప్రశస్తారంభ నుత్తమార్థమున
ఒక బృహత్కార్యంబు నొక ప్రయోజనము
సాధింప గిరి యిల్లు విధి బ్రవేశింప!

అంతట నా శివుం డాసనస్థితుడై
యలరు నవరత్నాల యర్ఘ్య పాద్యముల!
మంత్ర పూరితముగా మధుపర్కములను
దగ దుకూలములను నగరాజు చేత!
అర్పింపగా నంత నా సదాశివుడు
స్వీకరించెను లీల జిఱునవ్వు తొలుక!

సిత దుకూలములతో సింగార మొప్ప
యాచంద్ర మౌళిని యా సదాశివుని!
అంతఃపురములోని యల వృద్ధు లపుడు
చంద్రకిరణములు చారు సుందరత
స్ఫుట ఫేన భాసుర సుందరంబైన
క్షీరసాగరమును జిత్రగతి తోడ
వేలా సమీపంబు వే దెచ్చి నటుల!
వధు సమీపంబునకు వడి దెచ్చి రపుడు!

శుక్లపక్షపు చంద్ర శుభ్ర కాంతులను
బొంగారు చున్న యా పొలతి పార్వతిని!

సామీప్యమును బొంది శరదాగమమున
యానంద లోకంబు నలరె యా శివుడు!
వికసించు కన్నుల కలువ పూవులతో
నిర్మలంబను మది నీరంబు తోడ
ఆనంద వాహిని నటు మున్గి దేలె!
నిర్వృతి నొందెను నిముసంబు బాటు!

ఆ పార్వతీ శివుల్ యటు లొక రొకరు!
యాకస్మికంబైన నా సమాగమము!
ఒకరి నొక్కరు జూతు రొయ్యారముగను
సిగ్గుచే దలవంచుతు జిఱునవ్వు లొలుక!
ఆ జూపు లా సిగ్గు లా జిఱునగవు
దోబూచు లాడగ దొంగి జూడగను
విసువు జనింపదు వేగంబు విడదు!
తనవి సెందరుగదా దగ క్షణమైన!

తన ముందు కొచ్చుట దగ నద్రి బడుచు!
యుమ శరీరము దాగి యొప్పగా నన్న!
మదనుని యా ప్రథమాంకురంబుగను
గిరిజ రక్తాంగుళుల్ గిరిరాజు శివుకు!
మంత్రపూతంబుగా మహిమాన్వితముగ
నందీయ గైకొనె నానందముగను!
పూలు వర్షించినవి పుడమి బులకించె
యచ్చర లాడిరి యానందముగను!
కిన్నెరల్ బాడిరి కిన్నరల్ వట్టి
పుష్పాదుల్ రేగెను బుడమి సంతటను!

చల్లని గాలులు మెల్లగా వీచె!
నిర్మలాకాశమున నీలిమల్ తొణికె!
సుందర దృశ్యముల్ సురుచిర ధ్వనులు
దిక్కులు పొడసూపె దిశలన్ని ప్రమోగ!
ఆనంద వాహిని యేటు వెల్లివిరిసె
సంతోష సంద్రంబు సరసతిం బొంగ!

గిరిజ కెంగేలును గిరిరాజు శివుని
హస్తమం దుంచగా కలిసి రిర్వురును
ఆపాణి స్పర్శచే నాది దంపతులు!
మదన పర్వ్రాత్తులు మారొల్కెన నంత!
సమ విభక్తం బయ్యె సరిసమానముగ
సంగటులు కరిగెను నాక్షణ మందు
స్వేదము గగుర్పాటు జెనొక్కెడె నంత!
సాత్త్వికభావముల్ సరసతి విరిసె!

ఏ వివాహమునందు నేకధూవరుల
యెవరి సాన్నిధ్యంబు నెవరి కృపవలన!
దాంపత్య ధర్మంబు ధన్యమై వెలయు!
పరిణయ శ్రీలతో బండి మోసెకెత్తు!
ఆ యాదిదంపతు లా పెండ్లి విభవ!
మెటుల వర్ణింపగా నెటు దేవ్రదగును!

ఆ యుదర్చి కృశాను నగ్ని దేవునకు
ప్రాదక్షిణంబును బరగ జేయుచును!
ఆయాది దంపతు లట్టి మిథునంబు!
మేలు పర్వతమును మేలుగా జుట్టి

తిరుగుచు నన్యోన్యసక్త దీర్ఘంబు లాడు
రాత్రిం బవళ్ళుగా రంజిల్లి రంత!
ఆ యాది దంపతు లా పెండ్లి విభవ!
మెటుల వర్ణింప దగు? నెటు దెల్పదగును?

అన్యోన్య సంస్పర్శ నలరు బుల్కలచే
యానంద వాహిని యందు దేలుచున్న!
ఆనవ దంపతు లగ్నిహోత్రునికి
ప్రాదక్షిణంబుల బరగ మున్మారు!
ఆచరింపగ జేసి యా పురోహితుడు!
వధువుచే జేయించె నొప్పుగా నపుడు!
ఆ సమిద్ధార్చియం దగ్ని కుండమున
లాజ హోమంబును లక్షణంబుగను!
ఆయాది దంపతు లా పెండ్లి విభవ!
మెటుల వర్ణింపదగు నెటు దెల్పదగును?

ఆ పురోహితు నాజ్ఞ యగురు వాసనల
యాలాజ ధూమంబు నెరి దోయిలిని!
నెమ్మోము కద్దుకొనె నెలత యా గిరిజ!
ఒక ముహూర్తము బాలు యొసరె శోభలను!
చెక్కిళ్ళ కెంప్రాకు చిక్కనీ ధూమ
శిఖలు కర్ణములకు జిందె గల్వలుగ!

లాజ ధూమము జేత లావణ్యగింజ!
చారు కపోలముల్ విరిసె జెమ్మటను!
ఎఱ్ఱగల్వల బోలె నొఱుపులు గ్రమ్మె!
కన్నుల గాటుకల్ కఱిగి వే చెదరి!

కర్ణావతంసముల్ కనలి పోయెనుగ!
వింతకాంతులు జూపె కాంత మోమునను!
ఆయాది దంపతులా పెండ్లి విభవ
మెటుల వర్ణింపదగు నెట్లు దెల్పదగును?

అంతట వధువుతో నాద్విజుం డిటుల
ప్రేమ నాశీస్సు ప్రియముతో బలికె!
తల్లి ఓ కల్యాణి! తనయ! ఓ గిరిజ!
నీ వివాహంబయ్యె నిశ్చితంబుగను
ఈ వహ్నిదేవు సాక్షి యింతటి నుండి
భర్తయగు శివునితో బాంధవ్య మొప్ప!
సహధర్మచర్యల సాధింపు మమ్మ!
అఖిల లోకములకు నమ్మవై జెలగి!

అతితాప సంతప్తు డగు భూమితల్లి
తొలిచినుకు పడినంత దొరకు యానంద
మా యుమ బొందెను నా పురోహితుని
యతిశుభకరములౌ నా వాక్యములను!
ఆలోచనాంతము నాకర్ణముగను
గురు వాక్యముల గ్రోలె గూర్మి నమ్రతను!

అంతట శాశ్వతుం డా మహాశివుడు
ఆ ప్రియదర్శను డా యుమ నపుడు!
ధ్రువదర్శనమునకై తొందర వెట్ట
ఉత్తర దిక్కున కొయ్యారముగను!
మొగమెత్తి యా యుమ ముద మలరంగ!
తెరసిగ్గులను మున్గి దేరుచు గాంత!

'చూచితి' వని వల్కె సుదతి సన్నముగ!
ముత్యాలు రాలెను ముదిత బల్కగను!

విధి ప్రకారంబుగ వేదయుక్తముగ
శివపార్వతుల పెండ్లి జేసి చిత్రముగ!
ఆ పురోహితుండంత నా దంపతులను
బూజ్యుల పెద్దల బుణ్యకాంతలను
అభివందనము జేయ నాజ్ఞను జేసె
అటుల యాదంపతు లాది మిథునంబు
పద్మాసనస్థుడగు బరమేష్ఠి కపుడు!
వందనంబులు జేసి యొసగె గౌరవము!

అంతట నా ధాత యలరి సంతసము
వీరప్రసవవు గమ్ము! వీరమాతవుగ!
వధువును దీవించి వరు శివు జూచి
వాచస్పతియు నయ్యు వాలాయముగను!
ఎటుల దీవింపగా నేమని పలుక
మాటలు దోపక మానముం దాల్చె!

అటు నమస్కృతులతో యావధూవరులు
పుష్పాలం గూర్చిన బూతమైనట్టి!
చతురస్ర వేదిని చారుసుందరము
కనకాసనములను గదు వేడ్క గూడి!
లౌకికాచారముల్ లాలిత్య మెసగ
ఆర్ద్రాక్షతారోపణముల మున్గిరిగ!
అట్టి సమయమునందు నావిష్ణు పత్ని
ప్రాంతాంత లగ్నమా బహుకాంతు లొలుకు!

జలబిందువుల తోడ చారు శోభలను
ముత్యాల మురిపాల ముద్దులం గొలుపు !
కమలాతి పత్రముం శిరమునం బట్టి
అందాలు సమకూర్చె యా దంపతులకు !

ఆ సమయమ్ము నందు నా సరస్వతియు
సంస్కృత ప్రాకృత సరస భాషలను !
రెండు విధంబుల మెండుగా జదివి
ఆ యాది మిథునంబు నలరి కీర్తించె !
సంస్కార పూతమౌ సాధు మార్గమున
వరుని కీర్తించెను వన్నెలం జింద !
లలిత వాక్యములతో లాలిత్యముగను
వధువును బాడినది వయ్యార మెసగ !

పంచ సంధుల తోడ బరగ కైశిక్య
వృత్తి భేదముల తో వివిధ శృంగార !
రసముల వాసంత రాగంబు లలరు
అప్సర లాడిన యా నాటకమును !
ఆ శివ పార్వతుల లా వధూవరులు
ఒక ముహూర్తము గాంచి రొప్పుగా నపుడు !

ఆనాట కాంతమున యలరి దేవతలు
బరిణయ మాడిన బరమేశు నపుడు !
మదనుని దర్పము మన్నింపు మనుచు
అంజలి ఘటియించి నలరి వేడిరిగ !
శాపావసానము సరగున నిచ్చి
పంచబాణుని సేవ బరగ గొను మంచు !

అటు సురలా శివు నలరి ప్రార్థింప
విగత క్రోధనుఁడయి విమల భావమున !
మదనుడు జీవింప మఱల బ్రతుకుటకు
తన పూల బాణాల తనపైని కూడ !
అలరి గుర్వొట్టుట కంగీకరించె
కార్య దక్షులు దగు కాలంబు నందు !
జేసిన పొరపాటులు జెరిగిపో వెపుడు
ప్రభువులు మన్నింతు ప్రార్థనల్ గృపను !

అంతట నా శివుడా దేవతలకు
వీడ్కోలు నిచ్చెను విమల భావమున !
తరువాత నా శివుడు తరుణి పార్వతిని
గరమును జేపట్టి గమనీయ గతిని !
కాంచన కలశముల్ గడురమ్యమైన
పూలతో గూర్చిన బోలుపులం బెందు !
భూమిపై బఱచిన బున్నాగ పూలు
తల్పంబు గూర్చిన దగు మందిరంబు !
ఆయాది దంపతుల్ నలరి జేరిరిగా
శంఖముల్ మ్రోగినవి జారుసుందరత !

నవ పరిణయమున నాట్యంబు లాడు
సిగ్గులం జెందెను శ్రీమహాగౌరి !
శివుడంత తనవైపు సతి మోము దీర్పి
ఓంకార రూపిణి యోరగా ద్రిప్పె !
మాటాడ కున్న యా మాణిక్యరాశి
భ్రమధుల వికృతుల్ బలు జేష్ట లాలికి !

పార్వతిం నవ్వించి బరమేశు డపుడు
మంగళ దీపముల్ మాధుర్య మొలికె !
పుడమిని బఱచిన పూలు నవ్వినవి!
కోకిల పాడెను కుహూకుహూ ధ్వనుల !

ఫలశ్రుతి

ఈ సుందరంబైన యీశు పార్వతుల
బరిణయ గాథను బరగ నెవరైన !
వినినను జదివిన విమల భావమున
ఆనంద ఫలములు నందు వారలను !
శుభములు దరిజేరు శోభలు జిందు
సకల సంపదలును సర్వార్థములును !
కరతలామలకమై కాంక్షలు దీరు
ఫలవృక్షముల పోలె బరగ జీవింత్రు !
ఉదయసంధ్యల పోలె నొప్పు జీవితము
బంగారు పూవుల పాటలు వెలయు !

సప్తమాశ్వాసము సమాప్తం

సంపూర్ణం







ఇతర గ్రంథములు

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంస్థ వారి యనుమతి పొందబడినవి.
గ్రంథము లన్నింటికి సై లేపను నంబర్లు గలవు.

1.	విజయ మంగళమ్ (గీతములు)	4	00
2.	ఆనంద మందరమ్ (గీతములు)	4	00
3.	నాలో వెలిగే దీపాలు (బాలసాహిత్యం)	0	50
4.	అందరికీ వచ్చిన కోడలు (నాటిక)	2	00
5.	ఉత్తరగోగ్రహణము (నాటిక)	2	00
6.	నాట్యశాల (నాటిక)	4	00
7.	సరోజినీదేవి - శ్రీకందుకూరి (బుర్రకథలు)	2	00
8.	భూమితల్లి బిడ్డలు (నాటిక)	2	50
9.	గోపబాలక శతకము	1	50
10.	వినయాంజలి (భక్తి వచనములు)	4	00
11.	వీధి దీపం (వచనగేయ కవితలు)	4	00
12.	పాలేటి తరగల్లో మల్లి (పాటలు)	5	00
13.	శ్రీరామచంద్ర సుధ (కీర్తనలు)	4	00
14.	వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి (బుర్రకథ)	2	50
15.	కృష్ణదాసి (గేయములు)	4	00
16.	పూల రథం (గేయములు)	4	00
17.	శోణ పద్మం (నాటిక)	3	00
18.	హరిదాసి (శ్రీగోదాదేవి పాటలు)	2	00
19.	చిగురులు-పువ్వులు (గేయములు)	4	00
20.	శ్రీఅల్లూరి సీతారామరాజు (బుర్రకథ)	3	00
21.	ప్రతిధ్వనులు (వచన గేయ కవితలు)	4	00





శ్రీ గిరిజా కళ్యాణము

[మంజరీ ద్విపద గేయము]